ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA,NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 248, పేజీలు : 8+4 వెల : 6.50



తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు 5లో

విశాఖ కోసం ఉద్యమిస్తాం: మంత్రి ధర్మాన 7లో




## బెలారస్ పౌరహక్కుల నేత, రష్యా, ఉక్రెయిన్ సంస్థలకు
# నోబెల్ 'శాంతి'



**ఓస్లో :** ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతికి పౌరహక్కుల కోసం కృషి చేస్తోన్న ఓ వ్యక్తితోపాటు రెండు సంస్థలను ఎంపిక చేశారు. బెలారస్‌కు చెందిన మానవ హక్కుల న్యాయవాది అలెస్ బియాలియాత్‌స్కీతోపాటు రష్యా, ఉక్రెయిన్లకు చెందిన మానవ హక్కుల సంస్థలు 'మెమోరియల్', 'సెంటర్ ఫర్ సివిల్ లిబర్టీస్'ను సంయుక్తంగా ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నోబెల్ కమిటీ ప్రకటించింది. 'ఈ బహుమతికి ఎంపికైనవారు వారివారి దేశాల్లో పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అధికారపక్షాన్ని విమర్శించే హక్కుతోపాటు పౌరుల ప్రాథమిక హక్కుల కోసం ఏళ్లుగా పోరాడుతున్నారు. హక్కుల ఉల్లంఘనలు, అధి ≫2



## 'సుప్రీం' తదుపరి సిజె
# జస్టిస్ చంద్రచూడ్?
### నవంబర్ 8న లలిత్ పదవీ విరమణ

**న్యూఢిల్లీ:** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డివై చంద్రచూడ్ బాధ్యతలు చేపట్టే అవకాశమున్నది. ప్రస్తుతం సిజెఐగా ఉన్న జస్టిస్ యుయు లలిత్ నవంబర్ 8న పదవీ విరమణ చేయనున్నారు. సీనియార్టీ ప్రాతిపదికన తదుపరి సిజెఐని ప్రస్తుత సిజెఐ సిఫారసు చేయడం ఆనవాయితీగా వస్తోంది. సుప్రీం కోర్టులో జస్టిస్ లలిత్ తర్వాత సీనియార్టీ ఉన్న న్యాయ ≫2



శ్రీశైలం జలాశయం 1-5 గేట్ల నుంచి విడుదల అవుతున్న నీరు

# శ్రీశైలం జలాశయానికి భారీ వరద
## ఐదు గేట్లు ఎత్తివేసి నీటి విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబరు 7,ప్రభాతవార్త:** శ్రీశైలం గంగమ్మ చెంత జలధారలతో నాగార్జునుడి చెంతకు కృష్ణమ్మ పరవళ్లు త్రోక్కుతు ముందుకు సాగిపోతుంది. వాగులు,వంకలను సైతం కలుపుకుంటూ పరుగులిడుతుంది. ఈ జలసవ్వడులను అశ్వాదిస్తూ సందర్శకులు మంత్రముగ్ధులవుతున్నారు. శ్రీశైలం జలాశయంకు ఎగువ నుండి అత్యదిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో జలశయం ఇంజనీర్లు దిగువకు నీటిని సాగనంపుతున్నారు. అదే విధంగా శ్రీశైలం డ్యాం నుండి ఎగిసిపడుతున్న అందాలను చూసేందుకు పర్యాటకుల రద్దీ పెరుగుతుంది. ఈ నేపథ్యంలోనే శ్రీశైలం 5 రేడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి ≫2

# భారీ వర్షాలతో అతలాకుతలం

- పొంగిపొర్లుతున్న నదులు, వాగులు
- వివిధ ప్రాంతాల్లో నలుగురి మృతి
- హెచ్చరికలు జారీ చేసిన విపత్తు నివారణ సంస్థ

**అమరావతి, అక్టోబరు 7, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్:** బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలుప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తున్నాయి. ప్రకాశంజిల్లాలో రెండురోజుల్లో రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదు అయ్యింది. గుంటూరు, ప్రకాశంజిల్లాల్లో పలు ప్రాంతాలు నీటమునిగాయి. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో వర్షాల కారణంగా ≫2

# వచ్చే మార్చిలోగా రోడ్లకు కొత్తకళ



## పట్టణాల్లో మరమ్మతులు, కొత్తదారుల నిర్మాణం
## ప్రతి నియోజకవర్గంలో జగనన్న స్మార్ట్‌టౌన్ షిప్
## విజయవాడ వద్ద కృష్ణానది రిటైనింగ్ వాల్‌బండ్‌పై ఉద్యానవనాలు: సిఎం జగన్

**విజయవాడ.అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని పుర, నగరపాలకల సంస్థల పరిధిలోని రహదారులన్నింటికి అత్యవసరంగా మరమ్మత్తులు చేపట్టాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ప్రతి పట్టణంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత దారులను గమనించి ఎక్కడెక్కడ మరమ్మత్తులు జరపాలి, విస్తరించాలి,కొత్తవి నిర్మించాలనే అంశంపై ప్రణాళికను రూపొందించుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఏడాది మార్చి31 నాటికి ఈ పనులన్ని పూర్తి కావాలన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం కురుసున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని వాననీరు పారుదల వ్యవస్థపై దృష్టి పెట్టాలన్నారు.విజయవాడ,విశాఖ నగరాల అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలన్నారు.విజయవాడలో కృష్ణానది ముంపు రాకుండా యుద్ధ ప్రాతిపదికన రిటైనింగ్‌వాల్ నిర్మించామన్నారు.గోడకు ఇరువైపుల మురుగునీరు చేరకుండా చర్యలను తీసుకోవాలన్నారు. రిటైనింగ్‌వాల్ బండ్‌ను చెట్లు,విద్యుత్తు దీపాలతో ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు.ప్లాస్టిక్‌ను ప్రభుత్వం నిషేధించినందున,క్లాత్ వైపు దృష్టి మళ్లించడానికి ఆర్థిక వనరుల సమకూర్చుకు నేందుకు తోడుగా నిలవాలన్నారు,జగనన్న స్మార్ట్ టౌన్ షిప్పులపై దృష్టిపెట్టాలన్నారు. నియోజకవర్గానికి ఒక టౌన్‌షిప్పు ఉండే విధంగా చర్యలుండాలన్నారు. పట్టణాభివృద్ధి,పురపాలక శాఖలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. పరిశుభ్రత,వేస్ట్ మేనేజ్‌మెంట్,ప్లాస్టిక్ నిషేదం,ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం.జగనన్న స్మార్ట్‌టౌన్ షిప్పులు,అర్బన్ క్లినిక్‌లు,టిడ్కో ఇళ్ళ నిర్మాణం,వాటికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహించారు. విజయవాడ నగరం నుంచి విమానాశ్రయాని వెళ్ళే దారికి ఇరువైపుల సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.అంబేద్కర్ పార్కుకువెళ్ళే రోడ్లన్నింటిని అందంగా తీర్చిదిద్దాలన్నారు.వీటి తరువాత విశాఖపట్టణంలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.త్వరగా టిడ్కోఇళ్ళను పూర్తి చేయాలని సీఎం జగన్ ఈ సమావేశంలో అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల విషయంలో ఎంత మాత్రం అశ్రద్ధ పనికిరాదన్నారు.వర్షాల అనంతరం దారుల పరిస్థితిని సమీక్షించుకోవాలన్నారు.పనుల విషయంలో జ్యాపం చోటు చేసుకోకూడదన్నారు.ప్రతి మున్సిపాలిటీలోను వేస్ట్ ప్రాసెసింగ్ ప్రక్రియలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.గార్బేజ్ స్టేషన్లు కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కొకుండా చర్యలు తీసుకో వాలన్నారు.తమ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడేళ్ళలో టిడ్కో ఇళ్ళ కోసం రూ.4500లకు పైగా ఖర్చుచేసినట్లు అధికారుల నివేదికను అనుసరించి సీఎం జగన్ తెలిపారు,కనీసంగా మరో రూ.6వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.రోడ్లు,మంచినీరు,మురుగునీటి శుద్ధివంటి కనీస సదుపాయాలు లేకుండా టిడ్కోఇళ్ళు గతంలో ప్లాన్ చేసారన్నారు.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిపై దృష్టి పెట్టిందన్నారు.పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు, మురుగునీటి శుద్ధి వంటి కనీస సదుపాయాలను ఏర్పాటు చేస్తోందన్నారు.ఇవి లేక పోతే టిడ్కో ఇళ్ళున్న కాలనీలు మళ్ళీ మురికి వాడలుగా మారుతాయన్నారు. మంచి జీవన ప్రమాణాలు అందించే దిశగా మనం ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు.మంచిజీవన ప్రమాణాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థల్లో రోడ్ల అభివృద్ధిని కీలకంశంగా తీసుకోవాలన్నారు.16762 రోడ్లుకు సంబంధించి 4396.65 రిలో మీటర్లు మేరకు రోడ్లు నిర్మాణం కోసం రూ.1826.22 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు. ఎయిర్ పోర్టుల నుంచి నగరాలకు వెళ్లేరోడ్లను అందంగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు.విజయవాడ(గన్నవరం)నుంచి విజయవాడ నగరంలోకి వచ్చే రోడ్డును,భోగాపురం విమానాశ్రయంనుంచి విశాఖ పట్టణం నగరంలోకి వెళ్లే రహదారులు అందంగా తీర్చిదిద్దాలన్నారు. ≫2

# ఏడుకొండలు కిటకిట

**పెరటాసి నెలతో లక్షపైగా భక్తులు**

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసం, మూడవశనివారం కావడంతో ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం 1.30లక్షల మందికిపైగా భక్తులు తిరుమలకు చేరుకున్నారు. గురువారం నుంచి పెరిగిన అనూహ్య భక్తులరద్దీతో శుక్రవారం ఉదయం నుంచి కొండ కిటకిటలాడుతోంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు సుమారు ఐదుకిలోమీటర్లు ఆలయం వెలుపలకు చేరాయి. లైన్లులో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ ≫2

# కాణిపాకం ఇఒపై బదలీ వేటు

**ఇన్‌ఛార్జి ఇఒగా రాణా ప్రతాప్**

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** కాణిపాకం ఇఒపై బదిలీ వేటుపడింది. అభిషేకం టిక్కెట్లు ధరలను నిర్దేశిత రేటు కన్నా దాదాపు కొన్ని రేట్లు అధికంగా రూ.5000లకు పెంచాలని కాణిపాకం ఇన్‌ఛార్జిఇఒ హోదాలో సురేష్‌బాబు ఉత్తర్వ్యులుజారీ చేసారు. దీనిపై భక్తులనుంచి అభ్యంతరాలు వెల్లడయ్యాయి. దేవాదాయశాఖ ఈ విషయంపై తీవ్రంగా స్పందించింది. శాఖాపరమైన అనుమతిలేకుండా సురేష్‌బాబు వ్యక్తిగత నిర్ణయాలతో తప్పుడు నిర్ణయం తీసుకున్నారని అభియోగించింది.ఆయన ఇన్‌చార్జ్ ఈవో బాధ్యతలనుంచి తప్పించింది. కాణిపాకం ఇన్‌చారి ఈవోగా ≫2




SAATCHI & SAATCHI



శ్రీవారి ధ్వజస్తంభం వద్ద ప్రణమిల్లుతున్న హైకోర్టు సిజె జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర

## శ్రీవారి అభిషేకసేవలో హైకోర్టు సిజె జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర


**తిరుమల,అక్టోబర్ 7(ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో శుక్రవారం తెల్లవారుజామున హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర కుటుంబంతో కలసి పాల్గొన్నారు. తెల్లవారుజామున ఆలయం వద్దకు చేరుకున్న జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర కుటుంబసభ్యులకు టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన మిశ్ర కుటుంబం అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని వెంకన్న మూలవిరాట్టు అభిషేకసేవలో పాల్గొన్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సర క్యాలండర్, డైరీలు బహూకరించారు.

# నోబెల్ 'శాంతి'

>>కార దుర్వినియోగం, యుద్ధ నేరాల నమోదులో అద్భుత పనితీరు కనబర్చారు. శాంతి, ప్రజాస్వామ్యంతో కూడిన పౌర సమాజ ప్రాధాన్యాన్ని వారు చాటుతున్నారు' అని నోబెల్ కమిటీ పేర్కొన్నది. బెలారస్‌కు చెందిన అలెస్ బియాలియాట్స్కీ 1980ల్లో తన దేశంలో ప్రజాస్వామ్య ఉద్యమాన్ని ప్రారంభించిన వారిలో ఒకరు. ప్రజాస్వామ్యం,శాంతియుత అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశారు. 2021 జులై నుంచి జైల్లో ఉన్నారు. మానవ హక్కుల సంస్థ 'మెమోరియల్'..రష్యాలో రాజకీయ అణచివేత,మానవ హక్కుల ఉల్లంఘనలపై సమాచారాన్ని నమోదు చేస్తోంది. కీవ్‌లోని సివిల్ లిబర్టీస్ సెంటర్..ఉక్రెయిన్‌లో మానవ హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేస్తోంది. ఉక్రెయిన్ పూర్తిస్థాయి ప్రజాస్వామ్య దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. ఓవైపు ఈ రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతుండగా, అవే దేశాల్లో మానవ హక్కులు, పౌర, ప్రజాస్వామిక హక్కుల కోసం పని చేస్తున్న సంస్థలను నోబెల్ శాంతి బహుమతికి ఎంపిక చేయడం గమనార్హం. గతేడాది ఈ పురస్కారం.. భావ వ్యక్తీకరణ, స్వేచ్ఛ కోసం కృషి చేసిన జర్నలిస్టులు మరియారెస్సా(ఫిలిప్పీన్స్), దిమిత్రీ మురాతోవ్(రష్యా)లకు దక్కింది. వరుసగా ప్రకటిస్తూ వస్తున్న నోబెల్ పురస్కారాల్లో చివరిది ఆర్థికశాస్త్రం. ఈ విభాగంలో నోబెల్ గ్రహీతల పేర్లు ఈ నెల 10న వెల్లడి కానున్నాయి. ఒక్కో విభాగంలో ఎంపికైన నోబెల్ విజేతలకు 10 లక్షల స్వీడిష్ క్రోనర్లు(దాదాపు 9 లక్షల డాలర్లు.. సుమారు 7 కోట్ల రూపాయలు) బహుమతిగా ఇవ్వనున్నారు. అయితే, ఒ విభాగంలో ఒకరికన్నా ఎక్కువమంది ఎంపికైనప్పుడు ఆ మొత్తాన్ని వారికి పంచి ఇస్తారన్నది గమనార్హం. ఎంపికైన విజేతలందరికీ ఈ ఏడాది డిసెంబర్ 10న బహుమతి మొత్తాలను అందజేస్తారు.

## జస్టిస్ చంద్రచూడ్?

>>మూర్తి చంద్రచూడే. దాంతో, ఆయన పేరునే కేంద్ర ప్రభుత్వానికి జస్టిస్ లలిత్ సూచిస్తారని భావిస్తున్నారు. కొత్త సిజెఐ ఎంపిక కోసం కేంద్రం ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్(ఎంఒపి) కింద కేంద్ర న్యాయశాఖ తదుపరి సిజెఐని ప్రతిపాదించాలంటూ జస్టిస్ లలిత్‌కు లేఖ రాసింది. ఇంతకు ముందు సిజెఐగా ఉన్న జస్టిస్ ఎన్‌వి రమణ కూడా సీనియార్టీ సంప్రదాయానికి అనుగుణంగా జస్టిస్ లలిత్ పేరును కేంద్రానికి సిఫారసు చేయడం గమనార్హం. పదవీలో ఉన్న సిజెఐ తాను రిటైర్ కాకముందే తదుపరి సిజెఐని సిఫారస్ చేయడం ఆనవాయితీగా వస్తోంది. సీనియార్టీ ప్రకారం డివై చంద్రచూడ్ భారత 50వ సిజెఐ అయ్యే అవకాశాలున్నాయి.



శుక్రవారం ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అఖిల భారత వైశ్ మహాసమ్మేళన్‌లో యుపి డిప్యూటీ సిఎం బ్రిజేష్ పాఠక్, సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీని ఘనంగా సన్మానించిన దృశ్యం

# వైశ్ సమాజం ఒకే బాటలో నడవాలి

### అఖిల భారత వైశ్ మహాసమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డా. గిరీష్ కుమార్ సంఘీ

### సమ్మేళన్ నిర్ణయాలను ప్రభుత్వం అమలు చేస్తుంది: యుపి ఉపముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్

**ప్రయాగ్‌రాజ్, అక్టోబర్ 7,ప్రభాతవార్త:** వైశ్ సమాజం వివిధ ఉపకులాలుగా చెల్లాచెదురుగా ఉన్నందున తమ వర్గాన్ని ఒకే మార్గంలో నడిపించేందుకు అఖిలభారత వైశ్ మహా సమ్మేళన్ సంస్థ ఆవిర్భవించిందని సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ అన్నారు. ఈమేరకు శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో "అఖిల భారత వైశ్ మహాసమ్మేళన్ " జాతీయ, రాష్ట్ర ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైశ్ వర్గాన్ని ఏకం చేసేందుకు సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్ మాట్లాడుతూ వైశ్ సామాజిక వర్గానికి తమ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భద్రత కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో వైశ్ వర్గానికి వ్యతిరేకంగా కొన్ని సంఘటనలు జరిగాయని, పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశం, రాష్ట్రం పురోగతిలో వైశ్ సామాజికవర్గం పాత్ర కీలకమన్నారు. ఈసామాజిక వర్గం సామాజిక సేవల్లో అవిశ్రాంతంగా సేవలందిస్తుందని కొనియాడారు. డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీని తన సోదరుడిగా అభివర్ణించిన ఉపముఖ్యమంత్రి పాఠక్..తాను రాజ్యసభ సభ్యుడిగా ఉన్నప్పుడు గిరీష్‌కుమార్ సంఘీ మార్గ దర్శకత్వంలో నడుచుకున్నట్లు గుర్తుచేశారు. రెండురోజుల పాటు జరిగే ఈసమావేశంలో జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ, రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ హల్వాసియా నుంచి ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా రాష్ట్రంలో అమలు చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఈసభకు అధ్యక్షత వహించిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ హల్వాసియా మాట్లాడుతూ వైశ్ సమాజం రాజకీయంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాలకంటే వైశ్ సమాజం ప్రభుత్వానికి ఎక్కువ పన్నులు చెల్లిస్తుందని అన్నారు. సమాజంలో వైశ్యుల రాజకీయ భాగస్వామ్యం గరిష్టంగా ఉండాలన్నారు. అఖిలభారత వైశ్ సమ్మేళన్ జాతీయ ప్రధాన కార్యదర్శి, హర్యానా మాజీ ఎమ్మెల్యే ఉమేష్ అగర్వాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రంగాల్లో ఉన్న వైశ్ సమాజాన్ని ఏకం చేయాలని ఉద్బోధించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సంజయ్‌గుప్త, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శైలేంద్ర అగ్రహరి మాట్లాడుతూ ఈనెల 9న ఉదయం 10గంటలకు ఎర్ర గార్డెన్ సివిల్‌లైన్స్‌కు అత్యధిక సంఖ్యలో చేరుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు శ్రీరామ్ అగర్వాల్, కార్యవర్గ సభ్యులు లాలూ మిట్టల్, వికాస్ గుప్త, డివిజనల్ ఇంచార్జ్ రాజేష్‌కుమార్, కేసర్వాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గుప్త, అంకిత్ వైష్, బిబిఎల్ జారి, నగర ప్రధాన కార్యదర్శి ప్రమీల్ కేసర్వాణి, అన్ను కేశర్వాణి, అమన్ కేశర్వాణి, రామచంద్ర గుప్త, కౌన్సిలర్ కిరణ్ జైస్వాల్, ఆరతి గుప్త, ప్రమోద్ కేశర్వాణి గుప్త, వికాస్ గుప్త, సుదాన్ జైస్వాల్ , అమిత్ గుప్త, రోష్ని అగర్వాల్, సోని గుప్త, రాహుల్ అగర్వాల్, ఇ.సంజయ్‌గుప్త, గోవింద్ అగ్రహరి, వినయ్ అగ్రహరితో పాటు వందలాదిమంది హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యక్రమ సమన్వయ కర్త విదుప్ అగ్ర హరి అతిథులకు పూలమాల వేసి జ్ఞాపికలను అందజేశారు.

## వచ్చే మార్చిలోగా రోడ్లకు కొత్తకళ

>>మురుగునీటి జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.శుద్ధి చేసిన తరువాతనే అవి కాల్వల్లోకి,నదుల్లోకి చేరాలన్నారు.ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక పెట్టాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఇప్పటి వరకు చేపట్టిన పనులు, ఎక్కడెక్కడ మురుగునీటి శుద్ధి సదుపాయాలు ఉన్నాయి,లేనిది గమనించాలన్నారు. అక్కడ మురుగునీటి శుద్ధి కేంద్రాలను పెట్టాలన్నారు.ఇందుకు సంబంధించి పూర్తి స్థాయి కార్యచరణతో తనకు నివేదికను సమర్పించాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు.విజయవాడ నగరంలోని కాల్వ గట్లపై ఉద్యానాల ఏర్పాటు కీలక కావాలన్నారు.వీటిని పర్యాటకులను విశేషంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గమనించి,ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటి వరకు విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణకు సంబంధించిన సమగ్రనివేదికను తనకు అందివ్వాలన్నారు. నగరాలు, పట్టణాల్లో నిర్మాణంలో వున్న ఫ్లైఓవర్లును,ఆర్వోబిలను సత్వరమే పూర్తి చేయాలన్నారు.అనుమతులు మంజూరైన చోట వెంటనే నిర్మాణాలను ప్రారం భించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ళు కేటాయిస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో స్మార్ట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. నగరపంచాయతీ, పురపాలక,నగరపాలక పరిపాలనా వ్యవస్థల్లో ప్రజలకు సదుపాయం కల్పిం చేందు కోసమేప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకుని వస్తోందన్నారు. మహిళా స్వయం శక్తి సంఘాలతో నడుస్తున్న మహిళా మార్ట్‌లు విజయవంతమైన ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. ఇప్పటికే ఆరు మార్ట్‌లు పనిచేస్తున్నట్లు తెలిపారు.జూలై నెల్లో వీలైనన్ని మహిళా మార్ట్‌లను నెలకొల్పాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.సమగ్రమైన పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలి పారు.ప్రతి పట్టణం,నగరం పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్నారు..పురపాలక,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి య ర్రా శ్రీలక్ష్మి, కార్యనిర్వాహక కమిషనర్ ప్రవీణ్‌కుమార్, ఏపీ టిడ్కో ఎండీ సిహెచ్ శ్రీధర్, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండీ సంపత్‌కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఏడుకొండలు కిటకిట

>> సర్వదర్శనం కోసం 30గంటలు సమయం కేటాయించగా సాయంత్రానికి మరింతగా భక్తులు పెరగడంతో 48గంటలు సర్వదర్శనానికి కేటాయిస్తున్నారు. వెలుపల తిరుమలకు దూరంగా క్యూలైన్లలో భక్తులు చలికి వణుకుతూ కనీసం కాఫీ, అన్నప్రసాదాలు, మంచినీరుకోసం అవస్థలు పడుతున్నారు. పెరటాసి మాసం ఆపై దసరా సెలవులు తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటున్నారు. కలియుగవైకుంఠం భక్తజనసంద్రంగా మారింది. శుక్రవారం సాయంత్రం వరకు 60వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## కాణిపాకం ఇఒపై బదలీ వేటు

>> కర్నూలు డిసికి రాణా ప్రతాప్‌కి అదనపు బాధ్యతలను అప్పగించింది.ఆ మేరకు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయ శాఖ కమిషనర్ ఇప్పటికే బదిలీ అయిన ఈవో సురేష్ సంజాయిషీ నోటీసు ఇచ్చారు.కాణిపాకంలో అభిషేకం టిక్కెట్టు ధరని పెంచడానికి ప్రజాభిప్రాయం పేరుతో జారీ చేసిన ఉత్తర్వులపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. టిక్కెట్లు ధరని పెంచడం లేదంటూ ఇప్పటికే దేవాదాయశాఖ స్పష్టమైన ప్రకటన చేసిందని ఆయన తెలిపారు. సురేష్‌బాబును రాజమండ్రి ఆర్జెసీగా బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. రూ.700లు నుంచి ఏకంగా రూ.5000లకు అభిషేకం టిక్కెట్ ధరను ఈవో సురేష్ తనకు తాను నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు.ఆయనపై శాఖపరమైన విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:07/10/22 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:155 | DAY - KUIL SERIES Dr No:155 |
| 1st Prize Rs.100000/- 764934 | 1st Prize Rs.100000/- 638821 |
| 2nd Prize Rs.7000/- 74779 | 2nd Prize Rs.7000/- 62574 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05845 11147 32232 36759 50316 | 04619 10319 12106 16718 24884 |
| 65918 76316 76387 86013 94451 | 37995 42683 55406 65416 71239 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0703 0937 2301 2598 2979 3584 5493 | 0000 0549 1468 2414 2576 6273 6950 |
| 5881 6608 6862 | 7159 8442 9678 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0818 2268 4522 4809 5984 6018 6545 | 1159 2609 2645 3282 3457 4216 4737 |
| 7640 7686 8728 | 5637 7038 8721 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0149 1221 2345 4221 5741 7440 9187 | 0031 1683 3919 5420 6861 8366 9323 |
| 0311 1319 2488 4392 5991 7544 9199 | 0046 1719 4039 5495 6886 8472 9374 |
| 0327 1548 2615 4510 6208 7716 9417 | 0282 1886 4078 5548 7014 8498 9415 |
| 0415 1692 2663 4597 6283 7882 9487 | 0322 1981 4095 5588 7112 8586 9488 |
| 0507 1741 2723 4631 6349 7999 9569 | 0368 2325 4173 5777 7166 8632 9621 |
| 0713 1781 3003 4769 6425 8116 9578 | 0409 2627 4465 5817 7178 8704 9719 |
| 0715 1801 3356 4783 6502 8200 9648 | 0554 2633 4583 5848 7240 8720 9780 |
| 0747 1818 3419 4791 6621 8360 9789 | 0557 3021 4612 5884 7338 8778 9848 |
| 0753 1925 3445 4860 6661 8487 9806 | 0669 3201 4622 5939 7369 8814 9856 |
| 0756 1949 3581 5146 6740 8605 9984 | 0821 3230 4629 5949 7386 8937 9968 |
| 0786 1963 3583 5306 6753 8878 | 0829 3344 4724 6046 7704 8956 |
| 0809 2006 3586 5389 6990 8912 | 0976 3554 4762 6555 7871 8988 |
| 0901 2116 3922 5519 7066 9002 | 1318 3714 4766 6626 8191 9073 |
| 0931 2118 4134 5677 7128 9039 | 1444 3737 5005 6787 8324 9128 |
| 1170 2162 4151 5708 7160 9068 | 1470 3886 5174 6834 8325 9140 |

| ROSA DEER GOLD FRIDAY DrawDate on:07/10/22 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:155 | DAY - DEER SERIES Dr No:155 |
| 1st Prize Rs.100000/- 974173 | 1st Prize Rs.100000/- 189247 |
| 2nd Prize Rs.7000/- 24485 | 2nd Prize Rs.7000/- 78869 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12614 15839 20436 21878 32964 | 05493 08595 20525 27976 43760 |
| 41206 47211 48610 66713 68197 | 44006 45007 69778 87990 97550 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2527 3394 3575 4319 4701 7246 7557 | 0083 0986 1170 3086 4863 6059 6356 |
| 8344 9063 9608 | 7685 8850 9542 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0679 0805 0840 2872 2956 5867 5987 | 1332 2230 3232 6046 6193 6737 7063 |
| 7499 8180 9613 | 7390 8338 9061 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0018 1450 2579 3877 5241 6943 8807 | 0103 1620 2752 4037 5756 7489 8874 |
| 0119 1494 2599 4125 5253 7088 8812 | 0175 1622 2765 4323 6058 7522 8975 |
| 0212 1517 2656 4156 5257 7224 8910 | 0412 1679 2787 4349 6078 7622 9361 |
| 0218 1670 2748 4163 5360 7303 8943 | 0509 1697 3036 4376 6155 7887 9402 |
| 0246 1685 2817 4176 5625 7356 9226 | 0569 2163 3044 4481 6211 7890 9675 |
| 0303 1702 2832 4295 5686 7476 9406 | 0745 2213 3194 4690 6395 7933 9679 |
| 0468 1785 2984 4405 5691 7561 9492 | 0779 2265 3277 4736 6767 8039 9744 |
| 0496 1810 2985 4437 5760 7584 9531 | 0805 2323 3328 4751 6859 8072 9784 |
| 0506 1976 3069 4537 6128 7661 9627 | 0934 2347 3330 4862 6906 8359 9807 |
| 0581 1995 3308 4670 6221 7944 9868 | 1125 2380 3416 5076 6955 8377 9908 |
| 0628 2068 3485 4746 6414 7980 | 1157 2428 3531 5105 6958 8623 |
| 0697 2075 3548 4805 6499 8067 | 1386 2466 3646 5170 7035 8657 |
| 0758 2113 3714 4825 6644 8134 | 1435 2572 3681 5520 7279 8716 |
| 1127 2177 3775 5157 6661 8298 | 1571 2668 3887 5627 7309 8830 |
| 1307 2431 3826 5226 6782 8445 | 1590 2672 4022 5641 7386 8860 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:07/10/22 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:155 | DAY - VAIRAM SERIES Dr No:14 |
| 1st Prize Rs.100000/- 895796 | 1st Prize Rs.50000/- 485359 |
| 2nd Prize Rs.7000/- 26508 | 2nd Prize Rs.7000/- 46511 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13381 21423 23168 25237 29671 | 01980 05093 12783 18866 58095 |
| 35732 59897 68118 74426 76593 | 58645 67980 81152 85886 89837 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0523 2002 2332 2853 6009 7836 8323 | 0333 2245 2323 4398 5215 5237 6673 |
| 9285 9458 9834 | 8164 9057 9571 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1083 2321 3384 4497 4711 5228 7665 | 0310 0452 2006 2753 2886 3692 5388 |
| 8158 9188 9608 | 5934 9502 9999 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 2421 3531 4807 6299 8082 9376 | 0278 1798 3123 4437 5513 7045 8905 |
| 0127 2432 3561 4843 6302 8109 9539 | 0325 1843 3264 4440 5636 7532 9069 |
| 0406 2538 3572 4892 6382 8177 9569 | 0427 1866 3332 4458 5818 7579 9112 |
| 0427 2610 3677 5002 6446 8212 9575 | 0587 2053 3531 4549 5882 7592 9166 |
| 0651 2634 3717 5193 6525 8529 9621 | 0640 2129 3587 4609 5939 7618 9174 |
| 0672 2672 3793 5419 6636 8653 9691 | 0715 2265 3776 4662 6263 7761 9274 |
| 0748 2677 3905 5446 6745 8765 9735 | 0845 2306 3965 4778 6578 7806 9304 |
| 0818 2710 3927 5579 6800 8906 9747 | 1082 2429 3970 4781 6601 8106 9353 |
| 0977 2815 4183 5763 6825 9083 9968 | 1199 2464 4159 4941 6610 8189 9655 |
| 1737 2888 4248 5816 6863 9142 9992 | 1332 2719 4160 5099 6668 8360 9925 |
| 1969 2994 4292 5907 6888 9166 | 1350 2776 4215 5143 6669 8376 |
| 2179 3024 4354 6088 7538 9221 | 1434 2804 4239 5161 6681 8421 |
| 2203 3166 4449 6169 7616 9237 | 1641 2824 4327 5292 6870 8634 |
| 2265 3212 4560 6185 7891 9242 | 1723 2882 4390 5317 6922 8815 |
| 2322 3294 4595 6229 8008 9286 | 1788 2883 4416 5405 6946 8871 |

| NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:07/10/22 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:155 | DAY - MANI SERIES Dr No:14 |
| 1st Prize Rs.50000/- 623948 | 1st Prize Rs.50000/- 845723 |
| 2nd Prize Rs.7000/- 90053 | 2nd Prize Rs.7000/- 14470 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04351 06615 15886 29337 44551 | 24257 27987 31951 42693 51129 |
| 47176 53552 87855 90983 97316 | 53443 54116 92337 98458 99423 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1276 2187 2857 3223 4727 6579 8432 | 0496 1235 3030 3348 3515 4698 6219 |
| 9114 9314 9518 | 6878 7653 9178 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0329 1448 1983 4002 4591 4677 6305 | 2323 2414 2558 3509 3569 4899 6323 |
| 6318 7971 9813 | 7175 7247 8483 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0095 1545 3408 4868 6479 8022 9362 | 0029 1586 3116 4300 5781 7934 8904 |
| 0377 1824 3491 4917 6533 8067 9456 | 0114 1643 3162 4527 5858 7954 8938 |
| 0489 1840 3799 4959 6690 8131 9510 | 0350 1775 3274 5086 5979 8144 9035 |
| 0579 1845 3846 5005 7066 8216 9539 | 0374 1857 3311 5169 6089 8299 9047 |
| 0668 1972 3872 5026 7089 8459 9541 | 0379 1867 3478 5246 6144 8309 9193 |
| 0799 2007 4113 5049 7102 8501 9568 | 0474 1883 3510 5252 6321 8438 9301 |
| 0907 2043 4265 5213 7320 8517 9572 | 0480 2143 3708 5381 6634 8447 9387 |
| 1107 2072 4298 5390 7451 8612 9577 | 0582 2213 3722 5397 7176 8474 9655 |
| 1336 2192 4397 5394 7456 8719 9724 | 0691 2365 3739 5450 7269 8557 9787 |
| 1423 2456 4415 5485 7515 8783 9973 | 0772 2384 3748 5477 7331 8586 9799 |
| 1426 2552 4474 5839 7545 8845 | 1116 2527 3824 5599 7433 8593 |
| 1438 2696 4485 5945 7550 8952 | 1193 2795 3979 5613 7554 8615 |
| 1512 2736 4765 5966 7632 8981 | 1197 2884 3988 5650 7601 8633 |
| 1541 3115 4768 6152 7717 8997 | 1373 2885 4090 5739 7677 8658 |
| 1543 3269 4808 6333 7972 9108 | 1422 2948 4285 5750 7787 8858 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:07/10/22 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:155 | DAY - VISHNU SERIES Dr No:155 |
| 1st Prize Rs.50000/- 469151 | 1st Prize Rs.50000/- 336438 |
| 2nd Prize Rs.7000/- 67258 | 2nd Prize Rs.7000/- 52922 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12978 21785 26995 36826 42063 | 07450 14124 32870 34573 52723 |
| 46832 76154 77409 80270 81156 | 59837 64086 68591 80451 84521 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0253 1887 1925 4222 5347 6883 7114 | 0326 1344 1893 2091 3257 4433 8175 |
| 7559 8062 8638 | 8677 8889 9533 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0025 0384 0391 2613 3249 5550 5793 | 0290 3239 3309 3507 5477 5575 6929 |
| 7200 8161 9671 | 7136 7322 8515 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1417 4241 5696 6786 8412 9327 | 0072 1654 2467 3505 5281 6761 8422 |
| 0011 1449 4261 5719 7137 8514 9435 | 0086 1682 2524 3570 5291 6780 8493 |
| 0258 2126 4283 5735 7325 8555 9439 | 0150 1703 2601 3677 5700 6970 8605 |
| 0314 2266 4408 5795 7481 8560 9446 | 0202 1722 2627 3685 5824 7289 8669 |
| 0440 2427 4645 5814 7500 8597 9574 | 0207 1749 2817 3769 6126 7347 8670 |
| 0446 3012 4808 5926 7574 8734 9709 | 0394 1793 2826 3841 6197 7669 9013 |
| 0638 3340 5111 5995 7650 8764 9778 | 0620 1988 2874 3979 6221 7697 9150 |
| 0657 3389 5124 6225 7895 8803 9840 | 0907 2031 2941 4037 6333 7745 9154 |
| 0744 3445 5184 6254 7929 8837 9868 | 0935 2068 3011 4271 6461 7747 9419 |
| 0761 3514 5205 6294 7987 8877 9891 | 0952 2088 3025 4411 6490 7940 9995 |
| 1047 3530 5307 6393 8006 8918 | 1230 2194 3135 4738 6596 7967 |
| 1161 3744 5351 6439 8069 8967 | 1412 2199 3200 4815 6613 8159 |
| 1205 3836 5402 6453 8121 8982 | 1453 2263 3244 4995 6640 8226 |
| 1343 3972 5585 6523 8278 9132 | 1539 2439 3355 5050 6648 8372 |
| 1407 4112 5618 6666 8287 9145 | 1614 2455 3475 5263 6697 8389 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:07/10/22 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:155 | DAY - LION SERIES Dr No:14 |
| 1st Prize Rs.50000/- 728961 | 1st Prize Rs.50000/- 262660 |
| 2nd Prize Rs.7000/- 74886 | 2nd Prize Rs.7000/- 49168 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17806 28252 39447 41711 52238 | 16213 16970 27126 38263 49642 |
| 52990 63874 74506 85568 96830 | 51781 62501 73768 84631 95570 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0843 1757 2127 3333 3422 5177 5566 | 1168 1307 1850 1860 2049 5371 5378 |
| 5641 9019 9972 | 5727 9046 9553 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1474 2160 2198 2898 3104 3533 3735 | 0832 1225 1554 2098 2761 3147 6439 |
| 4545 8268 8955 | 8309 8457 9480 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0062 1337 2408 4151 5758 7400 8762 | 0031 1756 4010 5005 6654 7608 9436 |
| 0087 1360 2434 4324 5842 7658 8890 | 0044 1835 4051 5077 6655 7732 9479 |
| 0119 1366 2649 4381 5916 7672 8939 | 0063 1896 4068 5160 6669 7755 9498 |
| 0280 1435 3163 4562 5921 7873 8943 | 0065 2079 4072 5183 6705 7853 9526 |
| 0285 1654 3277 4805 5965 7956 8991 | 0079 2229 4093 5288 6750 8028 9544 |
| 0413 1670 3308 4929 6072 7981 9050 | 0312 2399 4099 5292 6827 8182 9729 |
| 0611 1754 3362 5080 6146 8002 9326 | 0453 2609 4107 5463 6903 8226 9776 |
| 0618 1940 3392 5171 6346 8038 9361 | 0494 2759 4222 5621 6987 8517 9794 |
| 0818 1991 3421 5256 6357 8088 9558 | 0902 3121 4232 5892 6999 8707 9935 |
| 0836 2178 3670 5485 6397 8139 9947 | 0967 3530 4371 5943 7004 8788 9943 |
| 0967 2231 3695 5494 6873 8201 | 0988 3557 4490 6101 7141 8799 |
| 1023 2236 3765 5551 6912 8248 | 1083 3816 4494 6259 7408 8851 |
| 1108 2246 3991 5631 6939 8399 | 1265 3841 4527 6494 7410 8874 |
| 1139 2258 4007 5735 6942 8413 | 1300 3878 4818 6576 7529 9253 |
| 1207 2398 4029 5747 6955 8599 | 1653 3918 4849 6637 7549 9315 |



## మాగుంట సుధాకర్‌రెడ్డి కన్నుమూత

**ఒంగోలు టౌన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** ప్రముఖ వ్యాపారవేత్త, సేవాతత్పరులు మాగుంట సుధాకర్‌రెడ్డి శుక్ర వారం చెన్నైలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. సుబ్బరామన్న రాజకీయరంగ ప్రవేశం నుండి అంటిపెట్టుకుని మాగుంట కుటుంబం ఎదుగుదలకు దోహదపడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. సుబ్బరామన్న మరణానంతరం మాగుంట పార్వతమ్మ, మాగుంట శ్రీనివాసులరెడ్డిలకు చేదోడు వాదోడుగా నిలిచి మాగుంట కుటుంబప్రతిష్టను ఇనుమడింప చేశారు. సుధాకర్‌రెడ్డి పార్థివదేహానికి పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, మాగుంట రాఘవరెడ్డి, కుటుంబ సభ్యులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. **ఎంపి కార్యాలయంలో...** స్థానిక రామ్‌నగర్‌లోని ఎంపి కార్యాలయంలో మాగుంట సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి అయినా బత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, గొర్రెపాటి శ్రీనివాసరావు, ఆత్మకూరి బ్రహ్మయ్య, పసుపులేటి శ్రీనివాసరావు, ఇంద్రసేనారెడ్డి, కృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, నరసింహారావు, మాగుంట అభి, మానులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# భారీవర్షాలతో అతలాకుతలం

>> నలుగురు మృతి చెందారు. పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. చెరువులకు గండ్లు పడటంతో నీరు చేలల్లో చేరి పంటలు దెబ్బతిన్నాయి. వివిధ ప్రాజెక్టల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు వదలడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరో రెండు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచించారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో అత్యధికంగా 14.40 సెంటీమీటర్ల వర్షపాతం కురిసింది. కనిగిరి మండలం ఏపీ మోడల్ స్కూలు ప్రాంతంలో 14.27 సెంటీమీటర్లు, పొదిలి మండలం అన్నవరంలో 13.05 సెంటీమీటర్లు, ఒంగోలు మండలం ఏరరేజర్ల ప్రాంతంలో 13 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు అయ్యింది. కంభం చెరువు పూర్తిగా నిండిపోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీసత్యసాయి జిల్లా బత్తులపల్లిలో 72 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బాపట్ల జిల్లాలో సుమారు 13 సెంటీమీటర్ల వర్షం కురిసింది. వర్షాల కారణంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నలుగురు మృతి చెందారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లిలో మిరపనాట్లు వేస్తున్న కూలీ చంద్రశేఖర్ (42) పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందాడు, మరో వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ప్రకాశం జిల్లా కురిచేడు మండటం బయ్యవరంలో పొలం పనులు చేసుకుంటున్న వి.ఆంజనేయులు(60), దర్శి మండలంలోని ఉయ్యాలవాడలో నాదెండ్ల రాణెమ్మ (35), శ్రీకాకుళం జిల్లా పలాస మండలం కేదారిపురం వద్ద శంకరరావు (27)లు మృతి చెందారు. శ్రీకాకుళం జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో మద్దిలేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. భీమవరం, పెసరవాయి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కుందూ నీటి మట్టం గరిష్టస్థాయి చేరుకుంది. కర్నూలులోని సుంకేశుల ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండింది. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ రెడు గేట్లు ఎత్తివేసి మూడు వేల క్యూసెక్కుల నీటిని దిగువకు దులుతున్నారు. ఒంగోలు, కనిగిరి, పొదిలి పట్టణాల్లో పలు కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. కొంగువారి గూడెం ఎర్రకాలువ ప్రాజెక్ట్‌లోకి 3,723 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా 2,716 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీకాకుళంలో భారీ వర్షాలతో నాగావళి, వంశధార, బహుదా నదులు పొంగి పొర్లుతున్నాయి. వజ్రపుకొత్తూరు, పొంబదూరు మండలాల్లో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది.

# శ్రీశైలం జలాశయానికి భారీ వరద

>> ఇంజినీర్లు స్పిల్‌వే గుండా 1,39,915 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 45,763 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 42,070 క్యూసెక్కుల నీరు,హంద్రి నుండి 117 క్యూసెక్కుల నీరు మొత్తం 87,950 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తిస్థాయినీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్‌కు శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.8450 టియంసిలుగా నమోదు అయింది.అదేవిధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణ రాష్ట్రాం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అధికారులు విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తూ అనంతరం దిగువకు 35,315 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదేవిధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తూ 30,664 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. కాగా వచ్చి చేరుతున్న వరద నీటిని అంచనా వేస్తూ జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల సంఖ్యను పెంచే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

**8-10-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, కార్తి హస్త
చతుర్దశి రా.12-57; పూర్వాభాద్ర సా.05-25
వర్జ్యం రా.2-46 ల 04-19
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృషభం:** ఆదాయానికి మించిన ఖర్చులు ఉంటాయి, సమన్వయం పాటించండి.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కర్కాటకం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. చర్చలు వాయిదా.

**సింహం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. వాహన ప్రాప్తి.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి.

**తుల:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. విలువైన ఆభరణాలు కొనుగోలు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**ధనుస్సు:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మకరం:** గృహ రుణాలు తీరుస్తారు. చిరు వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** ఎదురు చూస్తున్న శుభ వర్తమానం అందుకుంటారు.వాహన యోగం.

**మీనం:** ప్రారంభించిన పనులు పూర్తి. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వీఐపీ బ్రేక్ దర్శన సమయం మార్పు!

## ప్రయోగాత్మక కార్యాచరణకు టిటిడి సిద్ధం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడం, ఆ తొమ్మిదిరోజులు సామాన్య భక్తులకు ప్రాధాన్యతనివ్వడం సానుకూలంగా జరగడంతో తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వీఐపీ బ్రేక్ దర్శనాల సమయం మార్పుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం రానున్న నాలుగైదు రోజుల్లోనే కార్యాచరణ సిద్ధంచేసి అమలుచేయడానికి ఆలోచనచేస్తున్నారు. ఇప్పటికే ఉదయం వేళ వారంలో మూడు,నాలుగురోజులు వేర్వేరు సమయాల్లో ఈ వీఐపీ బ్రేక్ దర్శనాలు అమలవుతుండటం, బ్రేక్ దర్శనాలు కోసం వస్తున్న భక్తులు ఒకటి,రెండు రోజులు తిరుమలలోనే ఉంటుండటం కారణంగా గదుల కొరత ఇబ్బందిగా మారినట్లు టిటిడికి సమాచారం. అంతేగాక సిఫార్సు లేఖలతో వచ్చిన భక్తులు కూడా ముందురోజు వీఐపీ బ్రేక్ దర్శనాలు చేసుకుని మళ్ళీ మరుసటిరోజు కూడా దేవదేవుడు ఏడుకొండలవాడిని ఏదో ఒకసేవలో పాల్గొని వీక్షిస్తుండటంతో చాలా వరకు వసతి విషయంలో సమస్యగా మారింది. దీంతో వీఐపీ బ్రేక్ దర్శనాల సమయంలో మార్పు చేస్తే ప్రముఖులు, వీఐపీల సిఫార్సు లేఖలపై వస్తున్న భక్తులు దర్శన సమయానికి కొండకు చేరుకుని,దర్శనానంతరం తిరుగుప్రయాణం కావడానికి సులభంగా ఉంటుందని టిటిడి పాలకమండలి, అధికార వర్గాల ఆలోచన. వారంలో శని,ఆది,



సోమవారాల్లో ఉదయం 5.30గంటలకు, 6.30 గంటలకు వీఐపీ బ్రేక్ దర్శనాలు సమయం ఉంటుంది. మిగిలిన మంగళ, బుధ,గురు, శుక్రవారాల్లో ఉదయం 7.30,8.30గంటలు ఇలా వేర్వేరు సమయాలు అమలవుతున్నాయి. దీనివల్ల బ్రేక్ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు గోవిందుని దర్శనం చేసుకుని ఆలయం బయటకు వచ్చేలోపు ఉదయం 11గంటల సమయం పడుతోంది. దీనివల్ల గదులు ఖాళీ జరగడం ఆలస్యమవుతోంది. సామాన్యభక్తులు అశేషసంఖ్యలో తిరుమలకు వస్తుండటంతో గదుల కొరత ఎదురవుతోంది. తిరుమలకొండపై గదులు 7వేల వరకు ఉండటం, రోజువారీగా సామాన్యభక్తులు 80వేలమంది వరకు కొండకు వస్తుండటంతో వసతి కొరత తలెత్తుతోంది. అంతేగాక వీఐపీల పేరుతో గదులు చాలావరకు ముందుగానే బుక్‌చేసుకుంటున్నారు. దీన్ని కొంత వరకు నివారించడానికి వీఐపీ బ్రేక్ దర్శనాల సమయాన్ని ఉదయం వేళ 5.30-6.30 గంటలకు బదులు ప్రతిరోజూ వీఐపీ బ్రేక్ దర్శనాల వేళలను ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్ణయిస్తే మంచిదని పాలకమండలి అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇందుకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు కూడా ముగియడంతో ప్రయోగాత్మకంగా అమలుచేయాలని చూస్తున్నారు. ఆదివారం తిరుమలలో డయల్ యువర్ ఇఓ కార్యక్రమం ఉండటంతో ఆ రోజు ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే తిరుమలలో గదుల కొరత కారణంగా భక్తులు తిరుపతిలోనే బసచేయాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఇదీ ప్రయోగాత్మక అమలు చేపడితే టిటిడికి ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలను అధిగమించి పూర్తిస్థాయిలో ఆచరణలోకి తీసుకువచ్చేందుకు కూడా సిద్ధమయ్యారు. ప్రస్తుతం తిరుమలలో ప్రోటోకాల్ వీఐపీ బ్రేక్ దర్శనాల సమయం కూడా ఈ సమయంలోనే అమలుచేయనున్నారు. ఇదిలా ఉండగా తిరుమలలో వసతికి సంబంధించి గదుల కేటాయింపు,విచారణ కార్యాలయాలు కూడా వసతికల్పన విభాగాన్ని తిరుపతికి తరలించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇవన్నీ కూడా సామాన్యభక్తులకు కొండపై సంతృప్తికర దర్శనం చేయించడంలో భాగమేనని టిటిడి వర్గాల సమాచారం.అంతేగాక బ్రహ్మోత్సవాల సమయంలో పూర్తిగా సర్వదర్శనాలు అమలుచేసి సామాన్య భక్తులకు సంతృప్తిగా ఎక్కువమందికి వెంకన్న దర్శనం చేయించడంతో టిటిడి ఉత్సాహంతో ఉంది. తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు ప్రస్తుతం వారంలో వేర్వేరు సమయాలు అమలవుతుండటంతో సామాన్యభక్తుల సర్వదర్శనాల సమయం మరింత ఆలస్యమవుతోంది. గంటలుగంటలు కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో వేచివుండే సామాన్యభక్తులు శ్రీవారి దర్శనం ముగించేలోపు మరీ అసహనం చెందుతున్నారు. ఈ సమయాలను పూర్తిగా సామాన్యభక్తులకు కేటాయించడం మంచిదనే అభిప్రాయంతో టిటిడి ఉంది.



భారీ వర్షంలోనూ వెనకడుగు వేయని అమరావతి రైతులు

## ఎన్ని అడ్డంకులు ఎదురైనా మహాపాదయాత్ర ఆగదు

### రైతుల ప్రోత్సాహం మరువలేనిది: మహాపాదయాత్ర కమిటీ సభ్యుడు పువ్వాడ గణేష్

**సచివాలయం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలన్న లక్ష్యంతో రాజధాని రైతులు తలపెట్టిన మహాపాదయాత్ర ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆగేది లేదని మహాపాదయాత్ర కమిటీ సభ్యుడు పువ్వాడ గణేష్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలను లెక్కచేయకుండా సహకరిస్తున్న తాడేపల్లిగూడెం, తణుకు రైతులకు రుణపడి ఉంటామని తెలిపారు. రోజుకు 5వేల మందికి అల్పాహారం, ఆహారం సిద్ధం చేస్తూ పాదయాత్రలో పాల్గొన్న వారికి ఎలాంటి అనారోగ్యం కలగకుండా చర్యలు తీసుకుంటూ మినరల్ వాటర్ అందిస్తున్నామని తెలిపారు. అమ్మవారి ఉత్సవాలు, భారీ వర్షాలు కారణంగా రోజు పదివేలమంది పాల్గొంటున్న మహాపాదయాత్రలో ఐదువేల మంది రైతులు పాల్గొంటున్నారని తెలిపారు. గత 25 రోజులుగా కొనసాగుతున్న పాదయాత్రలో వారంలో ఒక్కరోజు మాత్రమే విశ్రాంతి ఇస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఇప్పటివరకు 600 మందికి పైగా ప్రారంభం నుంచి పాదయాత్రలో మహిళలు పాల్గొనడం జరిగిందన్నారు. రైతులు పాదయాత్ర కొనసాగుతున్న ప్రతి గ్రామంలోనూ మహిళలకు, రైతులకు సాదరంగా ఆహ్వానం పలుకుతూ ఆతిథ్యం ఏర్పాటు చేస్తూ సహకరిస్తున్న అమరావతి మద్దతుదారులకు రుణపడి ఉంటామన్నారు. ప్రభుత్వంలోని కొందరు మంత్రులు ఎమ్మెల్యేలు పాద యాత్ర మొదలైననాటి నుంచి పాదయాత్రపై దుష్ప్రచారం చేస్తున్నారని రైతులను అవమానించే రీతిలో ప్రకటనలు చేస్తున్నారని ఇది సరికాదని తెలిపారు. అమరావతి ఉద్యమంలో దళిత జేఏసీ నేతలు వినూత్న రీతిలో పాదయాత్రకు సహకరిస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో వారి సహకారం మరువలేనిదన్నారు.



## గో ఆధారిత ఉత్పత్తులతోనే కేన్సర్ రహిత సమాజం:టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కోరికలను అదుపులో ఉంచుకుని ప్రశాంతమైన మనస్సుతో యోగా, ధ్యానం అలవరచుకుని గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకుంటే క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. టిటిడి మహిళ ఉద్యోగులకు క్యాన్సర్ పై శ్వేత ఆధ్వర్యంలో శుక్రవారం మొదలైన సదస్సులో తొలిరోజు ఇఒ ఏవి ధర్మారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. టిటిడిలో పనిచేసే మహిళలకు క్యాన్సర్ పట్ల అవగాహన ముఖ్యమని, క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చని చెప్పారు. పసిపిల్లలకు పాలిచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం దాదాపు లేదన్నారు. మాంసాహార భోజనం, పాశ్చాత్య అలవాట్లు క్యాన్సర్‌కు ఒక కారణమని అన్నారు. గోవును రక్షించి గో ఆధారిత వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులను తినడం వల్ల క్యాన్సర్ రాకుండా నివారించవచ్చన్నారు. అందువల్లే టిటిడి గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ మార్కెట్ ధర కంటే ఎక్కువ చెల్లించి రైతుల నుంచి 12రకాల ఉత్పత్తులు కొనుగోలుచేయాలని టిటిడి పాలకమండలి నిర్ణయించిందన్నారు. టిటిడి ఉద్యోగులు మాంసాహారం మానుకోవాలని ఇఒ సూచించారు. క్యాన్సర్ పట్ల అవగాహన ముఖ్యమని చెప్పారు. ప్రతి మహిళ సంవత్సరానికోసారి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలుచేయించుకోవాలని కోరారు.సినీనటి గౌతమి,టిటిడి జెఇఒ సదా భార్గవి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,శ్వేతసంచాలకురాలుప్రశాంతి, టిటిడి ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేపు డయల్ యువర్ ఇఒ

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు దర్శనం ,వసతి సదుపాయాల్లో ఎదుర్కొనే సమస్యలు టిటిడి ఇఒ దృష్టికి తీసుకురావడానికి వీలుగా ఆదివారం (రేపు)ఉదయం 'డయల్ యు వర్ ఇఒ' కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261 నంబర్‌కు ఫోన్‌చేసి తమ సూచనలు సలహాలను ఉదయం 9గంటల నుంచి 10 గంటల వరకు నేరుగా ఇఒ దృష్టికి తీసుకురావచ్చు.

## పాలనలో పారదర్శకత కోసమే సమాచారహక్కుచట్టం

### రాష్ట్ర సమాచార కమిషనర్ రమణకుమార్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 7 ప్రభాతవార్త:** పాలనలో పారదర్శకత కోసమే సమాచారహక్కుచట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని రాష్ట్ర సమాచార కమిషనర్-రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బీవీరమణకుమార్ సూచించారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోసమాచారహక్కుచట్టం అమలవుతున్న తీరును చర్చించేందుకు, సమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో జరిగిన వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వశాఖలలో పారదర్శకత, జవాబు దారీతనం పెంపొందించేందుకు, ప్రభుత్వ కార్యకలాపాల సమాచారాన్ని ఎటువంటి గోప్యత లేకుండా ప్రజలకు అందించేందుకే సమాచార హక్కుచట్టం ఏర్పడిందన్నారు. ప్రజాధనంతో చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను తెలుసుకొనే హక్కు ప్రజలకు వుందన్న రమణ కుమార్ ఆయా విషయాలపై వారు అడిగే



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న కమిషనర్ రమణకుమార్

సమాచారాన్ని జాప్యం లేకుండా అందించాలన్నారు. జిల్లాలో సమాచారహక్కు చట్టం పక్కాగా అమలుచేయాలన్న ఆయన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సెక్షన్ 4 (1బి)లో పొందుపరచబడ్డ 17 అంశాలను తూచా తప్ప కుండా అమలుచేయాలన్నారు. ముఖ్యంగా ఆయా కార్యాలయాల ముందు పౌర సమాచార అధికారి పేరు..అప్పీలేట్ అధికారి పేరు..ఫోన్‌నెంబర్లు...అందిస్తున్న సేవలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుపుతూ సమాచారహక్కు చట్టం బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటుచేయాలన్నారు. అలాగే ప్రతినెలా మూడవ శుక్రవారం సమాచారహక్కు చట్టం దరఖాస్తులపై ప్రభుత్వ కార్యాలయాలలో సమీక్షా సమావేశాలు జరుపుకోవాలన్న కమిషనర్ సకాలంలో దరఖాస్తుదారులకు సమాచారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పరిశీలన, నిర్దిష్ట గడువులోగా పరిష్కారానికై జిల్లాస్థాయిలో ఆర్‌టిఐ మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేయాలన్నారు. ఇక భూసంబంధ సమస్యలకు సంబంధించి వస్తున్న ఆర్‌టీఐ దరఖాస్తులపై రికార్డులు లేవని తప్పించుకోకుండా బాధితులకు న్యాయం అందేలా అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. అలాగే ఆర్‌టిఐ దరఖాస్తుదారులు కూడా సమాజహితం కోసం సమాచారహక్కు చట్టాన్ని వాడుకోవాలని రమణకుమార్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**పరిపాలనలో పెరిగిన పారదర్శకత : జేసీ కూర్మనాథ్:** వర్క్‌షాపులో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం వల్ల పరిపాలనలో పారదర్శకత పెరిగిందన్నారు. ఎక్కడా ఎటువంటి గోప్యతా లేకుండా సరైన సమాచారాన్ని ప్రజలకు అందజేయడం జరుగుతోందన్న ఆయన ఆర్‌ఐటి చట్టాన్ని సరైన మార్గంలో వినియోగించుకుంటే సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ ఈ సందర్భంగా జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు చేస్తున్న తీరును వివరించారు. కాగా ఈ వర్క్‌షాపులో జిల్లా న్యాయసేవాసంస్థ అధ్యక్షులు-సీనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాసులు, ఏఎస్పీ హిమవతి, జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డిపిఓ ఎం.ధనలక్ష్మి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య, పంచాయి తీరాజ్ ఎస్ఈ శివారెడ్డి, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, కావలి ఆర్‌డిఓ శీనానా యక్‌లతోపాటు తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పౌర సమాచార అధికారులు, ఆర్‌టిఐ దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



నడిమి వంక పూడిక తీత పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## నడిమివంక పూడికతీత పనుల పరిశీలన

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా కేంద్రంలోని 48వ డివిజన్ పరిధిలో నడిమివంక పూడిక తీత పనులను అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. అధిక వర్షాలతో పై నుంచి వస్తున్న నీటి ప్రవాహం కారణంగా నగరంలోని నడిమి వంకలో నీటి ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా బైరవ నగర్ సచివాలయం వెనక వైపు ఉన్న వంకలో పూడిక తీత పనులు చేపట్టారు.

శుక్రవారం గడపగ డపకు మన ప్రభుత్వం ముగించుకుని తర్వాత నేరుగా అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే అనంత దగ్గ రుండి పనులను పర్యవేక్షించారు. ఎక్కడికక్కడ ఆక్ర మణలు అధికం కావడం కారణంగా నీటి ప్రవాహం సరిగా జరగడం లేదని గుర్తించి వర్షం నీరు సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు. రజకనగర్, బాలాజీకాలనీ, ఆర్‌కె నగర్ వెనుకభాగం ప్రాంతాల్లోని నడిమివంకలో జెబిసి, హిటాచీలతో పూడిక తీయించారు. ఎమ్మెల్యే వెంట మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశు రామ్, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, కార్పొరేటర్ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ మతాన్ని స్వీకరించిన ఇద్దరు అమెరికన్లు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త:** అమెరికాకు చెందిన ఇద్దరు క్రైస్తవులు వేదోక్తంగాహిందూ మతాన్ని స్వీకరించారు.వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రముఖ శైవక్షేత్రంగా ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో పరశురామేశ్వరాలయం వెలసి ఉంది.ఈ ఆలయాన్ని పురావస్తుశాఖ పర్యవేక్షణలో ఉంది. ఈ ఆలయాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం దత్తత తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.హైదరాబాదుకు చెందిన రఘు అనే వ్యక్తి అమెరికాకు చెందిన డేవిడ్ సన్, అలెక్స్ అనే ఇద్దరు వేదాల ఆవిర్భావంపై సమగ్ర పరిశీలన జరిపినట్లు చెబుతున్నారు.ఈ క్రమంలో హిందూధర్మం అత్యంత సనాతమైనదిగా తెలియటంతో వారు ఆకర్షితులయ్యారు. తిరుపతి జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంగా విరాలజిల్లుతున్న పురావస్తు శాఖ పర్యవేక్షణలోని శైవాలయం గుడిమల్లంగా సమాచారం తీసుకున్న వారు రఘు అనే హైదరాబాదు లోని ఆధ్యాత్మిక వాదితో సంప్రదించారు. ఆయనతో పాటు ఇరువురు దసరా మహోత్సవాల సందర్భంగా గుడిమల్లం చేరుకున్నారు. ఇక్కడ



పరశురామేశ్వరాలయంలో హోమాలు నిర్వహిస్తున్న అమెరికాకు చెందిన డేవిడ్ సన్,అలెక్స్

జరుగుతున్న హోమాల్లో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించారు. సంప్రదాయం ప్రకారం హోమాల్లో పాల్గొన్నారు. అక్కడ ఐదుగురు వేదపండితులు వేద మంత్రాలను ఘోషిస్తుండగా వారు శివ గోత్రంను పఠించారు. వేదపండితులు పవన్‌కుమార్ శర్మ, ప్రశాంత్ శర్మ,యోగేంద్ర పవన్ కుమార్ శర్మ,గణేష్‌శర్మ,విజయకుమార్ శర్మలు హోమాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా అమెరికన్లు హిందూ మతాన్ని' స్వీకరించినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ సందర్భంగా హోమాల్లో పాల్గొన్న వారు ఆలయంలో మూల మూర్తికి పూజలు జరిపారు. అభిషేకాల్లో పాలొన్నారు. పరమశురామేశ్వర హోమంలో పాల్గొన్ని అగ్నిహోత్రం ద్వారా దేవతలకు హవిస్సులు సమర్పించారు.ఈ కార్యక్రమాల్లో ఛైర్మెన్ నరసింహాయాదవ్, సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్‌లు పాల్గొన్నారు.

**అలాంటివి ఏమి జరగలేదు: ఇఓ :** గుడిమల్లం పరశురామేశ్వరాలయంలో అమెరికన్లు హిందూ మతాన్ని స్వీకరించారనే వార్తకు సంబంధించి ప్రభాతవార్త శుక్రవారం ఆలయ ఇఓ రామ చంద్రారెడ్డికి వివరణ కోరగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హోమాలు నిర్వహిస్తుండగా కొందరు అమెరికన్లు వచ్చినట్లు వివరించారు.కానీఅక్కడ హోమాలు జరుగుతుంటే తామూ కూర్చొంటామని కోరగా కూర్చొమని చెప్పినట్లు వివరించారు. అంతేతప్ప ఇక్కడ ఎలాంటిమతమార్పిడులు జరగలేదని వివరించారు. ఇక్కడకు విదేశాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని అంతేతప్ప మతమార్పిడులు జరిగినట్లుతనకుతెలియదనిరామచంద్రారెడ్డి వివరించారు.



సర్పంచ్‌ల నిరసన ప్రదర్శనలో పాల్గొన్న గొల్లమందల తండా సర్పంచ్ రాముడు

## 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే సర్పంచ్‌ల ఖాతాల్లో జమచేయాలి

**ఎ కొండూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి రాష్ట్ర సర్పంచ్‌ల సంఘాల పిలుపు మేరకు కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల ఖాతాల్లో జమచేయకుండా అభివృద్ధి పనులపై, గౌరవ వేతనం మంజూరుపై నిరసన ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా ఇంకా ఇతర జిల్లాల నుండి పెద్ద ఎత్తున సర్పంచ్‌లు చేరుకొని ప్లేకార్డులలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తుండగా సర్పంచ్‌లను పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి అడ్డుకున్నారు. ఈ వైసిపి ప్రభుత్వం పోలీసుల ద్వారా ప్రజా ఉద్యమాలను అణచి వేయాలని చూస్తుందని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పటానికి గ్రామాల్లో ప్రజల్లో సిద్ధంగా ఉన్నారని, ఇకనైనా కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే ట్రెజరీల్లో, సర్పంచ్‌ల ఖాతాల్లో జమచేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం కళ్లు తెరిపిస్తామని సర్పంచ్‌లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



అమ్మిరేకుల గ్రామ సమీపంలో జలపాతాలు

## జలపాతాల వద్ద పర్యాటకుల సందడి

**రాజవొమ్మంగి, అక్టోబరు 7, ప్రభాతవార్త**

ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు జలపాతాలు వద్ద పర్యాటకులు ఆనందానికి హద్దుల్లేవు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ అమ్మిరేకుల గ్రామ సమీప చీకుధార (శిఖదార) జలపాతం వద్ద పర్యాటకులుతో అటవీ ప్రాంతం మంతా ఆహ్లాదంగా మారింది. ప్రశాంత వాతావరణం, చుట్టూ పచ్చటి వనాలు ప్రక్కన కొండ ప్రాంతంలో 25 అడుగులు ఎత్తు నుండి జాలువారే జలపాతం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా కొనసాగుతుంది. సుదూర ప్రాంతాల నుండి పర్యాటకులు ప్రతీ వర్షాకాలంలో ఇక్కడకు చేరుకుని జలపాతాలులో స్నానాలను చేసి తదుపరి పూజలను చేసి రోజంతా ఇక్కడే ఉండి తన్మయత్వం చెందుతారు. శివుని నెత్తి నుండి జాలువారే గంగమ్మ ఉన్నట్లుగా ఉండే ఈ ప్రాంతాన్ని చీకుదార (శిఖదార)గా పిలుస్తారు. ఈప్రాంతంలో మద్యం, మాంసం వంటి వాటిని తీసుకుని రాకూడదని గిరిజనులు నియమాన్ని కొనసాగిస్తున్నారు.

## మూడేళ్ల క్రితం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నా: రఘువీరారెడ్డి

### రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొంటా

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో :** ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం మంత్రిగా ప్రత్యేక నవ్యాంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులుగా ఉన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై శుక్రవారం తన స్వగ్రామం నీలకంఠాపురంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఒక క్లారిటీ ఇచ్చారు. తాను మూడేళ్ల క్రితం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని తన రాజకీయ సెలవు కొనసాగుతుందని ఇందులో ఎలాంటి మార్పులు ఉండబోవు అన్నారు. ఆలయ నిర్మాణ సమయంలో నేను రాజకీయాలు గురించి



మాట్లాడనని ఆనాడు చెప్పానని ఇప్పటికి అదే మాట మీద కట్టుబడి ఉన్నానన్నారు. రాహుల్ గాంధీజోడో పాద యాత్రలో తాను కూడా పాల్గొంటానని ఆలయం తరుపన వెళ్లిపట్టు శాలువప్రసాదం అందజేస్తానని ఆయన తెలిపారు. అలాంటి పెద్ద వ్యక్తి వచ్చిన తర్వాత మనం వెళ్లక తప్పదు అన్నారు. అనంతరం యధా ప్రకారం తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని తేల్చి చెప్పారు.

## గరికపాటికి భవాని రవికుమార్ ఫోన్: చిరంజీవితో మాట్లాడతా: గరికపాటి



**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాత వార్త బ్యూరో:** అలయ్ బలయ్ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవిపై గరికపాటి ఫైర్ అయ్యాడు. ఈ వీడియో వైరల్ కావడంతో చిరంజీవి అభిమానుల్లో ఆగ్రహం వ్యక్తంఅవుతోంది. దీంతో చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ గరిక పాటికి ఫోన్ చేశారు. చిరంజీవి అభిమానుల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలోమీకు ఫోన్ చేయడం జరిగిందని, మీరంటే మెగాస్టార్ చిరంజీవికి ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. మీ ప్రవచనాలు మాలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించిందని, అయితే మీరు చిరంజీవి పట్ల చేసిన వ్యాఖ్యలతో బాధపడ్డా మన్నారు. ఇందుకు గరికపాటి ప్రతిస్పందిస్తూ తాను మెగాస్టార్ చిరంజీవితో మాట్లాడతానని, సానుకూలంగా స్పందించడం పట్ల ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు.



## టిటిడికి విద్యుత్ కారు విరాళం

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరుజిల్లాకు చెందిన హర్ష టయోటా షోరూమ్ యాజమాన్యం టిటిడికి విద్యుత్‌తో నడిచే కారును విరాళంగా అందించారు. శుక్రవారం ఉదయం షోరూమ్ అధినేత హర్షవర్ధన్‌రెడ్డి, టిటిడి మాజీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి కలసి సుమారు 19 లక్షల రూపాయలు విలువైన ఈ విద్యుత్‌కారును టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి అం దజేశారు. అంతకు ముందు ఆలయం వద్ద ఈ కారుకు ప్ర త్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఐ జానకి రామిరెడ్డి ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
**చిట్ టెండరు ప్రకటన**
నెం. 15/TO/2022-23 తేది: 01.10.2022
పనిపేరు: తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరంలోని ఫ్యామిలీ కోర్టు భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌నకు అత్యవసర మరమ్మతులు. అంచనా విలువ : రూ.93,000/-. టెండరు షెడ్యూళ్ల జారీకి దరఖాస్తుల స్వీకరణకు తేది: 10.10.2022న ఉ.10.30గం.ల నుండి 25.10.2022న సా.4.30గం.లు. మరిన్ని వివరములకు ఫోన్ నెం. 0883-2479400ను సంప్రదించగలరు.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), రాజమహేంద్రవరం.
DIPR.No. 6200/CL/Advt/1/1/2022-23 తేదీ: 07.10.2022

వార్త


సంపద ఉప్పు నీటి లాంటిది. ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది.

–గోల్డ్‌స్మిత్

# వదలని వానలు.. పెరుగుతున్న కష్టాలు


నిజం గెలిచేమాట వాస్తవమే కావొచ్చు. కానీ గెలిచేదంతా నిజమనుకోవడం పొరపాటు. అలాగే కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజమని నమ్మించినా, నమ్మినా, కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటపడతాయి. దేశంలో రైతులు ఎంతో సుభిక్షంగా ఉన్నారని, వారి సంక్షేమం కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని ఎంతో కాలంగా పాలకులు నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాదు తమది రైతుప్రభుత్వమని, వారి అభ్యున్నతే తమ ధ్యేయమని, రైతుల ఆదాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు చేస్తామని చెప్తున్న నేతలు కూడా లేకపోలేదు. కానీ వాస్తవాలు ఏమిటో వారికి కూడా తెలియకపోవు. కోట్లాది రూపాయలు వ్యవసాయ రంగంపై ఖర్చుపెడుతున్న మాటవాస్తవమే కావొచ్చు. మరెన్నో కోట్ల రూపాయలు సబ్సిడీ రూపంలో అందించిన మాట కూడా నిజమే కావొచ్చు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాల్లో రైతులు ఏమాత్రం ఆనందంగా ఉన్నారో అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. పండుగలప్పుడు పచ్చనితోరణాలు, పలురకాల ఆటపాటలు, అలంకరణలు, పోటీలతో గ్రామీణరంగం ఆనందోత్సవాలతో కళకళలాడుతున్నట్లు చెప్పుకుంటున్నాం. పరిస్థితులు ఎలాఉన్నా సకల సౌకర్యాలతో అష్టలక్ష్మిలతో తులతూగాలని శుభాకాంక్షలు అందచేసుకుంటూ పండుగలన్నీచేసుకుంటున్నాం. చేసుకోవాలి కూడా. కానీ మనసులో గంపెడు దుఃఖాన్ని దిగమింగుకుంటూ కష్టాల ఊబి నుంచి బయటపడలేక సకల అవస్థలుపడుతూ ఆనందంగా గడపడం అందరివల్ల సాధ్యమయ్యే పనేనా అనేది ప్రశ్న. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవనాధారం వంటివి. అవి నూతన ఉత్తేజాన్ని ఇస్తాయనడంలో సందేహం లేదు. అందులోనూ దసరా, సంక్రాంతి, లాంటివి తెలుగువారికి పెద్ద పండుగలు. తెలంగాణ ప్రాంతంలో దసరా పండుగకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తారు. అన్నింటి కంటే మించి పల్లెసీమలకు ముఖ్యంగా రైతుల జీవనంతో ఈ పండుగలు ముడిపడి ఉంటాయి. అందుకే పట్టణాల్లో, నగరాల్లో ఉన్నవారు సాధ్యమైనంతవరకు తప్పనిసరిగా ఈ పండుగల సమయంలో గ్రామాలకు చేరుకుంటారు. గ్రామీణ వాతావరణంలో మునిగితేలి ఆనందంతో గడపాలని అభిలాషిస్తారు. ఈ పండుగలు ఎంతబాగా జరుపుకుంటున్నారనే దానిని బట్టి వ్యవసాయ రంగం, అదే జీవనాధారంగా పల్లెసీమల్లో ఉన్న రైతుల పరిస్థితి అంచనా వేసుకోవచ్చు. రైతులేకాదు ఈసారి ప్రత్యేకంగా సన్నా,చిన్న మధ్యతరగతి ప్రజల పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది. కరోనా ప్రభావం నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. కరోనా సోకి ఆస్పత్రులపాలైనవారు ఆ రక్కసి ప్రభావం నుంచి ఇంకా బయటపడలేకపోతున్నారు. కానీ అలాంటి కరోనా సమయంలో కూడా వ్యవసాయరంగం అంతోఇంతో ఎదురొడ్డి పరిస్థితులతో పోరాడి దిగుబడులకు నష్టం వాటిల్లకుండా కాపాడి దేశ ఆర్థికరంగానికి చేయూత నిచ్చారు. కానీ ఈసారి ఖరీఫ్‌సీజన్‌లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వానాకాలం ఆరంభంలో రోహిణికార్తె మొదట్లో మురిపించిన ముసుర్లు ఆతర్వాత భారీ వర్షాలుగా మారి నేటికీ వదిలిపెట్టడం లేదు. అయితే అనావృష్టి లేకుంటే అతివష్టి అన్నట్టు పగబట్టి వ్యవహ రిస్తున్నట్లుగా ఉంది. అతివృష్టివల్ల ఎంతటి భారీ నష్టం జరుగుతుందో రైతులు ప్రత్యక్షంగా అనుభవిస్తున్నారు. ఎప్పుడు, ఎక్కడ కుంభవృష్టి కురుస్తుందో, ఎందుకు కురుస్తుందో చెప్పలేని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. వ్యవసాయంఅనేది అదునుపదును చూసి చేసు కోవాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా, ఆలస్యం అయినా ఆ పంటకాస్త చేయి దాటిపోయినట్లే. ఇప్పుడు ఖరీఫ్‌పంట పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో చేసిన మెట్టపంటలుదాదాపు దెబ్బతిన్నట్లే. వరి రైతుల పరిస్థితి కూడా ఆవేదన భరితంగా ఉంది. వాణిజ్యపంటలుతీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈసారి కరెంటు కొరత లేకపోవడంకొంత ఉపశమనం కలిగిస్తున్నా మోటార్ల అవసరం అంతగా ఉండటం లేదు. ఈ వర్షాకాలం ఆరంభమైనప్పటి నుంచి వర్షాలుఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. ఈ వారంలో కురుస్తున్న వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరో రెండు, మూడు రోజులపాటు భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించడంతో రైతుల్లో ఆందోళనలు మరింతగా పెరిగిపోయాయి. మరొకపక్క కొందరు బ్యాంకుఅధికారులు అప్పుల వసూళ్ల కోసం ఒత్తిడిలు పెంచడంతో రైతుల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. ప్రైవేట్ అప్పులపై ఆధారపడక తప్పడం లేదు. ఇక ఏ క్రిమిసంహారక మందులు నాసిరకమో, ఏవి నకిలీవో, మరేవీ నాణ్యమైనవో తెలియని విచిత్ర పరిస్థితి. వ్యవస్థాగతమై వర్ధిల్లుతున్న దారుణ అలసత్వం, అవినీతి, అన్నదాతల భవిష్యత్తుకు సమాధికడుతున్నాయి. ఇంకొక పక్క గతంలో పండించి అమ్మిన వరిధాన్యానికి కూడా నేటికీ చెల్లింపులు చేయకపోవడంతో ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఉంటే గ్రామీణ రంగం అంతా రకరకాల ఊబిలో కూరుకుపోతుంటే వారి ముఖాల్లో దసరా పండుగ ఎలా విల్లువిరుస్తుంది. వారి మనస్సుల్లో నుండి ఆనందోత్సవాలు వెల్లి విరిసిన నాడు పండుగలకు ఒక అర్థం ఉంటుంది. ఆనాడే వారు ఆడుతూ, పాడుతూ ఆనందిస్తారు. వారి పాదాలు ఆనంద నృత్యాలు చేస్తాయి. భారతీయ ఆత్మగ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు నేటికీ గుర్తించకపోవడం దురదృష్టకరం. అది గుర్తించిననాడే సమస్యలకు కొంతవరకైనా పరిష్కారం దొరుకు తుంది. ఆనాడే పల్లెసీమల్లో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తాయి.

స్నేహం చేయడం కష్టం, కానీ శత్రుత్వం చేసుకోవడం తేలిక.



అరిస్టాటిల్

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

## ప్రజావాక్కు



### వేల కోట్ల రూపాయలకు లెక్కలేదా?

వివిధశాఖల్లో అభివృద్ధి పనులకు రాష్ట్రబడ్జెట్‌లో ఆమోదించిన 40వేల కోట్ల రూపాయలను ఆయా శాఖలకు విడుదల చేసి నాలుగు నెలలైనా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. ఇప్పుడు ఆ డబ్బు ఏమైందో కూడా శాఖాధిపతులు చెప్పలేకపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై కాగ్, కేంద్ర ఆర్థిక శాఖ పలుమార్లు తప్పుపట్టడం, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు పత్రికల్లో చూశాం. వేల కోట్ల రూపాయలకు జమ, ఖర్చులు సరిగా లేకపోతే బాధ్యత ఎవరిది? ప్రజలపై భారీగా పన్నులు వేసి ఎటువంటి అభివృద్ధి లేకపోగా డబ్బు కూడా ఏమైందో తెలియని పరిస్థితి పాలకుల బాధ్యతారాహిత్యానికి అద్దంపడుతుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వరద నీరంతా సముద్రంపాలు!

ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు నదులన్నీ పూర్తి స్థాయిలో ప్రవహిస్తున్నాయి. చాలానీరు వృధాగా సముద్రంలోకిపోతున్నది. ఇటు డెల్టాలో, అటు రాయలసీమలో ఎత్తిపోతల పథకాలు, పంట కాలువలు నిర్వహణ, నిర్మాణం గాలికి వదిలేశారు. ఫలితంగా వరద నీటిని గరిష్టంగా ఉపయోగించుకునే అవకాశం లేకుండాపోయింది. గత ప్రభుత్వంలో రైతులు ఏర్పాటు చేసుకున్న సాగునీటి సంఘాలకు ప్రభుత్వం నిధులు సమకూర్చేది. ఆ నిధులతో రైతులు కాలువలను బాగు చేసుకునేవారు. ప్రస్తుతం ప్రభుత్వం సాగునీటి సంఘాలకు నిధులు ఇవ్వకపోవడం, ఒకవేళ ఇచ్చినా వాటిని వినియోగించుకోకపోవడం వలన రైతులు నష్టపోతున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పిడుగుల హెచ్చరికను పాటించాలి

ఆకాశంలో నల్లని దట్టమైన మేఘాలు ఏర్పడినప్పుడు ఉరుములు మెరుపులతో వర్షం పడుతుంది. మేఘంలోని రుణావేశం భూమిపై గల ధనావేశంతో ఆకర్షింపబడి రెప్పపాటులో భూమిని చేరి విద్యుత్ పుడుతుంది. దీనినే మనం పిడుగుగా పిలుస్తాం. ఈ పిడుగుపాటుకు ప్రాణ, ఆస్తినష్టం జరుగుతుంది. పశువుల కాపరులు, వ్యవసాయ కూలీలు, అన్నదాతలు ఎక్కువగా పిడుగుపాటుకు గురవుతున్నారు. మూగజీవాలూ మృత్యువాతపడుతుంటాయి. రాష్ట్ర విపత్తుల నియంత్రణ సంస్థ పిడుగుపడే అవకాశాలనుఅర్థగంట ముందుగానే హెచ్చరిస్తున్నప్పటికీ వర్షం పడే సమయంలో ఎక్కడో ఒకచోట పిడుగుపాటుకు ప్రాణాలు వదలడం కనిపిస్తూ ఉంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పసలేని ప్రతిపాదన

భారత ఎన్నికల సంఘం ఒక పసలేని ప్రతిపాదన చేసి మీమీ అభిప్రాయాల్ని చెప్పడంటూ పార్టీలఅధ్యక్షులకు లేఖలు రాసింది. అదేమిటంటే పార్టీలు ఎన్నికలలో ఇవ్వబోయే హామీలు, ఆ హామీల్ని అమలు చేయబోయే విధివిధానాలు, వాటికై ఎలా నిధులు సమీకరించబోయేదీ, ప్రణాళిక అమలయ్యాక ఏం లాభం కలిగేదీ వివరిస్తూ కమిషన్‌కి ముందస్తుగానే అఫిడవిట్ సమర్పించాలట. తద్వారా ప్రజానీకానికి అలవికానిహామీల బాధ తప్పడంతోబాటు, ప్రభుత్వ ఖజానా స్థితిగతుల పట్ల వాస్తవిక దృక్పథంతో ఎవరున్నారో తెలుస్తుందట. ఎన్నికల సంఘంది విచిత్రమైన కోరిక, ఒకవేళఅమలు చేసినా అందువల్ల వచ్చే ఉపయోగమేమిటో తెలీదు. ఎందుకంటే ఏ పార్టీ అయినా ఒక అభివృద్ధి కార్యక్రమం గురించో, సంక్షేమ విధానం గురించో చెప్పి, అది ఎందుకు తమ ప్రాధాన్యమో చెప్పగలదు. కానీ వాటికి నిధులెక్కడి నుండి వస్తాయో, ఎలా మేనేజ్ చేస్తుందో సవివరంగా చెప్పాలంటే సాధ్యమేనా?

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### ప్రశ్నించే ప్రత్యర్థి అవసరం

రాజకీయ పార్టీ ఏదైనా రాజ్యాంగబద్ధ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసంక్షేమానికి భరోసానిస్తూ ఉపాధిని సృష్టిస్తూ ముందుకు సాగాలి. అంతేగాని అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్న వారిని అవమానాలకు, ఇబ్బందులకు గురి చేయడం వలన ఆయా పార్టీల ఎజెండాలకు విరుద్ధంగా ఉండడం వలన అధికారయావతో, కసితో కొత్త పార్టీలు పెట్టకూడదు. తెలంగాణ ప్రాంతీయ టిఆర్‌ఎస్‌పార్టీ, జాతీయ బి.ఆర్.ఎస్ పార్టీగా మారడం గమనిస్తున్నాం. ప్రాంతీయ వాదాన్ని సృష్టించి రాష్ట్రాలను విడదీసేవారు జాతీయస్థాయిలో నిలదొక్కుకోగలరా? అయినా వాస్తవాలను ప్రశ్నించేవారు కావాలి.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### మంచి మేసేజ్ ఇవ్వాలి

టివిఛానల్స్ ఉదయం నుంచి రాత్రిదాకా ఎన్నో సీరియల్స్‌ని ప్రసారం చేస్తున్నాయి. కాని ఏఒక్క సీరియల్‌లోను కొత్తదనం ఉండడం లేదు. అన్నీ పాత చింతకాయ పచ్చడి మాదిరి ఉంటున్నాయి. ప్రేమలు, పెళ్లిళ్ల, స్నేహాలు, భార్యాభర్తల అనుమానాలు, గొడవలు, విడిపోట్లు, కుటుంబ కలహాలు దాదాపు అన్ని సీరియల్స్‌లోను కథాంశంగా ఇవే ఉంటున్నాయి. సమాజానికి ఉపయోగపడే సమాచారం ఇచ్చే టివి సీరియల్స్ రూపొందించాలి.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మేనిఫెస్టోలు

**రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలే ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణ సాధ్యంకాని, హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడం, లేక మాట మార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనే విషయాన్ని పెద్దలు విస్మరిస్తున్నారు. ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనస్సు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. ఆచరణ సాధ్యంకాని మేనిఫెస్టోలతో ఓట్లు దండుకుంటూ ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టనష్టాలు అయినా భరించి ఆచరించాలి. అంతేకాని ముందు, వెనక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాల కోసమో, లేక ఆవేశంతోనో ప్రకటించడం, ఆ తర్వాత మాట మార్చడం ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిది కాదు. అందులోనూ కీలక పదవుల్లో ఉన్న నేతలు అన్ని కోణాల్లో ఆలోచించి పెదవి విప్పాలి. వచ్చిన వారు సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు అని, అంతం చేయడానికే వచ్చాడని, కులగురువు శుక్రాచార్యులు ఎన్ని విధాలుగా చెప్పినా ఇచ్చిన మాట తప్పనని ఆనాడు బలిచక్రవర్తి ప్రాణత్యాగానికే సిద్ధపడ్డాడు. ఇలా మన పురాణ ఇతిహాసాల్లో ఇచ్చిన మాటకోసం సకల కష్టాలు అనుభవించి చివరకు ప్రాణాలు అర్పించడానికి కూడా వెనుకాడలేదు. కలియుగంలో మారిన ఈ కాలమాన పరిస్థితుల్లో అలా ఉంటారని, ఉండాలని కోరుకోవడం అత్యాశే అవుతుంది. ముఖ్యంగా ఇతర రంగాలేమోకానీ రాజకీయాల్లో అలాంటి వారు దుర్భిణి పెట్టివెతికినా కన్పించకపోవచ్చు. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న వాగ్దానాలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యపాలౌతుందో అర్థమవుతుంది. ఎన్నికల్లో ఓట్లకోసం, సీట్ల కోసం అధికారం కోసం పదవుల కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపద మొక్కులు చూస్తుంటే విస్మయం కలుగుతుంది. పదవుల్లో ఉన్నన్ని రోజులు అటువైపు చూడని, ఎండపొడ సోకని కొందరు నేతలు ఎన్నికలు వచ్చేసరికి సూర్యోదయానికి కంటేముందే ప్రచారాన్ని ప్రారంభించి సూర్యుడు అస్తమించిన నాలుగైదు గంటల తర్వాత అర్ధరాత్రికి ఇంటికి చేరుకుంటారు. నిత్యం ప్రజలను ఎలా ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించదు. అందుకోసం వారు చేయని విన్యాసాలు ఉండవు. గతంలో ప్రచారంచేసిన ఆనాటి నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము, తమపార్టీ ఆ గ్రామానికి, నియోజకవర్గానికి, రాష్ట్రానికి చేసిన సేవలు, భవిష్యత్తులో చేసే కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. వారివేషభాషల్లో, వ్యవహారశైలిలో ఎంతో హుందాతనం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. కొందరు బాజాభజంత్రిలతో, రకరకాల వేషగాళ్లను చుట్టూపెట్టుకుంటూ ఊరేగింపుగా వెళ్తుంటారు. మధ్యలో మధ్యలో ఆగి మంగళహారతులు తీసుకుంటారు. రోడ్డుపక్కన ఉన్న చిరుహోటళ్లలో తామే తినుబండారాలు తయారు చేస్తారు. మరికొందరు చీపురు పట్టుకొని ఊడుస్తారు. హెయిర్ కట్టింగ్ షాపుకు వెళ్లి క్రాప్ చేయడమో, గడ్డం చేయడమో లాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలుదిగి ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. చివరకు అంతిమ సంస్కారాలకు తీసుకువెళ్తున్న మృతదేహాల వెంట అడుగులు వేయడమేకాదు పాడెకు భుజం కలిపి కొంతసేపు మోసేందుకు కూడా వెనుకాడరు. ఈవిన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించుకోవాలనే ఆలోచన ఆశతో ఈ కళలు ప్రదర్శిస్తున్నారనేది అందరికి తెలిసిందే. ఇక ఉపన్యాసాల్లో చివరకు అగ్రనేతలు కూడా తాము ఇంతవరకు చేసిన పనులు, చేయబోయే కార్యక్రమాల కంటే ప్రత్యర్థులపై విమర్శలు, వ్యక్తిగత దూషణలకే తమ ప్రసంగాలలో ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇక ఇదంతా ఒకఎత్తు అయితే పార్టీలు ప్రకటిస్తున్న మేనిఫెస్టోలు ఒక మిథ్యగా మారిపోతున్నాయి. పోటీలు పడి వరాల జల్లు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవే కాదు అడగనివి కూడా ఎన్నో మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నారు. పోనీ గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏ మేరకు పట్టించుకున్నారోవాటిలో ఎంతవరకు అమలు అయ్యాయి? అమలుకాకపోతే ఎందుకు చేయలేకపోతున్నారు? అనేవాటికి సమాధానం సంగతి దేవుడెరుగు ప్రస్తావన కూడా చేయరు. ఈపార్టీ ఆ పార్టీ అనికాదు అన్నిపార్టీల్లోనూ ఈ సంప్రదాయం ఎన్నికలకు, ఎన్నికలకు పెరిగిపోతున్నది. ప్రజలు కూడా అలవాటు పడిపోయారు. ఎన్నికల్లో వాగ్దానాలపై ప్రజల్లో నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఇవి అయ్యేవా, పోయేవా, ఏదో ఓట్లకోసం చెప్తున్నారని ప్రజలుకూడ పెద్దగా పట్టించుకోవడంలేదు. చివరకు పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా పార్లమెంటులో ఇచ్చిన

**ఒక్క మాట**

హామీలు ఎనిమిదేళ్లు గడిచినా నేటికీ కొన్ని అమలుకు నోచుకోలేదంటే ఇక మేనిఫెస్టోల గురించి ఎవరు పట్టించుకుంటారు? అలా ప్రకటించిన అన్ని వాగ్దానాలు పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పడం లేదు. అనుకూలమైనవి, చేయగలిగినవి, వాటిలో కొన్నింటిని కొంతవరకు మాత్రమే చేస్తున్నారు. అసలు మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలన్నింటిని పూర్తి చేయాలంటే ఎన్ని లక్షలకోట్ల రూపాయలు అవసరం అవుతుందో ఆర్థిక నిపుణులకే అందడం లేదు. ఆ డబ్బులు ఎలా సేకరిస్తారు? ఎలా ఖర్చుచేస్తారు? పర్యవేక్షణకు అవసరమైన మేరకు సిబ్బంది ఉందా? తదితర అంశాల జోలికి పోవడం లేదు. అసలు ఆచరణలో సాధ్యాసాధ్యాల జోలికి వెళ్లడం లేదు. ఇప్పటికే అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణతోసహా దేశంలోని అనేక రాష్ట్రాలు, కేంద్రం కూడా అప్పుల ఊబిలో దిగబడిపోయాయి. యేడాదికి వడ్డీరూపంలోనే వేలాది కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. పిట్టను కొట్టా, పొయ్యిలో పెట్ట అన్నట్లుగా ఉంది రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు. అప్పులు నిబంధన పరిధిలో ఉన్నాయనే మాట వాస్తవమే కావచ్చు. అప్పులు సేకరించడానికి కార్పొరేషన్లు అంటూ రకరకాల మార్గాలు నిత్యం అన్వేషణలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మునిగి తేలుతున్నాయి. ప్రజాసొమ్ముకు కాపలాదారులు అనే విషయాన్ని విస్మరించి ఇష్టానుసారంగా వెచ్చించడంతో ఆర్థిక పరిస్థితి దిగజారి పోతున్నదనే ఆరోపణలు కొట్టివేయలేం. ఇప్పుడు తాజాగా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న వాగ్దానాలు, పథకాలు తదితర అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టిసారించింది. వీటిని నియంత్రించాలని సుప్రీంకోర్టు మొదలుకొని మేధావుల వరకు అభిప్రాయపడుతున్న తరుణంలో ఎన్నికల కమిషన్ రంగంలోకి దిగినట్టు కన్పిస్తున్నది. మేనిఫెస్టోలో ప్రకటించే హామీల అమలుకు సంబంధించి వనరులు ఎలా సమకూర్చుకుంటారో నిర్దిష్ట వివరాలతో కూడిన ప్రామాణిక ప్రొఫార్మాను కమిషన్‌కు సమర్పించాలని సూచించింది. ఈనెల 18వ తేదీ లోపు తమ అభిప్రాయాలను తెలియచేయాలని గుర్తింపు పొందిన అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలకు మొన్న మంగళవారం ఇసి లేఖలు రాసింది. దీంతో రాజకీయ పార్టీలు కొన్ని ఆలోచనలో పడ్డాయి. మేనిఫెస్టోలో ప్రక టించిన అంశాలన్నీ వందశాతం పూర్తి చేయడం ఏ పార్టీకి సాధ్యమయ్యే పనికాదు. ఇది అందరికి తెలిసిన విషయమే. ఈ మేనిఫెస్టోలోని అంశాలకు చట్టబద్ధత కల్పించే అవసరం ఎంతైనా ఉందని ప్రజాస్వామ్యవాదులు ఏనాటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. మేనిఫెస్టోకు జవాబుదారీతనం లేకపోవడం వల్లనే ఇష్టా నుసారంగా వాగ్దానాలు మేనిఫెస్టోలో పొందు పరుస్తున్నారు. ప్రస్తుతం ఎలాంటి చట్టబద్ధత లేకపోవడంవల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నది. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళి కను ఖచ్చితంగా నెరవేర్చేలా చూడాలంటూ గతంలో దాఖలైన ప్రజాహిత వాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. మేనిఫెస్టోలో ప్రకటించి ఆ మేరకు నెరవేర్చాలనే అంశం గురించి పట్టించుకోవాల్సిన అవసరం న్యాయస్థానం పరిధిలో లేదని అప్పట్లో అభిప్రాయపడింది. మేనిఫెస్టోలో ప్రకటించడం అంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు హామీ ఇవ్వడమే. అలా ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రాల్లోని అంశాలను పట్టించు కోకపోతే ఏమనుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వా మ్యంలో ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలే ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణ సాధ్యంకాని, హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడం, లేక మాట మార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనే విషయాన్ని పెద్దలు విస్మరిస్తున్నారు. ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనస్సు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. ఆచరణ సాధ్యంకాని మేనిఫెస్టోలతో ఓట్లు దండుకుంటూ ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించేదెలా?

సి.హెచ్.ప్రతాప్

దేశంలో నానాటికి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ తీవ్రంగా స్పందించడం సహజమైన పరిణామం. అంతకుముందు జాతీయనేరాల నమోదు బ్యూరో విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం 2021లో 1.55లక్షలమంది రోడ్లు ప్రమాదాలలో మరణించగా సుమారు 3.2 లక్షల మంది క్షతగాత్రులయ్యారు. 20212 సంవత్సరం తర్వాత ఇదే అత్యధికమని సదరు నివేదిక పేర్కొంది. ఈ నివేదిక విడుదలైన కొద్దిరోజులకే టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ ఒక ఘోర రోడ్డుప్రమాదంలో మరణించారు. ప్రయాణంలో ఇరువురు సీటు బెల్టులు ధరించలేదని, రోడ్డు నిబంధనలను అతిక్రమించి వారి వాహనం 125 కిలో మీటర్ల వేగంతో నడపబడుతోందని పోలీసుల విచారణలో తేలింది. సంపన్న వర్గాల వారు, విద్యావంతులు, మేధోసంపత్తి గలవారు, నిబంధనలను పాటించాల్సిన వారే ఈ విధంగా నిబంధనలను ఉల్లంఘిస్తే ఇక సామాన్య ప్రజానీకం పరిస్థితి ఏమిటని రోడ్ సేఫ్టీ కౌన్సిల్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. విషాదకరమైన, నివారించగలిగినటువంటి ఈ ప్రమాదం కారు భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన అవసరాన్ని, వాటిని అమలు చేసేలా, అవగాహన పెంచేలా రోడ్డు భద్రతా అధికారులు చూడాల్సిన అవసరాన్ని మరింత పెంచింది. సీటు బెల్టులు, ఎయిర్ బ్యాగ్ పరికరాలు వంటి తక్కువ ఖర్చుతో ప్రమాదాలను నిరోధించే వ్యవస్థలను ఉపయోగించడం వల్ల కారు ప్రమాదాలు అందులోని ప్రయాణికుల మరణాలను సమర్థవంతంగా తగ్గించడానికి దోహదపడుతుందనేది మరొకసారి మిస్త్రీ కేసులో రుజువు అయింది. ట్రాన్స్‌పోర్టేషన్ రీసెర్చ్ అండ్ ఇంజురీ ప్రివెన్షన్ సెంటర్ 2021 నవంబరులో రూపొందించిన రహదారుల భద్రతానివేదిక ప్రకారం'ఎయిర్ బ్యాగ్‌లను ఉపయోగించడంవల్ల మరణాల రేటు 63 శాతం తగ్గింది. తొడ దగ్గర నుండి భుజం వరకు వేసుకునే సీటు బెల్టు ఉపయోగించడంవల్ల మరణాలరేటు 72శాతం తగ్గింది అని వెల్లడైంది. ఎయిరబ్యాగ్‌లను, సీటు బెల్టులను రెండింటినీ ఉపయోగించడంవల్ల 80 శాతానికి పైగా మరణాలు తగ్గాయి. అయితే సీటు బెల్టు ధరించకపోవడంవల్ల సంభవించే మరణాలు పెరుగుతున్నప్పటికీ ధరించడం అనేనిబంధన యధేచ్ఛగా ఉల్లంఘనకు గురవుతున్నా పోలీసులూ, రవాణాశాఖ తమ తనిఖీలలో తూతూ మంత్రం చందాన స్వల్ప జరిమానాలు విధించి వదిలేస్తున్నారు. తప్ప వెహికల్ సీజ్ చేయడం, లైసెన్స్ రద్దు చేయడం వంటి కఠిన చర్యలు చేపట్టడం లేదు. రహదారి భద్రతా నిబంధనలను తమ ఇష్టానుసారంగా ఉల్లంఘించవచ్చునన్న అభిప్రాయం వాహనచోదకులలో బాగా బలపడిపోయిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దేశంలోని మొత్తం రహదారుల పొడవులో జాతీయ రహదారుల పొడవు కేవలంరెండు శాతం మాత్రమే. అయినప్పటికీ ఆ రహదారులపై సంభవించేమరణాలు మాత్రం 36 శాతంగా ఉన్నాయి. 2021లో భారతదేశంలో జరిగిన రోడ్డుప్రమాదాల్లో 56 శాతం అధిక వేగంతో జరిగినవేనని ఎన్‌సిఆర్‌బి నివేదిక నిర్ధారించింది. మరణాలను తగ్గించడానికిగల ఏకైక మార్గం సాక్ష్యాధారాల ప్రాతిపదికన, భారతదేశానికి నిర్దిష్టమైన, సమర్థవంతమైన రహదారుల భద్రతా విధానాలను రూపొందించడం ఒక్కటే అని ఆ నివేదిక పేర్కొంది. రహదారులు డిజైన్ పేలవంగా ఉండడం, రోడ్లనిర్వహణా తీరు సరిగా లేకపోవడం, రవాణా వ్యవస్థ లోపభూయిష్టంగా ఉండడం వంటి పలు క్లిష్టమైన కారణాలు కూడా ఇటువంటి ప్రమాదాలకు బాధ్యత వహించాల్సి ఉంది. ●

# భవిష్యత్ విద్యారంగంలో కృత్రిమ మేధదే కీలక పాత్ర


ఐ.ప్రసాదరావు

భారత విద్యారంగంలో, ఆ మాటకు వస్తే మన రాష్ట్ర విద్యారంగంలో రాబోయే కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధాదే అన్ని విషయాల్లో ముఖ్యపాత్ర పోషించనుంది. ఐక్యరాజ్యసమితి 2030 నాటికి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (యస్.డి.జి)లో భాగంగా, విద్యారంగంలో కూడా వేగవంతంగా నిర్దేశించిన లక్ష్యాలను చేరాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ని ఒక భాగంగా చేసుకోవాలి. అనగా బోధనా–అభ్యాసన ప్రక్రియలో విరివిగా వాడుతూ, 21వ శతాబ్దంలో అనేక నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగాలి. 2022 యునెస్కో రిపోర్ట్ ప్రకారం భారత్ విద్యారంగంలో ఏఐతో అనుసంధానం కావాలని సూచించింది. ప్రతీ సంవత్సరం నూతన ఒరవడితో అనుకున్న లక్ష్యాన్ని చేరాలని తెలిపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనగా ఏదైనా యంత్రం లేదాపరికరం అది ఉన్న వాతావరణాన్ని గ్రహించి, తన లక్ష్యాలను విజయవంతంగా సాధించే అవకాశాన్ని పెంచే చర్యలను తీసుకోగల సామర్థ్యం కలది అనిఅర్థం. ఒక విధంగా చెప్పాలంటే, దీనినే పూర్వం ఒసిఆర్ (ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్) అనేవారు. 1955లోనే ఈ ఏఐ వ్యవస్థ అందుబాటులో వచ్చినా, తర్వాత కాలంలో మరుగున పడింది. ఇటీవల కాలంలో అన్ని రంగాల్లో ఏఐ రారాజుగా రాజ్యం ఏలుతుంది. దీనిని విద్యారంగంలో సమర్థవంతంగా వినియోగించుకుని భావితరాలకు అవసరమైన నైపుణ్యాలను అందించి, అభివృద్ధికి కృషి చేయాలి. డిజిటల్ లక్ష్యంగా, ఆటోమేటిక్ ప్రోసెస్ ద్వారా సాంకేతికతలో వాస్తవికతను పెంచే విధంగా ఉంటుంది. ఈ ఏఐ ఒక ఉత్ప్రేరకంగా, విద్యారంగాన్ని ఏకీకృతం చేయడంతో పాటు, జ్ఞానాన్ని కలిగించి, నిర్ణయాధికారంలో సామర్థ్యాన్ని పెంచుతుంది. ముఖ్యంగా కొవిడ్ కాలంలో ఏఐ భారత విద్యారంగంలో అనేక రకాల సాంకేతిక పరిజ్ఞానంతో అవకాశాలను మెరుగుపరిచింది. "ఆన్‌లైన్ విద్యా పరిశ్రమ" దాదాపు 2.2 బిలియన్‌ల అమెరికన్ డాలర్లు వ్యాపారం చేసింది. ప్రపంచ సగటుకు 3 రెట్లు ఎక్కువగా ఏఐ నైపుణ్యాలు కలిగిన భారతీయులు ఉన్నారని, దీంతో రాబోయే 2025 సంవత్సరం నాటికి 7.8బిలియన్ల అమెరికన్ డాలర్లు వ్యాపారం జరుగుతుంది అని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఏఐని కాన్సెప్ట్ బేస్డ్ లెర్నింగ్‌గా జరుగుతున్నా, భవిష్యత్తులో సమస్యలు పరిష్కారానికి, క్రిటికల్ థింకింగ్‌లో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. విద్యార్థుల్లో నైపుణ్యాలు అభివృద్ధికి ఏఐ ఒక మూల స్తంభంగా నిలుస్తుందని చెబుతున్నారు. అందుచేతనే జాతీయ స్థాయిలో ఏఐని ప్రొమోట్ చేయాలనే ఉద్దేశ్యంతోనే 'ఏ.ఐ.ఆర్.డబ్ల్యూ.ఏ.టి (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రిసెర్చ్, అనలిటిక్స్ అండ్ నాలెడ్జ్ అసిమిలేషన్ ప్లాట్‌ఫాం)" ప్రోగ్రాం చేపట్టారు. ఇప్పటికే "సి.బి.ఎస్.ఇ"లో 9వ తరగతి విద్యార్థులకు ఏ.ఐని ఒక ఎలక్టివ్ సబ్జెక్టుగా ప్రవేశపెట్టి బోధిస్తున్నారు. త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో బైజూస్ ద్వారా బోధనను అందుబాటులోకి తెస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో యునెస్కో భారత విద్యారంగంలో ఏఐ ఆవశ్యకతను నొక్కి చెబుతుంది. అయితే మానవ నైతికవిలువ పతనం కాకుండా చూడాలని కోరింది. అందుచేతనే, నీతి ఆయోగ్ ఈ ఏఐ వినియోగంపై ప్రత్యేక దృష్టిసారించారు.



మరింతగా ఈ ఏఐను అందరికీ అందుబాటులోకి తేవడానికి పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ అవశ్యకత ఉన్నది అని తెలిపింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని బోధనా అభ్యసనా స్థాయిలు మెరుగుపరుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. భారత విద్యారంగంలో అవకాశాలు సృష్టించుకోవడంతోపాటు అనేక అంతరాలను నిర్మూలించుకుని సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి అనితెలిపారు. అయితే ఇప్పటికే అనేక సమస్యలు భారత విద్యారంగాన్ని వెంటాడుతున్నాయి. దేశవ్యాప్తంగా సుమారు ఒకలక్ష ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. లైబ్రరీ, లేబరేటరీ సౌకర్యాలు లేవు. ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు నిధులు కొరత, మౌలిక సదుపాయాలు లేకపోవడంతో నైపుణ్యాలు లేని విద్యార్థులుగా బయటకు వస్తున్నారు. దీంతో అనుకున్న స్థాయిలో విద్యా ప్రమాణాలు కొరత వెంటాడుతూనే ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా బడ్జెట్లో తగిన నిధులు మంజూరు చేయాలి. ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలి. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం భారత దేశ అక్షరాస్యత 74శాతంగా ఉంది. దీనిలో పురుషులు 82శాతం, మహిళలు 82 శాతం అక్షరాస్యత కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. ఇక బడుగు బలహీన వర్గాల నుంచి బాలికలు పాఠశాలలకు రాలేని పరిస్థితి నేటికీ అనేక ప్రాంతాల్లో నెలకొంది. బాల్య వివాహాలు జరుగుతున్నాయి. నిరక్షరాస్యత వెంటాడుతూనే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్యను మెర్జింగ్ పేరుతో గందరగోళం నెలకొంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆంగ్ల భాషకు పెద్దపీట వేస్తూ, మాతృభాష తెలుగుకు తిలోదకాలు ఇచ్చేశారు. 2020 నూతన విద్యా విధానం అనేక రకాలుగా విద్యారంగంలో అలజడి సృష్టిస్తుంది. మేధావులు, విద్యావేత్తలు సూచనలు సలహాలు తీసుకుని పాఠ్యపుస్తకాలు, సిలబస్ కరికులం తయారు చేయాలి. "ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి" అంతరాలను ఏఐ ద్వారా తగ్గించుకోవాలి. సమస్యలు పరిష్కారానికి ఏఐ ఒక చక్కని సాధనంగా ఉపయోగపడుతుంది. నాణ్యత లోపాలు, టీచర్స్ కొరత, సామాజిక అంతరాలు, లింగ వివక్షత వంటి అనేక సమస్యలు సరిచేసుకోవచ్చు అని పలువురు పేర్కొంటున్నారు. ఈ విధంగా భారత విద్యారంగాన్ని ఏఐ ద్వారా బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. ముఖ్యంగా బోధించుటకు ఏఐ ఉపయోగపడుతుంది. ఇప్పటికే బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తయారు చేసి, గత క్లాసులో చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు లెసన్ మాడ్యుల్స్, ప్లాన్‌లు అందిస్తున్నారు. ఇక ఉపాధ్యాయులకు మూల్యాంకన చేయడానికి, గ్రేడింగ్ ఇవ్వడానికి, పేపర్ తయారీకి, మార్క్ షీట్ తయారీకి, పెర్ఫార్మెన్స్ కనిపెట్టుటకు ఏఐ ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యార్థుల కాంప్రెహెన్సివ్ అండ్ పెర్సనల్జెడ్ ఇంటెలిజెన్స్ ట్యుటోరియల్ సిస్టమ్ (ఐటిఎస్) కొనుగొని, వారిని మరింత పటిష్టంగా తయారు చేయడానికి ఏఐ ఉపయోగపడుతుంది. ఈ విధంగా 21వ శతాబ్దంలో ప్రజలకు అవసరమైన అనేక సేవలు అందించుటకు, వివిధ రకాల సమస్యలు పరిష్కారానికి, ఆర్థికాభివృద్ధి సాధించడానికి, విద్యా రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం అన్ని స్థాయిల్లో అవసరం అని, పోటీ ప్రపంచంలో ముందు వరుసలో భారతీయులు నిలబడాలి అంటే, కృత్రిమ మేధా తప్పనిసరి. ఎన్ని మార్పులు చేర్పులు వచ్చినా ప్రత్యక్ష బోధన ద్వారానే సత్ఫలితాలు పొందుతారు. ఆ విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ ప్రతిభను మెరుగుపరచుకుంటూ అనుకున్న లక్ష్యాన్నిచేరాలని భావిద్దాం. ●

# 50 శాతం పూర్తయిన రామ మందిరం: సిఎం యోగి




**లక్నో, అక్టోబరు 7:** కోట్లాది హిందువుల కల రామయ్య పుట్టిన నేల ఆయోధ్యలో రామ మందిర నిర్మాణం. వందల యేళ్ల కల నిజం చేస్తూ, అయోధ్యలో సరయు నది తీరం వద్ద రామ మందిర నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఇదే విషయంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్‌లోని శ్రీ పంచఖండ్ పీఠ్‌లో జరిగిన కార్యక్రమంలో స్పందించారు. అయోధ్యలో నిర్మాణంలో ఉన్న రామమందిరానికి సంబంధించిన 50 శాతానికిపైగా పనులు పూర్తయ్యాయని చెప్పారు. రాజస్థాన్‌లోని శ్రీ పంచఖండ్ పీఠ్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజమైన సిఎం యోగీ అన్ని సామాజిక, మతపరమైన ఉద్యమాలలో "శ్రీ పంచఖండ్ పీఠం" ఎల్లప్పుడూ ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. మహాత్మా రామచంద్ర వీర్ జీ మహారాజ్, స్వామి ఆచార్య ధర్మేంద్ర జీ మహారాజ్ దేశానికి నిస్వార్థంగా కృషి చేశారని, ప్రతి కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి ఈ పీఠం కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ సంక్షేమం కోసం సాధువుల నేతృత్వంలో వివిధ ప్రచారాలను నిర్వహించిందని గుర్తుచేసుకున్నారు. స్వామి సోమేంద్ర శర్మ 'చాదర్పోషి' వేడుకలో, ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, ఆచార్య ధర్మేంద్ర గోరక్షపీఠంతో మూడు తరాల నుంచి మంచి అనుబంధాన్ని కలిగి ఉన్నారని చెప్పారు. భారత దేశం సనాతన ధర్మం మన 'గోమాతల రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది' అని అన్నారు. ఆచార్య జీ 1994లో ఉద్యమం ప్రారంభమైన రామమందిర కలను సాకారం చేయడానికి అంకితభావంతో కృషి చేశారు. ఫలితంగా, ఆచార్య జీ కలలుగన్న రామమందిరానికి సంబంధించిన 50 శాతానికి పైగా పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఆచార్య తన అభిప్రాయాలను నికకచ్చిగా, హేతుబద్ధంగా చెప్పేనవారని సిఎం అన్నారు. దీని వల్ల హిందూ సమాజం అతని పట్ల గౌరవం మరింత పెరిగిందని తెలిపారు. నేడు ఆచార్య జీ భౌతికంగా లేకపోయినా, ఆయన విలువలు, ఆదర్శాలు, సహకారం మనందరిలో సజీవంగా ఉన్నాయని తెలిపారు.

రామాలయం గర్భ గృహ లేదా ఆయన గర్భగుడి నిర్మాణానికి ఈ యేడాది జూన్‌లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శంకుస్థాపన చేశారు. అయోధ్యలో రాముడి ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఆగస్టు 5, 2020న, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రామ మందిర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అప్పటి నుంచి ఆలయ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. డిసెంబర్ 2023 నాటికి ఆలయ నిర్మాణం పూర్తివుతుందని, జనవరి 2024లో జరిగే మకర సంక్రాంతి పండుగ నాటికి రాముడు విగ్రహం గర్భగుడిలో పూజలను అందుకోనున్నది. దాదాపు రూ.1,800 కోట్లు అంచనాలతో రామ మందిర నిర్మానం చేపట్టిన సంగతి విదితమే. భారత ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నవంబర్ 9, 2019న అయోధ్యలో బాబ్రీ మసీదు ఉన్న భూమి శ్రీరాముడికి చెందుతుందని ఏకగ్రీవంగా తీర్పు వెలువరించిన సంగతి విదితమే.

## ఇతర మతాల్లోకి మారిన వారికి ఎస్సీ హోదాపై

# ముగ్గురు సభ్యుల కమిషన్



### మాజీ సిజెఐ జస్టిస్ కెజి బాలకృష్ణన్ నాయకత్వంలో ఏర్పాటు

**న్యూఢిల్లీ, అక్టోబరు7:** క్రైస్తవం, ముస్లిం మతాల్లోకి మారిన దళితులకు ఎస్‌సి హోదా కల్పించే అంశంపై అధ్యయనానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కెజి బాలకృష్ణన్ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ అంశంపై విచారిస్తున్న సుప్రీంకోర్టు..మీ అభిప్రాయం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ కమిషన్‌లో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ రవీందర్‌కుమార్‌జైన్, యుజిసి మాజీ సభ్యురాలు సుష్మాయాదవ్‌ను నియమిస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ కమిషన్ బాధ్యతలు చేపట్టిననాటి నుంచి రెండేళ్లలో నివేదిక సమర్పించాలని గడువు విధించింది. కమిషన్ ఢిల్లీ కేంద్రంగా పని చేయనున్నది. దళితులు ఇతర మతాల్లోకి మారినపుడు కూడా ఎస్‌సిలుగా గుర్తించాలని ఇటీవల పలు డిమాండ్లు వచ్చాయి. ఈ డిమాండ్లను కొందరు వ్యతిరేకిస్తున్నారు. ఇది సంక్లిష్టమైన సామాజిక సమస్యగానేకాక, రాజ్యాంగపరమైన అంశాలతో కూడినదై ఉంది. దీనికున్న ప్రాధాన్యం రీత్యా ఎస్‌సి హోదా విషయంలో కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్ట్ 1952 కింద కచ్చితమైన అధ్యయనం జరగాల్సి ఉంది. దాంతో, ఈ చట్టంలోని సెక్షన్ 3 కింద కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారశాఖ తన నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. అధికరణం 341 కింద రాష్ట్రపతి ఉత్తర్వుల్లో పొందుపరిచిన మతాల్లోకి కాకుండా ఇతర మతాల్లోకి మారినపుడు ఎస్‌సి హోదా కల్పించవచ్చునా..? లేదా..? అనే అంశాన్ని ప్రధానంగా ఈ కమిషన్ పరిశీలిస్తుంది.

దళిత క్రిస్టియన్లు.దళిత ముస్లింలకు ఎస్‌సి హోదా కల్పించే అంశంపై ఈ నెల 11న సుప్రీంకోర్టులో విచారణ జరగనుండగా..కేంద్రం కమిషన్ ఏర్పాటు చేసింది. ఇప్పటివరకూ అమలులో ఉన్న ఉత్తర్వుల ప్రకారం హిందు, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారిని మాత్రమే ఎస్‌సిలుగా గర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ అనే స్వచ్ఛంద సంస్థ..ఇతర మతాల్లోకి మారిన ఎస్‌సిలకు కూడా ఆ హోదా ఇవ్వాలని కోరుతూ 2004లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1994, మృతులు 6

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,06,460

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 1994 కేసులు నమోదయ్యాయి. 6 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,06,460కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,47,344 మంది కోలుకోగా 30,362మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,754కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,23,453కి చేరగా, 79,72,580మంది వరకు కోలుకున్నారు. 1,48,350మంది ప్రాణాలు కోల్పోయారు.



# శివలింగానికి కార్బన్ డేటింగ్ కేసు తీర్పు 11కు వాయిదా

**వారణాసి, అక్టోబరు7:** జ్ఞానవాపి మసీదు కేసులో బయటపడిన శివలింగానికి కార్బన్ డేటింగ్ నిర్వహించాలంటూ హిందూ మహిళలు వేసిన పిటిషన్‌పై తీర్పును వారణాసి కోర్టు ఈ నెల 11కు వాయిదా వేసింది. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు దీనిపై తీర్పు వెల్లడిస్తామని కోర్టు తెలిపింది. కోర్టు ఆదేశాలతో మసీదు ఆవరణలో వీడియో సర్వే జరపగా..అందులో శివలింగం బయటపడిందని హిందూవర్గాలు చెబుతున్నాయి. అయితే, అది శివలింగం కాదని, ఫౌంటెన్ అని ముస్లిం వర్గాలు వాదిస్తున్నాయి. ఈ క్రమంలో శివలింగానికి కార్బన్ డేటింగ్ జరిపించాలని సెప్టెంబర్ 12న ఐదుగురు హిందూ మహిళలు ఒక పిటిషన్ వేశారు. కార్బన్ డేటింగ్ అనేది శాస్త్రీయ ప్రక్రియ. పురావస్తుశాఖ ద్వారా ఈ ప్రక్రియ జరిపిస్తే శివలింగం ఏకాలం నాటిదో తెలుస్తుందని వారు తమ పిటిషన్‌లో సూచించారు. దీనిని జ్ఞానవాపి మసీదు కమిటీ అంజుమన్ ఇంతేజామియా వ్యతిరేకించింది. కాగా, దేవతా విగ్రహాల నిత్య పూజ కు అనుమతించాలన్న దావా విచారణా ర్హ మని ఇప్పటికే కోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# ఒకేరోజు నాలుగు చోట్ల అంతరిక్ష వారోత్సవాలు

### - ఈ సారి పండుగలా జరుగుతున్న కార్యక్రమాలు

### - ఇతర రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధులు హాజరు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 7 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ స్పేస్‌సెంటర్ (షార్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఒక్కరోజే మూడు రాష్ట్రాల్లోని నాలుగు చోట్ల వారోత్సవాలను ప్రారంభించారు. ఏపీలోని గుంటూరులో చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం ఉదయం అంతరిక్ష వారోత్సవాలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో షార్‌లోని ఎస్‌ఓఎస్‌ఇ డిప్యూటీ డైరెక్టర్ రఘురామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమిళనాడులోని వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) కళాశాలలో మొదలైన అంతరిక్ష వారోత్సవాలకు భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. అక్కడ పలువురు అధికారులతో పాటు షార్‌లో వీఏఎల్‌ఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ హామీద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చెన్నైలోని హిందుస్తాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హిట్స్) కళాశాలలో అత్యంత కోలాహలంగా మొదలైన అంతరిక్ష వారోత్సవాలను అక్కడి ప్రముఖులు, పలువురు ప్రజాప్రతినిధులు కూడా హాజరై తిలకించారు. ఇక్కడ షార్ అసోసియేట్ డైరెక్టర్ ఆర్.వెంకటరామన్ పాల్గొని అంతరిక్ష విజయాల గురించి మాట్లాడారు. పుదుచ్చేరిలోని కరైకల్‌లో అక్కడి ఇన్‌ఛార్జ్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించి ప్రసంగించారు. అక్కడి స్పోర్ట్స్ స్టేడియంలో సుందరంగా రూపుదిద్దిన ప్రాంగణాన ఈ ఉత్సవాలు మొదలయ్యాయి. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పుదుచ్చేరి వెళ్లి అంతరిక్ష వారోత్సవాలో పాల్గొనడమే కాకుండా షార్ అభివృద్ధిపై, భవిష్యత్ ప్రయోగాలపై ప్రసంగించారు. మొత్తంమీద ఒకేరోజు నాలుగు చోట్ల అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభించడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో ప్రముఖులను ఆహ్వానించి ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్ష విజ్ఞానం గురించి ఎక్కువమందికి చేరవేసే కార్యక్రమంలో విజయం సాధించారు. తిరుపతి జిల్లా తిరుచానూరులోనూ విడిపై స్కూల్‌లో అంతరిక్ష విజ్ఞానాన్ని తెలియజేసే మొబైల్ వాహనాన్ని శాస్త్రవేత్తలు ప్రారంభించారు. ఈ ఉత్సవాలు ఈ నెల 10 వరకు కొనసాగనున్నాయి.




## మెక్సికోలో దుండగుల కాల్పులు పట్టణ మేయర్ సహా 20మంది మృతి

**మెక్సికో సిటి, అక్టోబరు7:** మెక్సికోలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. అక్కడి శాన్ మిగ్యుల్ టోటోలాపాన్ పట్టణంలోని సిటీహాల్‌లో దుండగులు జరిపిన కాల్పుల్లో 20మంది చనిపోయారు. హత్యకు గురైనవారిలో పట్టణ మేయర్ కొన్రాడో మెండోజా, ఆయన తండ్రి, మాజీ మేయర్ జువాన్ మెండోజా కూడా ఉన్నారు. బుధవారం అధికారులతో మేయర్ సమావేశం నిర్వహిస్తున్న సమయంలో వారిపై కాల్పులు జరిగాయి. చెల్లాచెదురుగా పడిపోయిన మృతదేహాలతో సిటీహాల్ రక్తసిక్తంగా మారింది. తూటాలు తాకి గోడలకు రంధ్రాలు పడ్డాయి.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో

# భారీగా బంగారం పట్టివేత

**శంషాబాద్ అక్టోబర్ 7,ప్రభాత వార్త :** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రెండు వేరు వేరు కేసుల్లో కస్టమ్స్ అధికారులు మూడు కోట్లకు పైగా విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన శుక్రవారం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో చోటు చేసుకుంది. ఈకే-524 విమానంలో దుబాయ్ నుండి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద దొంగచాటుగా తరలిస్తున్న బంగారం ఉన్నట్లు పక్కా సమాచారంతో కస్టమ్స్ అధికారులు వల్ల పన్ని వారిని పట్టుకున్నారు. వారి వద్ద రెండు కిలోల 800గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. 24 బంగారు కడ్డీలను వారి వద్ద లభించింది. ఈ బంగారం విలువ కోటి 47 లక్షల 28 వేల రూపాయలు ఉంటుంది. నింది తులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మరో కేసులో ఈ కే-528 విమానంలో దుబాయ్ నుండి వచ్చిన ప్రయాణికుల వద్ద భారీ ఎత్తున బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరి వద్ద 4,895 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. దీని విలువ రెండు కోట్ల యాభై ఏడు లక్షల 47 రూపాయలు ఉంటుందని తెలిపారు.

# ఐక్యరాజ్యసమితిలోలో చైనా వ్యతిరేక ఓటుకు భారత్ దూరం

**చైనా, అక్టోబరు 7:** భారత్-చైనా సరిహద్దుల్లో నెలకొన్న వివాదాల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య దూరం అంతకంతకూ పెరుగుతూ పోయింది. చివరికి తాజాగా జరిగిన ఓ అంతర్జాతీయ సదస్సులోనూ భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పలకరించుకునేందుకు కూడా ఇష్టపడలేదు. కానీ భారత్ మాత్రం ఐక్యరాజ్య సమితిలో చైనాకు ఓ మేలు చేసింది. చైనాలోని జిన్‌జియాంగ్ ప్రాంతంలో మానవ హక్కుల ఉల్లంఘనపై చైనాకు వ్యతిరేకంగా ఐక్యరాజ్య సమితిలో ఓటు వేసేందుకు భారత దేశంతో పాటు 10 ఇతర దేశాలు నిరాకరించాయి. అలాగని సమర్థించలేదు. దూరంగా ఉండిపోయాయి. 2017 నుంచి జిన్‌జియాంగ్‌లో ఉయ్ ఘర్‌లు, కజఖ్‌లు, ఇతర ముస్లిం మైనారిటీలపై చైనా అణిచివేతపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే చైనా మాత్రం దీన్ని ఉగ్రవాదంపై పోరు పేరుతో కొనసాగిస్తోంది. చైనాలోని ఉయ్ ఘర్ ముస్లింలపై దాడులకు సంబంధించి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం ఓటింగ్ నిర్వహిస్తోంది.

### పశ్చిమ దేశాలకు షాక్

ఇందులో భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ పాల్గొనాల్సి ఉంది. కానీ చివరి నిమిషంలో భారత్ సహా 11 దేశాలు ఈ ఓటింగ్‌కు దూరంగా ఉండాలని సంచలన నిర్ణయం తీసుకున్నాయి. పశ్చిమ దేశాలు చైనాలో ముస్లింలకు వ్యతిరేకంగా జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగంలో తీర్మానం ప్రవేశపెట్టాయి. కెనడా, డెన్మార్క్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్, నార్వే, స్వీడన్, యుకే, యుఎస్‌లతో కూడిన కోర్ గ్రూప్ దీన్ని సమర్పించింది. ఉయ్ ఘర్ ముస్లింలపై మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలపై చర్చకు మద్దతునిచ్చేందుకు దేశాలు ప్రయత్నించగా, కేవలం 17 మంది సభ్యులు మాత్రమే అనుకూలంగా ఓటు వేశారు. చైనా, పాకిస్థాన్, నేపాల్ సహా 19 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు. భారత్, బ్రెజిల్, మెక్సికో, ఉక్రెయిన్‌తో పాటు 11 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. దీంతో ఈ తీర్మానం వీగిపోయింది.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 8న శనివారం సికింద్రాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07439 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు శనివారం రాత్రి 10:35 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 10:00 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07440 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 9న ఆదివారం రాత్రి 8:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 7:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన, పాలకొల్లు, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 8న శనివారం సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయల్దేరే నెంబర్ 07469 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి శనివారం రాత్రి 8:05 గంటలకు బయల్దేరి ఆదివారం ఉదయం 9:00 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుపతి ప్రయాణంలో తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07470 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 11న మంగళవారం రాత్రి 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 8:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో జనగాం, ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్,డోర్నకల్, ఖమ్మం, విజయవాడ, తెనాలిబాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 11న మంగళవారం హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 9:05 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, బుధవారం ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్‌కు ఈనెల 12 బుధవారం బయల్దేరే నెంబర్ 07266 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు మద్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి గురువారం ఉదయం 5:45 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈరైళ్లకు సికింద్రాబాద్, కాచిగూడ, ఉందానగర్, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం(డోన్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 10న సోమవారం సికింద్రాబాద్ నుంచి కటక్ వెళ్లే నెంబర్ 07479 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి రాత్రి 8:25 గంటలకు బయల్దేరి మంగళవారం సాయంత్రం 5:35 సాయంత్రం 6:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో నల్గొండ, మిర్యాల గూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్ల కోట, తుని, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, పలస, బరంపురం, ఖుర్దారోడ్, భువనేశ్వర్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



## రాహుల్ యాత్రకు సంఘీభావం తెలిపిన జర్నలిస్ట్ గౌరీలంకేశ్ కుటుంబసభ్యులు

**బెంగళూరు,అక్టోబరు7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు దివంగత సీనియర్ జర్నలిస్ట్ గౌరీలంకేశ్ కుటుంబసభ్యులు సంఘీభావం తెలిపారు. శుక్రవారం రాహుల్‌తోపాటు గౌరీ తల్లి ఇందిరా లంకేశ్, సోదరి కవితా లంకేశ్ యాత్రలో పాల్గొన్నారు. గౌరీలాంటి ఎందరినో తన యాత్ర ప్రతిబింబిస్తోందని, ప్రజావాణిని అణచడం ఎవరివల్లా కాదని రాహుల్ ఈ సందర్భంగా ట్వీట్ చేశారు. ప్రస్తుతం కర్నాటకలో రాహుల్ యాత్ర కొనసాగుతున్న విషయం తెలిసిందే. శుక్రవారం మాండ్యా జిల్లాలో యాత్ర సందర్భంగా గౌరీ కుటుంబసభ్యులు రాహుల్‌తో కలిసి నడిచారు. 2017 సెప్టెంబర్ 5న దక్షిణ బెంగళూర్‌లోని తన నివాసంలో గౌరీ హత్యకు గురయ్యారు. మోటార్ సైకిల్‌పై వచ్చిన ఆగంతకులు ఆమెపై కాల్పులు జరిపి హత్యగావించారు. ఆమె హత్యపై దేశవ్యాప్తంగా పలు నగరాల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆ సమయంలో కర్నాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గౌరి హత్యపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేసింది. గౌరీ లంకేశ్ సత్యం, ధైర్యం,స్వేచ్ఛ కోసం నిలబడ్డారు.

# పుతిన్ బెదరింపులు జోక్ కాదు! అమెరికాకు మరోసారి అణు ముప్పు: జో బైడెన్

### 1962 క్యూబా మిస్సైల్ సంక్షోభాన్ని గుర్తు చేసిన అమెరికా అధ్యక్షుడు

**వాషింగ్టన్, అక్టోబరు7:** 1962లో క్యూబా మిస్సైల్ సంక్షోభం తర్వాత తమ దేశం ఈస్థాయి అణు అంతిమపోరు (ఆర్మగెడ్డన్) ముప్పు చూడలేదని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన గురువారం మాన్‌హట్టన్‌లో డెమొక్రటిక్ పార్టీ విరాళాల సేకరణ సందర్భంగా ప్రసంగించారు. ఉక్రెయిన్‌ను ఆక్రమించాలనే లక్ష్యంతో పుతిన్ చేస్తున్న అణు బెదిరింపులు ఏమాత్రం హాస్యాస్పదం కాదని బైడెన్ అన్నారు. తమ దేశానికి రష్యా వల్ల ముప్పు ఉన్నదంటూ బైడెన్ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఈ సందర్భంగా ఆయన వాడిన 'ఆర్మగెడ్డన్' అనే పదానికి విస్తృతార్థం ఉంది. 'ఆర్మగెడ్డన్' అంటే ప్రపంచంలో జరిగే చివరి యుద్ధం అని అర్థం. ఈ సందర్భంగా పుతిన్ మరో విషయాన్ని కూడా గుర్తు చేశారు. అది 1962నాటి క్యూబా మిస్సైల్ సంక్షోభం. ఆ రోజుల్లో రష్యాకు మిత్ర దేశమైన క్యూబా అమెరికాకు అత్యంత సమీపంలో ఉన్న విషయం గమనార్హం. ఆ ప్రాంతంలో ఆ సమయంలో అమెరికాను లక్ష్యంగా చేసుకొని అణు క్షిపణులను రష్యా మోహరించింది. అందుకే ఆ తర్వాత అలాంటి మరో ముప్పును రష్యా నుంచి అమెరికాకు పొంచి ఉన్నదని బైడెన్ అన్నారు. ఉక్రెయిన్‌లో ఆక్రమించిన భూభాగాలను కాపాడుకునేందుకు తనకు ఉన్న దారులన్నీ మూసుకుపోతే అణుదాడికీ సిద్ధమని పుతిన్ ఇప్పటికే హెచ్చరించారు. పుతిన్ వ్యాఖ్యలు కేవలం ఎత్తుగడగా ప్రయోగించే స్వల్ప ప్రమాదం కలిగించే అణ్వాయుధాలై ఉంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కానీ, అలాంటి అణుదాడి కూడా చివరికి పూర్తిస్థాయి అణు యుద్ధానికి(మూడో ప్రపంచ యుద్ధం) దారితీసే ప్రమాదమున్నదని బైడెన్ ఆందోళన వ్యక్తం చేశారు. పుతిన్ జోక్ చేయడం లేదు.

# శ్రీకాళహస్తిలో అతిథి గృహానికి విజయవాడ వాసుల విరాళం



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సౌకర్యార్థం భరద్వాజ సదన్‌లో నిర్మించిన, నిర్మిస్తున్న అతిథి గృహాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పిలుపుతో భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం విజయవాడకు చెందిన భక్తులు భారీ విరాళాన్ని అందించారు. విజయవాడకు చెందిన సూరిశెట్టి సరస్వతమ్మ, విన్నకోట స్వతంత్రబాబు, పర్వత వర్ధనమ్మ, కోటేశ్వరరావు పేరిట విరాళాలను అందించారు. తొలిదాతగా వీరు రూ.46లక్షలు విరాళాన్ని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ద్వారా దేవస్థానం అధికారులకు అందించారు. ఈ సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ నూతనంగాభక్తుల సౌకర్యార్థం లోబావి(భరద్వాజసదన్)లో రూ.12కోట్లతో 125 గదులు నిర్మించారు. ఇందులో 101 సింగిల్ గదులు, 24 సూట్ రూంలు నిర్మించినట్లు వివరించారు. ఒక్కొక్క సూట్ గది రూ.15లక్షల చొప్పున ఖరారు చేసిభక్తులకు సదుపాయం కల్పించినట్లు వివరించారు. అలాగే ఒక్కొక్క సింగిల్ గదికి రూ.8లక్షలు ఖరారు చేసినట్లు వివరించారు భక్తులకు సేవలందించుటకు దేవస్థానం అవకాశం కల్పించినట్లు వివరించారు. ఈ మేరకు తాము ధర్మకర్తల మండలి తరఫున వచ్చిన వారికి ఆతిధ్యాన్ని ఇస్తూ వారికి దేవస్థానం సేవలను వివరిస్తున్నట్లు వివరించారు. ప్రతి నెల భక్తుల నుంచి కనీసం రూ.50లక్షలు విరాళాలు వస్తున్నాయని తెలిపారు. విరాళాలు అందించే దాతల కుటుంబాలకు వారి తరఫున వచ్చే వారికి ఏడాదిలో 30రోజుల పాటు ఉచిత బస సదుపాయం కల్పిస్తామని వివరించారు. దేవస్థానం అతిథి గృహాల్లో దాతలకు భాగస్వామ్యం కల్పించి దేవదేవుని సేవలో తరించే విధంగా దాతలకు అవకాశం కల్పిస్తున్నట్లు చైర్మెన్ శ్రీనివాసులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం దేవస్థానానికి రోజుకు పాతిక వేలమందికి పైగా వస్తున్నారు. వారికి బస సదుపాయం కల్పించుటకు కైలాసగిరి పర్వత పంక్తుల్లో అవకాశం కల్పిస్తున్నారు. ఇక్కడ ప్రభుత్వం 125గదుల కైలాససదన్‌ను నిర్మించారు. ఈ సముదాయంలో ఒక బ్లాక్‌లోని 4గదులకు విజయవాడకు చెందిన దాతలు విరాళం ఇవ్వటానికి భారీ విరాళం 46లక్షలు అందించుటకు నిర్ణయించారన్నారు. విజయవాడకు చెందిన సూరిశెట్టి సరస్వతమ్మ స్పందించి తొలిదాతగా ముందుకు వచ్చారని వివరించారు. వారి కుటుంబసభ్యులు నలుగురి పేరిట అతిథి గృహంలోని రెండు సూటు గదులకు విన్నకోట స్వతంత్రబాబు పేరిట, రెండు సింగిల్ గదులు పర్వత వర్ధనమ్మ మరియు కోటేశ్వరరావు పేరిట గదులను విరాళంగా రూ.46లక్షలు చెల్లించి తొలిదాతగా భాగస్వామ్యమై ధాతృత్వం చాటుకున్నారని శ్రీనివాసులు వివరించారు.



## ప్రభుత్వం చెప్పేదానికి - వాస్తవ పరిస్థితులకు ఎంతో తేడా

# అన్నమయ్య ప్రాజెక్టును పరిశీలించిన హైకోర్టు న్యాయవాది గోపాల్


**రాజంపేట అర్బన్, అక్టోబరు 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టుపై రాష్ట్ర హైకోర్టుకు సమర్పించిన ప్రమాణ పత్రానికి క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు పొంతన లేదని హైకోర్టు న్యాయవాది గోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు హైకోర్టులో అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ తెగిపోవటానికి కారణాలు దానివల్ల చెయ్యేరు నది పరివాహక ప్రాంతాల ప్రజలకు కలిగిన నష్టాలపై హైకోర్టులో పిల్ దాఖలు చేయడంతో వాస్తవ పరిస్థితులు తెలుసుకొనేందుకు న్యాయవాది గోపాల్ వచ్చారు. అన్నమయ్య డ్యాంను పరిశీలించారు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి దెబ్బతిన్న పులపత్తూరు, మందపల్లె తదితర గ్రామాలను బిజెపి నేతలతో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామాల్లో బాధితులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం ఏమి చేసింది తెలుసుకొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైకోర్టుకు ప్రభుత్వం సమర్పించిన తమ నివేదికకు వాస్తవ పరిస్థితికి భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. వరద బాధితుల సమస్యలు చూస్తుంటే హృదయం కలచివేస్తుందని పేర్కొన్నారు. రైతులకు జరిగిన నష్టం పూడ్చలేనిదన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బాధితులకు న్యాయం చేసేవరకు హైకోర్టులో పోరాటం చేస్తామన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయేందుకు కారకులైన వారిపై శిక్ష పడేంతవరకు, రైతులకు న్యాయం జరిగేవరకు శక్తివంచన లేకుండా హైకోర్టులో పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు, మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు పోతుగుంట నాగేశ్వరరావు, బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టుపోగుల ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి సురేష్‌రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 'మహారాజ' వైద్యశాల పేరు మార్పు!

# అశోక్‌పై మరో బాణం

**విజయనగరం (ప్రభాత వార్త) :** పేరు మార్పు జిల్లాకు పాకింది. రాష్ట్ర ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఉన్న ఎన్టీఆర్ పేరును వైఎస్ఆర్‌గా మార్పు చేసిన విషయం ఇంకా మరవకముందే జిల్లాలో మహారాజా ప్రభుత్వ జిల్లా కేంద్ర వైద్యశాల పేరును ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా మార్పు చేశారు. ప్రస్తుతం వైద్యశాల పేరుమార్పు చర్చనీయాంశంగా మారింది. అన్ని వర్గాల ప్రజల్లో పేరుమార్పు వ్యవహారం కలకలం రేపుతోంది. ప్రభుత్వం తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పేరు మార్పు వెనుక రాజకీయాలపై ఆసక్తికర చర్చలు జరుగుతున్నాయి. మహారాజుల కీర్తి ప్రతిష్టలపై ప్రభుత్వం దేగకన్ను వేసినట్లు కనిపిస్తోంది. ఇందులో భాగంగానే జిల్లా కేంద్ర వైద్యశాలకు ముందు ఉన్నటువంటి మహారాజా పేరును తొలగించారు. ఇప్పుడు ఇదే చర్చనీయాంశంగా మారింది. ఎరు మార్పు వెనుక ప్రభుత్వం వ్యూహాత్మకంగానే వ్యవహరించింది. ఎవరూ ఊహించనివిధంగా ముందే నిర్ణయించుకున్నదని ప్రకారం జిల్లా కేంద్ర వైద్యశాల పేరు మార్పు కోసం అధికారులు వ్యూహాత్మకంగా స్పందించారు. ఇందులో భాగంగానే తొలుత జిల్లా కేంద్ర వైద్యశాలను, ఘోషాసుపత్రిని ప్రభుత్వ వైద్యకళాశాల పరిధిలోకి తెచ్చేలా పావులు కదిపారు. వైద్యవిధాన పరిషత్ పరిధిలో ఉండే ఈ రెండు వైద్యశాలలను జిల్లాకు మంజూరైన ప్రభుత్వ వైద్యకళాశాల పరిధిలోకి తెచ్చారు. ఈమేరకు ఆయా వైద్యశాలల పర్యవేక్షకులు ప్రత్యేకంగా లేఖలను ప్రభుత్వ వైద్యకళాశాల ప్రధానాచార్యులకు అందజేశారు. ఇంతవరకు అంతా బాగానే ఉంది. ఇదేదో పాలనాపరమైన వ్యవహారమని అందరూ భావించారు. ప్రభుత్వ వైద్య కళాశాల పరిధిలోకి ఈ రెండు వైద్యశాలలను తీసుకురావడం సర్వసాధారణమైన అంశంగా అనుకున్నారు. కానీ ఈ చర్య వెనుక అసలు ఉద్దేశ్యం ఇదిగో ఇలా బయటపడింది. పేరు మార్పులో భాగంగా ఈ తంతు జరిగిందన్న విషయం ఇప్పుడు బోధపడింది. ప్రభుత్వ వైద్య కళాశాల పరిధిలోకి రెండు వైద్యశాలలు వెళ్లడంతో పేరు మార్పునకు మార్గం సుగమమైంది. నిజానికి పేరు మార్చకుండానే ప్రభుత్వ వైద్యకళాశాల పరిధిలోకి రెండు వైద్యశాలలు వెళ్లవచ్చు. కానీ ఏదో రకంగా పేరు మార్చాలన్న నిర్ణయంలో ప్రభుత్వం ఉండడంతో ప్రభుత్వ వైద్యకళాశాలలో రెండు వైద్యశాలలు విలీనం కావడంతో ఇదే అదనుగా మహారాజా అన్న పదం తొలగించారు. ఆ స్థానంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా మార్చారు. ఎరు మార్పు వెనుక సూత్రధారులు, పాత్రధారులు ఎవరో వేరే ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఎన్టీఆర్ పేరును ఆరోగ్యవిశ్వవిద్యాలయానికి తొలగించిన కొద్ది కాలానికే ప్రభుత్వం దృష్టి జిల్లాపై పడింది. జిల్లాలో దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్థల దాతలు విజయనగరం సంస్థానాధీశులే. దరిమిల మహారాజా పేరు లేకుండా చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు కనిపిస్తోంది. విజయనగరం సంస్థానాధీశులు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. ఈ ఒక్క కారణంతోనే పేరు మార్పునకు పథకరచన జరిగినట్లు కనిపిస్తోంది. తరువాత మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల, మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలు ఉన్నాయి. త్వరలో వీటి పేరు కూడా మారిపోయే అవకాశాలు లేకపోలేదు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా మహారాజా పేరున ఏమీ ఉండకూడదన్నది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. పేరు మార్పుపై అంతటా నిరసన వ్యక్తమవుతోంది. పేరు మార్పు పైత్యం ప్రభుత్వానికి తగదన్న వాదన బలంగా వినవస్తోంది. నిజానికి విజయనగరానికి మహారాజులకు విడదీయరాని అనుబంధం ఉంది. విజయనగరం సంస్థానాధీశులుగా విద్య, సంస్కృతిక, కళ వైభవాన్ని మహారాజులు చాటిచెప్పారు. అంతేకాదు రాచరిక వ్యవస్థ అంతమైన తరువాత విజయనగరం మహారాజులు స్వచ్ఛందంగా తమ భూములను, స్థలాలను ప్రభుత్వానికి దారాదత్తం చేశారు. ఇందులో




భాగంగా పలు ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలను ఇచ్చారు. ప్రాచీనమైన మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల, మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలను నాటి విజయనగరం మహారాజులే ఏర్పాటు చేశారు. జిల్లా ఏర్పడిన తరువాత కేంద్ర వైద్యశాలకు మహారాజులే స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు. ఈ కారణంగానే జిల్లా కేంద్ర వైద్యశాలకు మహారాజా అన్న పేరును పెట్టారు. మరోవైపు ఘోషాసుపత్రిని విజయనగరం రాజులే ప్రారంభించి కొనసాగించారు. ఈ పరిస్థితుల్లో వారిని కాదని పేర్లు తొలగించడాన్ని సహజంగానే విజయనగరం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్ గజపతిరాజు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తరువాత నెంబర్-2గా అశోక్ గజపతిరాజు గుర్తింపు పొందారు. అశోక్ గజపతిరాజును టార్గెట్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం వరుస క్రమంలో బాణాలు వేస్తూ వస్తోంది. తొలుత మహారాజులకు చెందిన మాన్సాస్ ట్రస్టుపై తొలిబాణం వేశారు. అనువంశిక చైర్మన్ పదవి నుంచి అశోక్‌ను తప్పించారు. అంతే కాదు.. సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త పదవి నుంచి కూడా ప్రభుత్వం తొలగించింది. దీనిపై అశోక్ న్యాయపోరాటం చేశారు. న్యాయస్థానం తీర్పుతో ప్రభుత్వం వెనక్కి తగ్గక తప్పలేదు. దరిమిల రెండో బాణాన్ని సిద్ధం చేశారు. ఇందులో భాగంగానే జిల్లాలో మహారాజుల పేరున ఉన్న అన్ని పేర్లను తొలగించేందుకు రంగం సిద్ధమైనట్లు కనిపిస్తోంది.

# తెలుగు తల్లికి క్షమాపణ చెప్పి కెసిఆర్ ఎపిలో అడుగు పెట్టాలి

### - రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్సీ శ్వేతపత్రం విడుదల చేయాలి
### - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో:** నాడు పదవుల కోసం తెలుగు తల్లిని అవమాన పరిచిన కెసిఆర్ నేడు తెలుగు తల్లికి క్షమాపణ చెప్పి ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో మద్యం కుంభకోణంలో కెసిఆర్ కుటుంబీకుల ప్రమేయం బయట పడటంతో ఆ కేసు నుంచి దృష్టి మళ్లించేందుకు కెసిఆర్ జాతీయ పార్టీగా టిఆర్ఎస్‌ను ప్రకటించి తాను జాతీయ పార్టీగా ప్రకటించాను కాబట్టే తమ కుటుంబీకులపై కేసులు పెట్టారని కప్పిపుచ్చుకునే ప్రయత్నాననికి కెసిఆర్ ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. అదే విధంగా ఓట్లు, సీట్లు, పదవుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను విభజనకు కారకుడైన కెసిఆర్ నేడు ఏ మొహం పెట్టుకుని ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారని ఆయన ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలా ద్రోహం చేసిన కెసిఆర్ ఎపిలో ఎలా అడుగు పెడతారని నాడు తెలుగు తల్లికి అవమానం చేసిన కెసిఆర్ తెలుగు తల్లికి క్షమాపణ చెప్పి ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టానలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా ఎందరో మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేశారని, వారి కుటుంబాలకు కెసిఆర్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ తల్లిగా అభివర్ణించిన కెసిఆర్, నేడు తెలంగాణ తల్లిని కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, యూపి, ఆంధ్రప్రదేశ్‌కు ఎలా తీసుకొస్తారో చెప్పాలని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో కెఎ పాల్ పార్టీకి కెసిఆర్ పార్టీకి పెద్ద తేడా లేదని ఆయన ఎద్దేవా చేశారు. దేశాన్ని ఏకం చేస్తానని చెబుతున్న కెసిఆర్ ఆంధ్ర ప్రదేశ్‌లో నీటి ప్రాజెక్టులపై తన వైఖరి స్పష్టం చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌తో ఉన్న వివాదాలనే కెసిఆర్ పరిష్కరించ లేక పోతున్నారని, జాతీయ స్థాయిలో మిగిలిన పార్టీలను ఎలా మెప్పిస్తారని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితుల గణాంకాలకు భారత ప్రభుత్వ గణాంకాలకు పొంతన లేదని 12 నెలల్లో చేయాల్సిన అప్పులను ఆరు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పే వాటికి ఆచరణలో చేసే వాటికి పొంతన లేదని జీతాలు రాక ఉద్యోగులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై వైసీపీ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ తాగునీటి ప్రజెక్టుల విషయంలో కేసీఆర్ పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి చిరంజీవిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర మీడియా ప్రతినిధి వెంకటేశ్వర రెడ్డి, బిజెపి నేతలు లలిత్‌కుమార్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహితపై పెట్రోల్ పోసి తగలబెట్టిన యువకుడు

**శంషాబాద్ అక్టోబర్7,ప్రభాతవార్త :** వివాహిత యువతిని వేధిస్తూ తనతో వివాహానికి అంగీకరించపోవడంతో ఆమెపై పెట్రోల్ పోసి తగలబెట్టి తాను పెట్రోల్ పోసుకున్న సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. బాధిత యువతి భర్త బంటారం మహేష్ గౌడ్ పోలీసులకు చేసిన ఫిర్యాదులు తెలిపిన వివరాల ప్రకారం ...కిషన్ గూడకు చెందిన మహేష్‌తో గండిగూడ గ్రామానికి చెందిన సంధ్యతో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఓ కూతురు, కూమారుడు ఉన్నారు. దాదాపు మూడు సంవత్సరాలు క్రితం భార్యభర్తలు గొడవపడి విడిపోయారు. దీనితో మహేష్ గౌడ్ కిషన్ గూడలో నివాసం ఉంటున్నాడు. అతని భార్య పుట్టింటికి వెళ్లి కూలి పని చేసుకుని జీవిస్తున్నది. ఆమె ఇంటి పక్కన అద్దెకు ఉంటున్న మహమ్మద్ అల్తాఫ్ సంధ్యకు ఫోన్ చేసి తనతో ఉండాలని నేను నిన్ను వివాహం చేసుకుంటానని వేధించసాగాడు. అందుకు ఆమె వ్యతిరేకించడంతో నిన్ను కత్తితో చంపేస్తాను ఆసిడ్ పోస్తాను లేదా పెట్రోల్ పోసి చంపేస్తాను అని పలుసార్లు బెదిరించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. శుక్రవారం మధ్యాహ్నం దాదాపు రెండు గంటల సమయంలో తనకు ఫోన్ చేసి తుండుపల్లిలోని వైన్స్ వద్దకు రావాలని అక్కడ మీతో మాట్లాడాల్సి ఉన్నదని పిలిపించాడు. మహేష్ గౌడ్ వైన్స్ వద్దకు రాగా అప్పటికే అల్తాఫ్ మహేష్ గౌడ్ ఇంటికి వెళ్లాడు. ఒంటరిగా ఉన్న సంధ్యపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అదే క్రమంలో తనపై కూడా పెట్రోల్ జల్లుకున్నాడు. తీవ్రంగా గాయపడిన సంధ్యను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జగ్గయ్యపేట అన్నక్యాంటీన్‌లో భోజనాలు వడ్డిస్తున్న మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

# రోజువారీ కూలీలు, నిరు పేదల క్షుద్బాధ తీరుస్తున్న అన్న క్యాంటిన్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి నిరుపేదలు, కూలీలు, కార్మికులకు మేలుచేసే దృష్టికొరవడిందని, ప్రభుత్వం మారిన తర్వాత పేదలకు పట్టెడన్నం పెట్టే బృహత్తర అన్నక్యాంటీన్‌ను రద్దుచేసి అన్యాయానికి ఒడికట్టిందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. జగ్గయ్యపేట పట్టణంలోని సీతారామపురంలోగల పాత అన్నక్యాంటీన్ సమీపంలోని ఈసంవత్సరం జూలై 4వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నక్యాంటీన్‌ను ప్రారంభించిన నాయకులు శుక్రవారం 83వ రోజు అన్నక్యాంటీన్‌కు విచ్చేసి పేదలకు భోజనాలు వడ్డించారు. ఈసందర్భంగా రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ పేదలకు పట్టెడు అన్నం పెట్టాలన్న సదుద్ధేశ్యంతో నాడు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటుచేసిందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావటంతోనే నిర్ధాక్షిణ్యంగా పేదల నోటికాడి అన్నాన్ని తొలగించిందన్నారు. కనీసం పేరు మార్చి అయినా ఈపథకాన్ని కొనసాగించాలని టిడిపి కోరినా ఈప్రభుత్వం స్పందించలేదని నిందించారు. కాగా శుక్రవారం మద్దుకూరి శ్వేత చౌదరి (యుఎస్ఏ) పుట్టినరోజు సందర్భంగా ఆమె తలిదండ్రులు మద్దుకూరి శ్రీనివాసచౌదరి-శ్రీలత, మాజీ మార్కెటింగ్ యార్డు ఉపాధ్యక్షులు సయ్యద్ గఫూర్ తరపున ఆయన కుమారులు సయ్యద్‌అలీ, సయ్యద్ జమీల్ వితరణ అందించి భోజనాలను ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. భారతీయ జనతాపార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కమిటి కార్యవర్గ సభ్యునిగా వ్యవహరిస్తున్న జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన అన్నెపాగ కిషోర్ శుక్రవారం బిజెపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ కిషోర్‌ను పార్టీ కండువాతో సాదరంగా ఆహ్వానించారు.

# అనకాపల్లి జిల్లా సమీక్షా మండలి మొదటి సమావేశంలో పాల్గొన్న బూడి ముత్యాలనాయుడు

**అనకాపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త** అనకాపల్లి జిల్లా సమీక్షా మండలి మొదటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఇన్‌చార్జి మంత్రి పీడిక రాజన్న దొర, మంత్రి గుడివాడ అమర్నాధ్, విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా చైర్‌పర్సన్ జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైతు భరోసా కేంద్రాలు త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. పంట అందుబాటులోకి వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలి, రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యాచరణ చేయాలని అన్నారు. జిల్లా వైద్యాధికారులు విధిగా ప్రాధమిక వైద్య కేంద్రాల పనితీరు మెరుగవుతుంది. జిల్లా వైద్యాధికారులు విధిగా ప్రాధమిక వైద్యకేంద్రాలను దర్శించాలి, తద్వారా ఆరోగ్య కేంద్రాల పనితీరు మెరుగవుతుంది. జిల్లాలోని జలాశయాలు నీటిమట్టం పెరిగాయి. ప్రజలను అధికారులు అప్రమత్తం చేసి ఎటువంటి ఇబ్బందులు అప్రమత్తం చేసి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం దివ్యాంగులకు సంబంధించిన సదరన్ క్యాంపులను రెండు మండలాలకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు తగు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కోరారు.

# కనిగిరిలో శాప్ చైర్మన్ సిద్దార్ధరెడ్డి పర్యటన

**కనిగిరి, అక్టోబరు 7, ప్రభాతవార్త** ఆస్ట్రేలియా వైఎస్సార్‌సీపీ కోఆర్డినేటర్ చింతలచెరువు సత్య నారాయణరెడ్డి దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్ధరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి తాను నిరంతరం సేవ చేయాలనే ఆలోచనతో ఉన్న వ్యక్తిని అన్నారు. అదే విధంగా రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్ధరెడ్డి రాష్ట్ర యూత్‌కు ఒక ఐకాన్ల పని చేసే వ్యక్తిని వారు రాష్ట్ర యువజన విభాగం నాయకుడిగా అనేక సేవలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్నారని రాయలసీమలో బలమైన నేతగా ఆయన సేవలో అందిస్తున్నారని అన్నారు. అదే విధంగా 2024 సంవత్సరంలో తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయానలి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా కోఆర్డినేటర్ చింతల చెరువు సూర్యనారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డికార్పోరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారాయణరెడ్డి, కనిగిరి శాసన సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్, కనిగిరి ఏఎంసీ చైర్మన్ సరితా రెడ్డి, కనిగిరి జడ్పీటీసీ కస్తూరిరెడ్డి, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు గోపాల్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల ప్రజలకు అండగా ఉంటాం

## కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో :** జిల్లాలో వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. నీరు నిలిచిన కాలనీలు, గ్రామాల్లో ప్రజలకు ప్రత్యామ్నాయ వసతి, రేషన్ పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజల జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నెంబర్లు కలెక్టర్ కార్యాలయం లాండ్ లైన్ 08554-220009, మొబైల్ నెంబర్ 8500292992, అనంతపురం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం మొబైల్ నెంబర్ 9394188818, కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం మొబైల్ నెంబర్ 9493188228, గుంతకల్లు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంమొబైల్ నెంబర్ 9390977721లకు ఫోన్ చేయాలని సూచించారు.





# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జీవీఎంసికి 4వ ర్యాంకు పట్ల సీఎం జగన్ అభినందనలు

## వచ్చే యేడాది మొదటి స్థానం దక్కించుకోవాలని ఆకాంక్ష

**విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షణ్-22లో జీవీఎంసీకి నాల్గో ర్యాంకు లభించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులకు, పాలకవర్గం సభ్యులకు అభినందించారు. శుక్రవారం రాష్ట్ర మునిసిపల్ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంఎయూడీ ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, సీడిఎంఎ ప్రవీణ్‌కుమార్, ఎపీయూఎఫ్‌డిసి ఎండీ లక్ష్మీశ, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీదర్, కట్టమూరి సతీష్, అదనపు కమిషనర్ డాక్టర్ సన్యాసిరావు, సీఎంహెచ్ఓ డాక్టర్ శాస్త్రి బృందం ముఖ్యమంత్రిని కలిసి జీవీఎంసీకి లభించిన అవార్డును చూపించారు. జీవీఎంసీ స్వచ్ఛ సర్వేక్షణ్, పారిశుధ్య నిర్వహణ, ప్లాస్టిక్ నియంత్రణకు చేస్తున్న కృషికి సీఎం జగన్మోహన్‌రెడ్డి అభినందించారని జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు వివరించారు. ఇదే స్ఫూర్తితో అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, అన్ని రకాల స్వచ్ఛంద సంస్థలు, విశాఖ ప్రజలు కలిసి పనిచేస్తే.. వచ్చే సంవత్సరం మొదటి స్థానం దక్కించుకోగలుగుతామని సీఎం జగన్ ఆక్షాంక్షించినట్టు కమిషనర్ రాజాబాబు పేర్కొన్నారు.

# రాళ్లగుట్టలో పరిశ్రమల పంటలు ఓర్వకల్లు పారిశ్రామిక పార్కుకు నీటివసతి పనులకు శంకుస్థాపన

**కర్నూలు, అక్టోబర్, 06, ప్రభాతవార్త :** ఓర్వకల్లులో ఏర్పాటు చేస్తున్న మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శ్రీశైలం డ్యాం ముచ్చుమర్రి నుండి దాదాపు 57 కిలోమీటర్లు పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా తీసుకుని వచ్చే కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ ఆదేశాల మేరకు హైదరాబాద్ – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సహకారంతో సాధించడం జరిగింది. ఈ పారిశ్రామిక వాడలో కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక సంస్థ కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి స్థలం రిజర్వులో పెట్టడం జరిగింది. ఈ ప్రభుత్వం వ్యాపార , పారిశ్రామిక వర్గాలకు అనుకూలమైన ప్రభుత్వం వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తూ వరుసగా మూడవ సంవత్సరము ఈజ్ ఆఫ్ బిజినెస్ లో మొదటి స్థానంలో నిలవడం జరిగింది. దేశ ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఈ సంవత్సరము నాలుగో స్థానం పొంది ఉంది. గత సంవత్సరము ఏడవ స్థానంలో ఉండగా ఈ సంవత్సరం నాలుగో స్థానానికి వచ్చింది. ఈ పరిశ్రమ హబ్ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు .ఈ ప్రాంత అభివృద్ధికి తమ భూములు ఇచ్చిన రైతు సోదరుల కుటుంబాలను ఆదుకోవటానికి గాను వారికి ఇక్కడే ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఈ కారిడారుకు భూములు ఇచ్చిన రైతుల సమస్యలన్నీ తీరుస్తామని వారికి రావలసిన అన్ని రకాల సహాయం వారికి అందించడం జరుగుతుందని తెలిపారు .ఈ పారిశ్రామిక వాడ రావడానికి కృషి చేసిన ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలిపారు .ఈ పారిశ్రామిక హబ్ ఫలాలు పొందడానికి ఆత్రుతగా ఎదురు చూస్తున్నామని కలెక్టర్ తెలిపారు. భరత్ గుప్తా మాట్లాడుతూ ఈ ప్రాంతం జాతీయ రహదారి కి ఆనుకొని ఉండటం వల్ల చాలా మంచి జరుగుతుంది . ఈ నీటి సరఫరా చేసే ప్రాజెక్టును అతి త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు . ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విభాగంలో భారతదేశం లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని పారిశ్రామిక అభివృద్ధి త్వరగా జరుగుతుందని చెప్పారు. కర్నూలు జిల్లా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ఏ పరిశ్రమ ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే నీటి వసతులు ఉంటేనే అది సాధ్యమవుతుంది ఈ ప్రాంతానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకొని రావడము చాలా మంచి పరిణామం దీనివల్ల పారిశ్రామిక అభివృద్ధి బాగా జరుగుతుందని అన్నారు .ఈ మధ్యనే రాంకో సిమెంట్ ప్రారంభోత్సవం జరిగిందని ఈ విధంగా పారిశ్రామిక అభివృద్ధి చేస్తూ ఉన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని , భారతదేశంలో మొత్తం 11 పారిశ్రామిక కారిడార్లు అనుమతించగా అందులో మూడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించడం జరిగిందని తెలిపారు . నిశ్శబ్దంగా పారిశ్రామిక విప్లవం తీసుకొని వస్తున్నారని ,ఈ పారిశ్రామిక అభివృద్ధికి ఐదువేల కోట్లు కేటాయించడం జరిగిందని మరియు ఈ కాంట్రాక్టు పనుల నిమిత్తం 500 కోట్ల రూపాయలు బ్యాంకులో ఉంచడం జరిగిందని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి గారు మాట్లాడుతూ ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా నీటి సౌకర్యము ఉండాలి ఆ నీటి సౌకర్యాన్ని ఇప్పుడు ఈ ఇండస్ట్రియల్ హబ్ కి అందించడం జరుగుతోంది దీనివల్ల ఈ పారిశ్రామిక హబ్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దీని వెనక ఆర్థిక మంత్రి బుగ్గన కృషి ఎంతో ఉందని ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఇండస్ట్రియల్ హబ్ కు 288 కోట్ల రూపాయలతో మొదటి విడతగా ఖర్చు చేసి నీటిని అందించే ప్రయత్నం చాలా శుభ పరిణామం . హైదరాబాద్ – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడానికి రెండు వేల ఎకరాలు రైతుల నుంచి సేకరించడం జరిగింది.



క్లీన్ స్టేట్ క్యాపిటల్ అవార్డు గెల్చుకున్న విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులను అభినందిస్తున్న సీఎం జగన్

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో-2022లోరాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ అవార్డుల పంట

- మొత్తం 11 అవార్డులు సాధించిన ఎపి

- విశాఖ,విజయవాడ,తిరుపతి,శ్రీకాకుళం ఆయా కేటగిరిల్లో కార్పోరేషన్లుకు అవార్డులు

అవార్డులు సాధించిన నగరాల,పట్టణాల మేయర్లు, చైర్మన్లులను స్వయంగా అభినందించిన సీఎం జగన్

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ అమృత్ మహోత్సవాల కింద కేంద్ర ప్రభుత్వ గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ-2022 అవార్డుల్లో 11 ఆంధ్రప్రదేశ్‌కు దక్కాయి.ఆయా విభాగాల్లో ఈ అవార్డులను సాధించిన కార్పోరేషన్లు,, పట్టణాల మేయర్లు, చైర్మన్లు ఈ సందర భంగా అవార్డులతో సీఎం జగన్ కలుసుకున్నారు.వారిని సీఎం జగన్ స్వయంగా అభినందించారు. గార్బేజ్ ఫ్రీ సిటీస్ అవార్డు కేటగిరిలో 5 స్టార్ రేటింగ్ అవార్డుతో పాటుగా సఫాయి మిత్ర సురక్షిత షెహర్ కేటగిరిలో అవార్డు గెల్చుకున్న తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ ఆర్.శిరీష,తిరుపతి ఎంఎల్ఏ భూమన కరుణాకర్‌రెడ్డి,నగర కమీషనర్ అనుపమ అంజిలిని సీఎం జగన్ అభినందించారు.గార్బేజ్ ఫ్రీ సిటీస్ అవార్డు కేటగిరిలో 5 స్టార్ రేటింగ్ అవార్డుతో పాటుగా బిగ్ క్లీన్ సిటి కేటగిరిలో అవార్డు గెల్చుకున్న విశాఖ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, సతీష్‌లను,కమీషనర్ రాజబాబు, అడిషనల్ కమీషనర్ డాక్టర్ విశ్వనాధ సన్యాసిరావు,జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసరు డాక్టర్ శాస్త్రీలను సీఎం జగన్ అభినందించారు.క్లీన్ స్టేట్ క్యాపిటల్ కేటగిరిలో అవార్డు గెల్చుకున్న విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమీషనర్ డాక్టర్ విశ్వనాధ సన్యాసిరావు,.జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాస్త్రీలను సీఎం జగన్ అభినందించారు.ఇన్నోవేషన్ అండ్ ప్రాక్టీస్ కేటగిరిలో అవార్డులు గెలుచుకున్న పులివెందుల మున్సిపాలిటీ చైర్మన్ వి.వరప్రసాద్,వైఎస్ చైర్మన్లు వైఎస్ మనోహర్‌రెడ్డి, హాఫీజుల్లా, కమీషనర్ వివి నరసింహారెడ్డిలను సీఎం జగన్ అభినందించారు.సిటిజన్ బ్యాక్ కేటగిరి అవార్డును గెలుచుకున్న పుంగనూరు మున్సిపాలిటీ చైర్మన్ అలీమ్‌భాషా,కమీషనర్ నరసింహ ప్రసాద్‌లను సీఎం జగన్ అభినందించారు.ఇండియన్ స్వచ్ఛతా లీగ్ కేటగిరిలో స్పెషల్ మెన్షన్ అవార్డును సాధించిన పాదిలి మున్సిపల్ కమీషనర్ డేనియల్ జోసఫ్‌ను,మేనేజర్ ఎస్వీ శ్రీకాంత్‌రెడ్డిని సీఎం జగన్ అభినందించారు.ఇండియన్ స్వచ్ఛతా లీగ్ కేటగిరిలో స్పెషల్ మెన్షన్ అవార్డును సాధించిన శ్రీకాకుళం కార్పోరేషన్ కమీషనర్ చల్లా ఓబులేషును,మెడికల్ అండ్ హెల్త్ అధికారి జి.వెంకటరావును సీఎం జగన్ అభినందించారు.ఇన్నోవేషన్ బెస్ట్ కేటగిరి అవార్డును గెలుచుకున్న సాలూరు మున్సిపాలిటీ చైర్మన్ పువ్వుల ఈశ్వరమ్మ, కమీషనర్ హనుమంతు శంకరరావులను సీఎం జగన్ అభినందించారు. పురపాలక,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్,ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## రాష్ట ఆదాయం గాడిన పడిందన్న సిఎం జగన్ వ్యాఖ్యలపై చంద్రబాబు ఆగ్రహం

**మంగళగిరి, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆదాయం గాడిన పడిందన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ఆదాయం బాగుంటే ప్రభుత్వ వైఫల్యాలు...సామాన్యుడి జీవితాలను ఎందుకు ఛిద్రం చేస్తున్నాయని ప్రశ్నించారు.రాష్ట్రంలో పాలనా దుస్థితికి పలు ఘటనలే ఉదాహరణలు అని తెలిపారు.ప్రజలను బాధిస్తున్న పన్నులు ఎటుపోతున్నాయని నిలదీశారు.లక్షల కోట్ల అప్పులు ఏమవుతున్నాయని ధ్వజమెత్తారు.కాకినాడ జిల్లా జె.తిమ్మాపురంలో ఆస్పత్రికి వెళుతున్న పసిబిడ్డ గుంతలరోడ్డులో ప్రాణాలు కోల్పోయిన ఘటనను చంద్రబాబు ప్రస్తావించారు.ప్రభుత్వ కాంట్రాక్ట్ బిల్లులు మంజూరు కాక..క్యాన్సర్ బాధితుడైన తండ్రి వైద్యానికి డబ్బుల్లేక వేదన పడుతున్న లేపాక్షి మండలం వెంకటశివప్ప ఘటనను వివరించారు.రాష్ట్ర ఆదాయం గాడిన పడిందన్న సీఎం సమీక్ష వార్తను వారం రోజులు అయినా రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ పడని అంశాన్ని పోల్చుతూ చంద్రబాబు ట్విట్‌చేశారు. ప్రభుత్వం..ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.



మీడియా పాయింట్లో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

## ఉత్సవాలు విజయవంతం - మంత్రి హర్షం దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తజనం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 7, ప్రభాతువార్త" :** దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయ వంతంగా ముగియడం పట్ల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ హర్షం వెలిబుచ్చారు. శుక్రవారం ఆలయాన్ని సందర్శించిన ఆయన దుర్గమ్మ దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ ఉత్సవాలు విజయవంతంగా ముగియడానికి కృషిచేసిన అధికారులు, మీడియా, దేవదాయ శాఖ, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ తదితర అన్ని శాఖల వారికి అభినందనలు తెలిపారు. ఉత్సవాలు ముగిసినప్పటికి తరలివస్తున్న భక్తజనానికి ఎటువంటి విసుగు, విరామం లేకుండా 12 రోజుల నుండి భక్తులకు సేవలందిస్తున్న సిబ్బంది, అధికారులను అభినందించారు.

- 12వ రోజున పోటెత్తిన భక్తజనం: బెజవాడ దుర్గమ్మను దసరా ఉత్సవాల్లో దర్శించుకోటానికి వచ్చే భక్తజనందసరా ముగిసిన మూడో రోజు కూడా పోటెత్తారు. దుర్గమ్మ దర్శనానికి పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూలైన్లద్వారా దర్శనానికి బారులు తీరారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకున్నారు.



## విశాఖ కోసం ఉద్యమిస్తాం మంత్రి ధర్మాన ప్రసాదరావు

**శ్రీకాకుళం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

విశాఖ రాజధాని కోసం అవసరమైతే రాజీనామా చేస్తానని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ అనుమతి ఇస్తే విశాఖ రాజధాని ఉద్యమంలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాని ఆయన ప్రకటించారు. నాతో ఉద్యమంలోకి లక్షలాది మంది కలిసి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం గార మండలం అంపోలులో నూతనంగా ఏర్పాటైన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. అనంతరం పిఎంసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 130 ఏళ్ల తర్వాత విశాఖ రాజధాని ఏర్పాటయ్యే అవకాశం వస్తే చంద్రబాబు వద్దని చెప్పడంపై మండిపడ్డారు. విశాఖలో రాజధాని వద్దంటూ అక్కడి రైతులతో యాత్రగా వస్తున్నారన్నారు. మీకు రాజధాని వద్దు మీకు అభివృద్ధి వద్దు అని వాళ్లు చెప్పడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. విపక్షాల విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇటువంటి వారిని శత్రువులుగా చూడాలని ధర్మాన కోరారు. కాగా మూడశ్ల తాతబాబు అధ్యక్షుడిగా ఏర్పాటైన వ్యవసాయ మార్కెట్ కమిటీ క్రమశిక్షణతో పని చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఎం.తాతబాబు, వైస్‌చైర్మన్, ఎంపీపీలు అంబటి నిర్మల శ్రీనివాస్, గోండు రఘురాం, జెడ్పీటిసి సభ్యురాలు రుప్పా దివ్య, వైసిపి నాయకులు, ఎచ్చెర్ల సూరిబాబు, చిట్టి జనార్ధనరావు, డాక్టర్ పైడి మహేశ్వరరావు, శిమ్మి రాజశేఖర్, అంధవరపు సంతోష్, ప్రసాద్, గోండు కృష్ణ, చల్ల రవికుమార్, పొన్నాడ రిషి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకంలో ఈ నెల 15 నుంచి 3,254 ప్రొసీజర్లు అమలు

### - వైద్యఆరోగ్య మంత్రి విడదల రజనీ

**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీలో కొత్తగా తీసుకుని వస్తున్న వాటితో కలిపి ఈ నెల 15 నుంచి 3,254 ప్రొసీజర్లు అమలులోకి వస్తున్నాయని ఏపీ వైద్యఆరోగ్యశాఖాధికారి విడదల రజనీ స్పష్టం చేసారు.942 ప్రొసిజర్‌తో దివంగత ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు.శుక్రవారం సాయం త్రం ఆమె మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు విభజనకు గురైన ఆంధ్రకు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆరోగ్యశ్రీ వ్యవస్థను నిర్వీర్యం చేసారన్నారు.పేరుమార్చి పథకం ఎంటో కుడా ప్రజలకు తెలియని పరిస్థితి సృష్టించారన్నారు.కీలక ప్రొసీజర్ల్లను నీరుగార్చి కేవలం 117 ప్రొసిజర్లు అమలులోకి తెచ్చారన్నారు,వాటిని సరిగా అమలు చేయలేదన్నారు.అంతే కాకుండా పథకానికి సంబంధించి రూ.వందల కోట్లు బిల్లులు నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లించలేదన్నారు.సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత క్రమంగా ప్రొసిజర్లను పెంచుకుంటూ వచ్చి ఇప్పటికి 3,245 కోట్లు అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు,డెంగీ,మలేరియా వంటి వ్యాధులకు ఆరోగ్యశ్రీలో సేవలు అందుతాయన్నారు.పేద ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఇప్పుడు ఆరోగ్యశ్రీ అందుబాటులో ఉందన్నారు.పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ఆంధ్రప్రదేశ్ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. ఏటా రూ.13వేల కోట్లు ప్రభుత్వం వైద్య,ఆరోగ్య రంగానికి అందిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాడు,నేడు కింద రూ.16వేల కోట్లుతో ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో 11 మెడికల్ కాలేజీలు ఉంటే, మన్యం జిల్లాతో కలిపి మరో 17 నూతన వైద్య కళాశాలలు రూ.8వేల కోట్లు వ్యయంతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.గతంలో ఉన్న 11 మెడికల్ మెడికల్ కాలేజీల్లో రూపే.3,820 కోట్లుతో నాడు,నేడు కింద ఆధునీకరణ చేస్తూన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం,టీ కృష్ణబాబు, కమీషనర్ జె.నివాస్, ఏపీ వైద్యవిధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## అధికారమివ్వండి-అణగారిన ప్రజలకు న్యాయం చేస్తాం: ఇండియన్ ప్రజాకాంగ్రెస్ పార్టీ నేత మూలింటి మారెప్ప





**విజయవాడ, అక్టోబర్ 7, ప్రభాతువార్త" :** ఏపి, తెలంగాణల్లో తమకు అధికారమిస్తే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర, తెలంగాణ పార్టీ జాతీయ గౌరవాధ్యక్షులు, మాజీ మంత్రి మూలింటి మారెప్ప ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ సదస్సు విజయవాడలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగిస్తూ తమ పార్టీ అభ్యర్థులను చట్టసభలకు పంపాలన్నారు. 75 సంవత్సరాలనుండి అణగారిన ప్రజలను ఓటుబ్యాంకు గానే వాడుకున్నారని, అభివృద్ధిలోనూ, పాలనలోనూ వారిని భాగస్వాములను చేయలేదని వాపోయారు. ఏపి పాలనలో రాజధాని, ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన హామీలు సాధించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని తాము అధికారంచేపడితే వెంటనే సాధిస్తామన్నారు. ప్రవైటు రంగాల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జైబాబు మాట్లాడుతూ గాంధి, అంబేద్కర్ పని విధానంలో రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం వాటి ఉల్లంఘనలపై న్యాయపరమైన చర్యలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో డిజటల్ తరగతుల ఏర్పాటుకు సన్నాహాలు ప్రధాన తయారీ పరిశ్రమలు ఏపీకి రావాలి

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, అక్టోబర్ 7,ప్రభాతవార్త :** భారత్ జోడో యాత్ర సందర్భంగా కర్ణాటక మండ్య జిల్లా బెళ్లాలె గ్రామంలో తన తల్లి, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ షూలేసులు ఊడిపోతే కుమారుడు రాహుల్ గాంధీ వాటిని సరిచేయడం ఆసక్తికర వార్తగా మారిందని, సోనియా గాంధీ షూ లేసులు కట్టడానికి రాహుల్ మోకాళ్లపై కూర్చొని పని పూర్తి చేశారని రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ కమనీయ దృశ్యం చూపరులకు కన్నీళ్లు పెట్టించలేదు కానీ, లక్షలాది మంది మనస్సులకు హత్తుకుందని పత్రికలు తెలిపాయన్నారు. నిజమే, చాలా కాలంగా కోవిడ్ తదితర ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న సోనియా తన కోసం వందలాది కిలోమీటర్లు విమానంలో ప్రయాణించి వచ్చి పాదయాత్రలో తన వెంట నిలిచినందుకు కుమారుడు రాహుల్ ప్రేమతో తల్లి భుజంపై చేతులేసి కొద్ది దూరంనడవడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలెత్తించిందన్నారు. తల్లీ కొడుకుల మధ్య ప్రేమ అంటే ఇలాగే కదా ఉండాలి అని వారికి అనిపించిందని ఆయన వ్యాఖ్యానించారు.ప్రజలంతా తన కుటుంబసభ్యులే అనుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని దివంగత జననేత రాజశేఖర్ రెడ్డి, ఎక్కడ బహిరంగ సభ పెట్టినా, ర్యాలీగా వెళ్లినా, రోడ్ షోలో కనిపించినా, అమ్మా, అయ్యా, అక్కయ్య అంటూ ప్రేమతో ప్రజలందరినీ వయస్సుతో నిమిత్తం లేకుండా పలికరించేవారన్నారు. రాష్ట్రంలో నాడు నేడు కింద తొలి విడతలో అభివృద్ధి చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు ల్యాబ్‌ల్లో బోధనకు ఈ కంటెంట్ సిద్ధమైందని వైఎస్సా ఆర్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి తెలిపారు. విద్యార్థులకు బైలింగ్యువల్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిందన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి టీచర్లకు శిక్షణ కూడా ఇచ్చిందన్నారు. మరోవైపు డిజిటల్ తరగతుల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి ఆయ వెల్లడించారు. పలు అంశాలపై ఆయన శుక్రవారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రాయలసీమ ప్రాంతంలో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక పార్కుల్లో పరిశ్రమలకు నీరందించేందుకు సీఎం జగన్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు. సీమ ముఖ చిత్రాన్ని మార్చే ఈ రెండు పారిశ్రామిక పార్కులకు 759 కోట్లతో శాశ్వత నీటి వసతిని కల్పిస్తోందని ఆయన తెలిపారు. 2025 నాటి మొత్తం ఐఫోన్‌లు 25 శాతం ఇండియాలోనే తయారు కానున్నాయని తెలియడం గర్వంగా ఉందన్నారు. ఇదీ మనకు ఒక మైలు రాయిన్నారు. చైనా దేశంలో కాకుండా భిన్న దేశాల వైపు చూస్తున్న ఇతర ప్రధాన తయారీ దార్లకు భారత్ మంచి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. పరిశ్రమలకు స్థాపనకు అన్నివిధాలుగా సహాయాన్ని అందించే ఆంధ్రప్రదేశ్ ప్రధాన తయారీ దార్ల రావాలని ఆయన కోరారు. ఇదేవిధంగా యువనేత రాహుల్ కూడా తన ప్రేమా భిమానాలనకు తన తల్లి, చెల్లి ఇతర కుటుంబ సభ్యులకు పరిమితం చేయకుండా కోట్లాది మంది భారతీయును తన కుటుంబ సభ్యుల మాదిరిగా చూసుకుంటే బావుంటుందని సూచించారు. ప్రజా నాయకుడు ఎవరైనా, ఏజాతీయ, ప్రాంతీయ పార్టీ నాయకుడైనా తనకు కుటుంబం అంటే కేవలం తన భార్యా పిల్లలు, తల్లిదండ్రులు అక్కాచెల్లెళ్లు తదితర్లు మాత్రేమ కాదని, తన పరివారం సమస్త ప్రజానీకం అనిభావిస్తేనే జనం ఆ నాయకుడికి అధికార బాధ్యతలను అప్పగిస్తారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

బహుళ రాజకీయ పక్షాల ఉనికి తప్పనిసరి అయిన పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలో ఆయా పార్టీల నేతలకు ప్రజలే వారి కుటుంబ సభ్యులు, ఈ రాజకీయ స్పృహ ఉన్న నేతలు ప్రజలు సంక్షేమమే తమ మార్గంగా ముందుకు నడుస్తారన్నారు. అదే ప్రజా క్షేత్రంలో నిజమైన పాదయా త్ర ఆయన వ్యాఖ్యానించారు.

## ప్రజలే వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని బటన్ నొక్కి ఇంటికి పంపేస్తారు

### - చంద్రబాబు కార్యదర్శి మనోహార్

**కుప్పం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే వైకాపా ప్రభుత్వాన్ని బటన్ నొక్కి ఇంటికి పంపేస్తారని చంద్రబాబు కార్యదర్శి మనోహార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీకి పేరు మార్పుపై కుప్పంలో తెదేపా శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కుప్పంలో దేశం శ్రేణులపై బనాయించిన కేసులతో తమలో ఇంకా ధైర్యం పెరిగిందని నేతలు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేస్తామన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుప్పం పర్యటనకు వచ్చి చంద్రబాబుకు కుప్పంలో ఇల్లు లేదన్నారని ఆయన 2లక్షల మంది గుండెల్లో ఉన్నారని పేర్కొన్నారు. 1989నుంచి కుప్పంలో చంద్రబాబు ఏం అభివృద్ధి చేశారో కుప్పం ప్రజలకే తెలుసన్నారు. టిడిపి హయాంలో కట్టిన భవనాలకు నేడు ప్రభుత్వం వైఎస్సార్ పేర్లు పెట్టుకుంటోందని విమర్శించారు. కుప్పం పర్యటనకు సిఎం రావడంతో చంద్రబాబుకు అదన ంగా మరో 25వేల ఓట్లు పెరిగాయని రానున్న ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబు 75వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తారని జోస్యం చెప్పారు. మూడేళ్ల పాలనలో కుప్పంలో ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసన్నారు.తెదేపా అధికారంలో రావడం ఖాయమని అప్పుడు వైకాపా శ్రేణులకు తలొగ్గిన పోలీసులకు తగిన గుణపాఠం తప్పదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ భరత్‌కు ఇప్పుడే ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుషుడని అలాంటి వ్యక్తి పేరును హెల్త్ వర్సిటీకి తొలగించడం దారుణమన్నారు. కుప్పంలో తమపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి జైలుకు పంపారని తాము హత్యలు చేసేవారమా కాదా అనేది ప్రజలకు తెలుసన్నారు. వైకాపా ప్రభుత్వంకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈకార్యక్రమాల్లో రాష్ట్ర నేతలు గాజుల ఖాదర్ బాషా, గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, సాంబశివం , డా॥ వెంకటేష్, రాజ్‌కుమార్, సత్యేంద్రశేఖర్, శాంతారాం, మంజునాథ్, ఆర్ముగం, త్రిలోక్, డికెపల్లి మణి, రామచంద్ర, వల్లెప్ప, తెలుగుయువత అధ్యక్షుడు మణి,రాజగోపాల్, సుబ్బు, విభూషణ్, జయరాంనాయుడు,మురుగేష్, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, సెల్వరాజ్, జాకీర్, చలపతి, బగ్గిడి వెంకటేష్, మురళి, కాణిపాకం వెంకటేష్,లోకేష్, మణి, వసంతమ్మ, యశోదమ్మ, అనసూయ, చంద్రకళ, ఈశ్వర్, తిరుమగళ్, సతీష్, నరేష్, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం గోదావరిలో ఇద్దరు యువకుల గల్లంతు

### దుర్గమాత విగ్రహ నిమజ్జనంవేళ విషాదం

**మహదేవపూర్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ పూర్ మండలంలోని కాళేశ్వరంలో గల త్రివేణి సంగమ గోదావరి నదిలో ఇద్దరు యువకులు గల్లంతైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. హైదరాబాద్ రాం నగర్‌కు చెందిన వినోద్, పవన్‌లు దుర్గమాత నిమజ్జనం కోసం అందరితో వచ్చి త్రివేణి సంగమ గోదావరి నదిలో ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. సుదూర ప్రాంతమై హైదరాబాద్ రాంనగర్‌కు చెందిన జై దుర్గాభవాని కమిటీ వారు దుర్గమాత ఉత్సవ విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి కాళేశ్వరం తీసుకువచ్చారు. కాగా గోదావరిలో పుణ్యస్నానాలు చేస్తుండగా ప్రమావవాత్తు మునిగిపోయి విగత జీవులైన సంఘటన కాళేశ్వరంలో చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు గోదావరి ప్రాంతానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. కాళేశ్వరం పోలీసులు జాలరుతో గాలింపు చర్యలు చేపట్టగా కొండ్లకోయ వినోద్ కుమార్(19) మృతదేహం లభ్యం కాగా వెలికి తీశారు. బోర్ల పవన్(21) కోసం గాలింపు చర్యలు చేపట్టినా కానీ లభ్యం కాలేదు. చీకటి కావడంతో జాలరులు గాలింపు చర్యలను నిలిపవేశారు. పవన్ ఆచూకి కోసం నేడు ఉదయం మళ్లీ గాలింపు చర్యలు చేపడుతామని పోలీసులు తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. వినోద్ మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మహదేవపూర్‌లోని సామాజిక ఆసుపత్రికి తరలించారు. దీంతో గోదావరి తీరం ఇద్దరు యువకుల సంఘటనతో శోకసంద్రంలో మునిగిపోయింది.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ప్రజలకు చిరకాలం గుర్తుండి పోయేది ప్రభుత్వాధికారులే- సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు చిరకాలం గుర్తుండి పోయేది ప్రభుత్వాధికారులేనని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.శుక్రవారం 2021 బ్యాచ్‌కు చెందిన తొమ్మిది మందితో కూడిన ప్రొబిషనరీ ఐఎఎస్ బ్యాచ్ సీఎం జగన్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసారు.ఈ సందర్భంగా జగన్ ఈ స్థాయి వరకు చేరుకున్న వారిని అభినందించారు.తమ ప్రభుత్వం కుడా సామాన్య కుటుంబాలకు చెందిన విద్యార్థులను ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో చూడాలనుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేలా పనిచేస్తూ ,సామాన్యుడికి సైతం అందుబాటులో ఉంటూ ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం విధానాల నిర్ణయాలను,పథకాలను రూపొందిస్తే వాటిని ప్రజలందరికి చేరువ చేసేలా పనిచేస్తూ, సామాన్యుడికిఅందుబాటులు ఉండాలన్నారు.



## ఎన్‌బికె 107 టైటిల్ రిలీజ్ ముచ్చట్లు

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ టాలెంటెడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈచిత్రం దాదాపు షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈచిత్రం వచ్చేఏడాది సంక్రాంతికి భారీగా విడుదల కానుంది.. ఈమేరకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు అనూహ్య స్పందన వచ్చింది.. అయితే బాలయ్య 107 చిత్రంగా రూపొందుతున్న ఈ మూవీ టైటిల్‌ను ఇంకా రివీల్ చేయలేదు.. టైటిల్‌ను ఎపుడు ప్రకటిస్తారు అనే దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఈచిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్‌కు బాలయ్య డేట్ ఫిక్స్‌చేసి ఉన్నారని, టైటిల్‌ను అత్యంత గ్రాండ్‌గా ప్రకటిస్తారని తెలిసింది.. థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో బాలయ్యకు జోడీగా శ్రుతిహాసన్ లేడీ ఓరియెంటెడ్ పాత్రలో కన్పించనుంది.



## సింపుల్ లుక్‌లో సూపర్‌స్టార్

సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు వివిధ దేశాల నుంచి అభిమానులు ఎంతోమంది ఉన్నారు.. ఆయనసినిమా విడుదలయ్యిందంటే చాలూ థియేటర్లన్నీ ప్రేక్షకులతో కిక్కిరిసిపోతాయి.. అంతటి అభిమానాన్ని ఆయన సొంతం చేసుకున్నారు. ఇటీవల ఆయన నటించిన పెద్దన్న మూవీ మంచి విజయం అందుకుంది.. ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌తో జైలర్ మూవీ చేస్తున్నారు.. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. ఈ మూవీ నుంచి విడుదలైన అనౌన్స్‌మెంట్ థీమ్, పోస్టర్లు మంచి స్పందన రాబట్టాయి.. దీంతో ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. అనిరుధ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈమూవీని సన్‌పిక్చర్స్ నిర్మిస్తోంది. కాగా షూటింగ్‌ల నుంచి ఆయనకు ఖాళీ దొరికినపుడు ఎక్కువగా ఫ్యామిలీతో ఆయన గడుపుతారు.. తాజాగా ఎంతో సింపుల్ లుక్‌లోకన్పించారు. తెల్లపంచె, నల్ల లాల్చీ ధరించి ఓ సూపర్ కూల్ లుక్‌లో ఉన్న ఫొటో బయటకు రాగా అది ఇపుడు వైరల్‌అయ్యింది..

## మీ అభిమానం, ఆశీస్సులు మాకు కావాలి

రామాయణ ఇతిహాస నేపథ్యంలో ప్రభాస్ హీరోగా నటించిన చిత్రం ఆదిపురుష్. ఈచిత్రం టీజర్ ఇటీవల విడుదలై రికార్డులు తిరగరాస్తుంగా, తాజాగా మీడియా కోసం ఎఎంబి థియేటర్‌లో స్పెషల్ షో అకట్టుకుంది.. ఈసందర్భంగా హీరో ప్రభాస్ మాట్లాడారు. మొదటిసారి మా టీజర్‌ను 3డిలో చూస్తూ చిన్నపిల్లాడిలా ఫీల్ అయ్యానని అన్నారు. అభమానుల కోసం60 థియేటర్లలో 3డి టీజర్



వేస్తున్నామన్నారు. ఇది థియేటర్ కోసం తీసిన సినిమా అని, మీ అందరి అభిమానం, ఆశీస్సులు మాకు కావాలి అని అన్నారు. రానున్న 10 రోజుల్లో మరింత మంచి కంటెంట్‌తో మీ ముందుకు వస్తున్నామన్నారు. దర్శకుడు ఓం రౌత్‌మాట్లాడుతూ, 3డిలో టీజర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నట్టు తెలిపారు. దిల్‌రాజుగారు ఇక్కడికి వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, టీజర్ కోసం ఫ్యాన్స్‌లాగా చాలా ఆతృతగా ఎదురుచూశానని అన్నారు. టీజర్ చాలా బాగా నచ్చిందన్నారు. ప్రభాస్ ఒక పెద్ద స్టార్ అని, ఈసినిమా జనవరి 12న పెద్ద విజయం సాధిస్తుందని అన్నారు. నిర్మాత భూషణ్ మాట్లాడుతూ, అభిమానుల స్పందనకు చాలా ఆనందంగా ఉందన్నారు. చాలా ఇష్టంతో అందరికీ నచ్చేలా చిత్రీకరించినట్టు తెలిపారు. కార్యక్రమం లో నిర్మాత రాజేష్ నాయర్ తదితరులు మాట్లాడారు.. కృతిసనన్ సీతగా నటిస్తున్న ఈచిత్రంలో సైఫ్ ఆలీఖాన్ రావణుడిగా, సన్నీ సింగ్ లక్ష్మణుడిగా కీలకపాత్రల్లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో టీసిరీస్, రెట్రో ఫైల్స్ సంస్థలు ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భాగస్వామ్యంతో వచ్చే ఏడాది జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున విడుదల కానుంది.

## 'సర్దార్' టీజర్‌కు అనూహ్య స్పందన

కార్తి, దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం సర్దార్.. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై లక్ష్మణ్‌కుమార్ నిర్మిస్తున్నారు. కింగ్ నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.. ఈచిత్రంలో రాశీఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. రజిషా



విజయన్, చుంకీ పాండే కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.. టీజర్‌లో కార్తి, ఆరు విభిన్న గెటప్‌ల్లో కన్పించారు. దీంతో ఈచిత్రం వైవిధ్యభరితంగా ఉంటుందని తెలుస్తోంది.. భారీ నిర్మాణ విలువలతో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.దీపావళి కానుకగా ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.

## 'అహింస' అందమైన ప్రేమకథ...



ప్రముఖ దర్శకుడు తేజ దర్శకత్వంలో అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాంబోతోంది. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు తేజ ఈచిత్రాన్ని ఒక అంద మైన ప్రేమకథగా తీర్చిదిద్దారు. టీజర్‌ను చూస్తుం టే చిత్రంలో బలమైన సంఘర్షణ ఉందని తెలుస్తోంది. అభిరామ్ పాత్రకు పూర్తిన్యాయం చేయగా, గీతికకు బలమైన పాత్ర లభించింది. ఆర్‌పి పట్నాయక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అదిరిపోయేలా ఉంది. త్వరలో ఈచిత్రం రిలీజ్ కానుంది.

## 'శ్రీసత్యసాయి అవతారం'

శ్రీపుట్టపర్తి సత్యసాయిబాబా గురించి తెలియంది కాదు.. ఆయన్ని భక్తులు కదిలే దైవంగా చూస్తారు. కోట్లాది మంది భక్తులు ఆయనకున్నారు. అలాంటి స్వామి గురించి ఇప్పటి తరానికి , రాబోయే తరానికి కూడ తెలియజేయాలని మంచి సంకల్పంతో శ్రీ సత్యసాయి అవతారం పేరుతో సాయివేదిక్ ఫిలింసన పతాకంపై ఓచిత్రం తెరకెక్కబోతోంది.. తాజాగా హైదరాబాద్ సారథి స్టూడియోస్‌లో ఈసినిమా షూటింగ్ ప్రారంభమైంది. ముఖ్యఅతిథులతోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రముఖ దర్శకుడు సాయిప్రకాష్ దర్శకత్వంలో రెండు భాగాలుగా తెరకెక్క బోతోంది..ఆయనకు ఇది 100వ సినిమా కావటం విశేషం.. ఈచిత్రాన్ని స్వామి భక్తులు ప్రముఖ



వైద్యులు డాక్టర్ ఆదమోదర్ నిర్మిస్తున్నారు. తొలి సన్నివేశానికి తనికెళ్ళ భరణి క్లాప్ ఇచ్చారు. కె.అచ్చిరెడ్డి, తమ్మారెడ్డి భరధ్వాజ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఎస్వీకృష్ణారెడ్డి తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సిహెచ్ మధన్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. నటుడు సాయికుమార్, సుమన్, బాబూమోహన్‌తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం దర్శకుడు సాయిప్రకాష్ మాట్లాడారు. బాబాగారికి తనతోపాఉట 180 దేశాల్లో భక్తులు ఉన్నారని, ఆయనతో సన్నిహితంగా గడిపే అదృష్టం తనకు దక్కిందన్నారు. ఈచిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం రావటం అయన దయ అనేది తన అభిప్రాయంగా తెలిపారు. నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. ఇందులో భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చెందిన దాదాపు 400 మంది నటించబోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పృధ్వీ, నటి అర్చన, కోటా శంకర్రావు, అశోక్‌కుమార్, నటి శివపార్వతి, కోప్రొడ్యూసర్ గోపీనాథ్‌రెడ్డి మాట్లాడారు.




బ్యూటీ రష్మిక మందన్నా..ఇపుడు పాన్‌ఇండియా భామగా ఎదిగింది. టాలీవుడ్‌లో 'పుష్ప'శ్రీవల్లిగా నటించి దేశవ్యాప్తంగా అభిమానుల అభిమాన్ని చూరగొంది.జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా ప్రాజెక్టులుచేసుకుంటూ కెరీర్‌లోదూసుకుపోతోంది.. ఈ ఏడాదిలో ఆడవాళ్లు మీకు జోహార్లు, సీతారామంలో నటించింది. ఇపుడు ఈమె చేతిలో చాలా ప్రాజెక్టులు ఉన్నాయి.. అయితే బాలీవుడ్‌లో తొలి సక్సెస్ కోసం ఎదురుచూస్తోంది. బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌తో కలిసి చేసిన చిత్రం గుడ్‌బై రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈచిత్రంపై బాలీవుడ్‌లో తన లక్‌ను పరీక్షించుకోబోతోంది.. ఈచిత్రం బాక్సాఫీసువద్ద సక్సెస్ అందుకుంటే కనుకగా బాలీవుడ్‌లో ఆమెకు అవకాశం మరింత రావటం ఖాయం అంటున్నారు. కాగా పుష్ప2 పార్ట్‌పై కూడా బాలీవుడ్‌లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

## 'తార' చిత్రం షూటింగ్ ప్రారంభం

పదేళ్ల బాలిక సినిమా తార కావాలనే లక్ష్యంతో ఇండస్ట్రీకి వచ్చి ఎన్ని కష్టాలు అనుభవించింది.. చివరకు తన లక్ష్యాన్ని ఎలా నెరవేర్చుకుంది అనే చిత్ర కథాంశంతోరూపొందుతున్న చిత్రం తార. విఆర్‌పి క్రియేషన్స్ పతాకంపై పి.పద్మావతి సమర్పణలో కిశోర్ హీరోగా , సత్యకృష్ణ హీరోయిన్‌గా




నిర్మిస్తున్నారు.. ఎంబి మల్లి బాలును దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు.. వెంకట రమణ పసుపు లేటి నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం4 చిత్రమిది.. పూజా కార్యక్రమాలను హైదరాబాద్‌లోని రామానా యుడు స్టూడియోస్‌లో నిర్వహించారు. దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీ విశ్వనాద్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. నటుడు, నిర్మాత సాయివెంకట్ కెమెరా స్విచ్చాన్ చేశారు. గూడ రామకృష్ణ, ఫస్ట్ డైరెక్షన్ చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, అక్టోబర్ 14 నుంచి ఎపి, తెలంగాణ లోని పలు పట్టణాల్లో షూటింగ్ జరుగుతుందన్నారు. ప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత పసుపులేటి వెంకటరమణ, కో ప్రొడ్యూసర్ సాయిమల్లి అరుణ్‌రామ్, జగన్, బాక్స్‌ఆఫీస్ అధినేత, పిఆర్వో చందు రమేష్ మాట్లాడారు.

## మహేంద్ర పిక్చర్స్ కొత్త చిత్రం

మహేంద్ర పిక్చర్స్ పతాకంపై చైతన్య పసుపులేటి , రితిక చక్రవర్తి జంటగా రూపొందుతున్న చిత్రం ఘనంగా ప్రారంభమైంది.. చిన్న వెంకటేష్ దర్శకత్వంలో వి.శ్రీనివాస్ రావు తెలుగు, తమిళ భాషల్లో నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం1 చిత్రం పూజా కార్యక్రమాలను జరుపుకుంది.. హైదరాబాద్‌లోని సత్యసాయి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో యువహీరో అకాష్ పూరి ముఖ్యఅతిథిగా




పాల్గొన్నారు. తొలి సన్నివేశానికి ఆయన క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్ రావ్ బోయపాటి కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, ఈనెల 17 నుంచి చీరాలలో మొదటి షెడ్యూల్ జరుపుకుని హైదరాబాద్‌లో జరిగేరెండో షెడ్యూల్‌తో సినిమా పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత శ్రీనివాస్‌రావు, హీరో చైతన్య పసుపులేటి,హీరోయిన్ రితిక చక్రవర్తి, సుధాకర్, సంగీత దర్శకుడు స్వరూప్-హర్ష పాల్గొన్నారు.

## మెగాస్టార్‌కు ఫ్యాన్‌బాయ్‌గానే మ్యూజిక్ చేశా:



**మెగాస్టార్ చిరంజీవి, సల్మాన్‌ఖాన్ కలిసి నటించిన ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాడ్ ఫాదర్' మోహన్‌రాజా దర్శకత్వం వహించారు. తమన్ సంగీతం అందించారు.. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెలప్రొడక్షన్స్, సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్‌బిచౌదరి, ఎన్వీ ప్రసాద్ నిర్మించారు. దసరా కానుకగా ఈనెల 5న విడుదలైన ఈచిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా సంగీత దర్శకుడు తమన్ మీడియాతో మాట్లాడారు.**

**ఈచిత్రంలో విజయం అందుకున్నారు. అదీ మెగాస్టార్ సినిమాతో ఎలా అన్పిస్తోంది?**

చాలా ఆనందంగా ఉంది.. నాకు ఫస్ట్ హీరో హిట్ సెంటిమెంట్ ఉంది.. నేను తొలిసారి కలిసి పనిచేసిన హీరోలందరి సినిమాలు బ్లాక్‌బస్టర్స్ అయ్యాయి.. ఇపుడు మెగాస్టార్ చిరంజీవిగారితో నేను చేసిన తొలిసినిమా గాడ్ ఫాదర్ కూడ బ్లాక్‌బస్టర్ కావటం సెంటిమెంట్ కొనసాగినట్లయింది.. చిరంజీవిగారికి మ్యూజిక్ చేయటం అంత తేలికైన విషయం కాదు.. ఆయనలో చాలా లేయర్స్ ఉంటాయి. అవన్నీ అందుకోవటం అంత ఈజీ కాదు.. నేను దర్శకుడుమోహన్‌రాజా ఏడాదిపాటు చాలా కష్టపడ్డాం.. మ్యూజిక్‌కి స్కోప్ లేని సినిమాలో మ్యూజికల్‌గా హై తీసుకురావటం ఒక పెద్ద సవాల్.. సినిమా చూసిన ప్రేక్షకులు సంగీతం గురించి గొప్పగా మాట్లాడుతుంటుంటే చాలా ఆనందంగా ఉంది.. గాడ్‌ఫాదర్ లో ఒక యూనివర్సల్ బాస్ ఫీలింగ్ సౌండ్ రావాలి.. లండన్‌లో ప్రతిష్టాత్మక అబేయ్‌రోడ్ స్టూడియోస్‌లో గాడ్ ఫాదర్ స్కోర్ చేశాం...ఆ స్టూడియో అందరికీ ఇవ్వరు. అక్కడ రికార్డు చేసిన తొలిఇండియా సినిమా గాడ్ ఫాదర్..

**అల వైకుంఠపురములో.. సిత్తరాల సిరపడ పాట ఫైట్‌లోమిక్స్ చేశారు ఇందులో నజభజజజరా పాటకు అదే స్ఫూర్తి ఇచ్చిందా?**

టెంప్లెట్ ఒకటే. కానీ ఇందులో కూల్‌గా ఉంటుంది.. గాడ్‌ఫాదర్‌లో చాలా ఫరోషియస్‌గా ఉంటుం ది.. చాలా పవర్‌ఫుల్ ఫైట్ అది. అ ఫైట్‌కు పాట చేద్దామనే నా ఆలోచన దర్శకుడు మోహన్ రాజాకి వచ్చింది.. వంద చెట్లు చిరంజీవిగారితో కలిసి పాడితే ఎలా ఉంటుంది.. ఎంత ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. అనే ఆలోచన చేసి ట్యూన్ అది.. అనంత శ్రీరామ్ చాలా లోతుగా ఆ పాటను రాశారు..థియేటర్‌లో ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు.

**చిన్నపుడు మీకు బాగా నచ్చిన చిరంజీవి పాట ఏమైనా ఉందా?**

చిన్నపుడు మా అమ్మగారితోకలిసి కోటి గారి రికార్డింగ్‌కి వెళ్లాను. అందం హిందోళం. పాట జరుగు తోంది. అపుడు నాకు ఐదేళ్లు ఉంటాయి.. అపుడే చిరంజీవి గారికి ఫ్యాన్ అయ్యాను.. అప్పటి నుంచి ఒక్క సినిమా కూడ వదిలేవాడిని కాదు. ఇంట్లో ఎపుడూ చిరంజీవిగారి పాటలే వాయిస్తూ ఉండేవాడిని.

**ఆర్‌ఆర్‌కు ఎంత సమయం పట్టింది?**

నేపథ్య సంగీతం, డాల్బీ మిక్సింగ్ అంతా కలుపుకుని ఈసినిమాను పూర్తిచేయటానికి 40 రోజులు పట్టింది.. ఇది తక్కువ సమయంలో పూర్తిచేసినట్టే లెక్క.. ఈసినిమా కోసం నేను దర్శకుడు మోహన్‌రాజా చాలా హోంవర్క్‌చేశాం.. కాబట్టి త్వరగా పూర్తిచేయగలిగాం.. చిరంజీవి గారు, నయనతార మధ్య వచ్చే బ్రదర్ సెంటిమెంట్‌న పాట లూసిఫర్‌లో లేదు. గాడ్ ఫాదర్‌లో అది మంచి ప్లేస్‌మెంట్‌లో కుదిరింది.. లూసిఫర్‌లో మ్యూజిక్ ఏమీ గుర్తుండదు.. కానీ గాడ్‌ఫాదర్ లో గుర్తుపెట్టుకునే మ్యూజిక్ చేయటం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ది గ్రేట్ మెగాస్టార్ చిరంజీవిగారు అంత గొప్పగా ఫెర్ఫార్మ్ చేయటం వలనే ఇంత మంచి పేరు వచ్చింది. దర్శకుడు నాపై పూర్తి విశ్వాసం ఉంచారు. రామ్‌చరణ్, ఎన్వీ ప్రసాద్, ఆర్‌బి చౌదరిగార్లు చాలా ప్రోత్సహించారు. సల్మాన్‌ఖాన్ గారు రెమ్యూనరేషన్ తీసుకోకుండా కేవలం చిరంజీవిగారిపై ఉన్న ప్రేమతో చేశారు.. మేమంతా మా బాస్ చిరంజీవిగారికోసం పనిచేశాం.

**ఈచిత్రంతో మీరు అందుకున్న కాంప్లిమెంట్?**

చిరంజీవిగారు ఇచ్చిన కాంప్లిమెంట్స్ మర్చిపోలేను.. దర్శకుడు శంకర్‌గారు ఫోన్‌చేసి అభినందిం చారు. మణిశర్మ, కోటిగారు కూడ ఫోన్‌చేశారు. అలాగే చాలా మంది మెగా అభిమానులు ఫోన్‌చేసి చాలా ఎమోషనల్‌గా మాట్లాడారు.. మా మ్యూజిక్ టీం చిరంజీవిగారితో కలిసి ఈసినిమాను చూశాం.. చిరంజీవిగారు నన్ను ఎంతో ప్రేమగా కౌగిలించుకున్నారు. చాలా గ్రేట్‌ఫీలింగ్.. మరో కమర్షియల్ సినిమా చేద్దామని అయన్నిఅడిగాను.. తప్పకుండా చేద్దామని మాటిచ్చారు.. (నవ్వు తూ).. మెగాస్టార్‌గారు.. గ్రేట్ లెజెండ్.. ఆయనకు నేను పెద్ద ఫ్యాన్‌ను చాలా ఆనందంగా ఉంది.. గాడ్ ఫాదర్ విజయం నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

## 'స్వాతిముత్యం' విజయోత్సవం

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , పార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్‌తో కలిసి రూపొందించిన చిత్రం స్వాతిముత్యం.. సూర్యదేవర నాగవంశీ ఈచిత్రానికి నిర్మాత.. గణేష్,. వర్షబొల్లమ్మ జంటగా నటించారు. అక్టోబర్ 5న విడుదలైన ఈచిత్రం ఘన విజయం అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ విజయొత్సవ వేడుకను ఘనంగా నిర్వహించింది.. దర్శకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ, మా



సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణతో ఆనందంగా ఉందన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులు ఆదరిస్తున్నారని, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ, ఇంత మంచి అవకాశం ఇచ్చిన యూనిట్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నా నని అన్నారు. గణేష్, నిర్మాత నాగవంశీ, దివ్య శ్రీపాద, సురేఖావాణి తదితరులు మాట్లాడారు.

## 'జిన్నా' నుంచి సునీల్ క్యారెక్టర్ పోస్టర్



మంచు విష్ణు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జిన్నా.. సూర్య దర్శకత్వం వహిస్తుననఆనరు. హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రంలో పాయల్ రాజ్‌పుత్, సన్నీలియోన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎవిఎ ఎంటర్‌టైన్‌మెంట్ , 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈచిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రానికి సంబం ధించి రిలీజ్ డేట్ దగ్గర పడటంతో ప్రమోషన్స్ వేగాన్ని పెంచారు. తాజాగా యూనిట్ సునీల్ క్యారెక్టర్ పోస్టర్ ను విడుదల చేశారు. ఇందులో సునీల్ పెంచల య్యగా కన్పించనున్నారు.. ఈపాత్రలో ఆయన అందరినీ మెప్పించనున్నారు.. నరేష్, వెన్నెల కిశోర్, చమ్మక్ చంద్ర ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో అక్టోబర్ 11న భారీస్థాయిలో ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# సాధనతో గుర్తింపు పొందింది..



ఈమె చేతిలో మ్యాజిక్ ఉంది. నవ వధువులు, మినియేచర్, వస్తువుల నుంచి రాచరికపు భవనాలను కేకుల్లా మార్చేస్తుంది. పదేళ్ల ఈమె కృషి, ప్రయోగాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపులెన్నో వచ్చాయి. పలు పురస్కారాలు వరించాయి. సాధనతో ప్రపంచరికార్డులనూ సొంతం చేసుకొంది. ఫోర్బ్స్ జాబితాలోనూ.. స్థానాన్ని దక్కించుకుని ప్రాచీ ధాబల్ దేవ్ అందరిలో స్ఫూర్తిని నింపుతోంది.

ప్రాచీకి బాల్యం నుంచి కేకు తిన్న ప్రతిసారీ చుట్టూ ఉన్న భవనాలు, వస్తువులను కేకుల్లా తయారుచేస్తే ఎలా ఉంటుందని ఆలోచించేది. పుణెకు చెందిన ఈమెకు సంప్రదాయ భవనాలు, రాచరికపు కట్టడాలంటే ఆసక్తి ఎక్కువ. తన చిన్ననాటి కలకు ఆసక్తిని కలిపి కొత్తగా ప్రయోగం చేయాలనుకుంది. దీనికోసం కేకు తయారీ శిక్షణ, ప్రత్యేక కోర్సులు చేసింది. మొదట వివాహాది శుభకార్యాలకు వధువు ఫొటో వచ్చేలా కేకు తయారుచేసి ప్రశంసలు అందుకుంది. పలు నగలదుకాణదారులకు ఆభరణాల డిజైన్స్‌ను కేకులా తయారుచేసి మార్కెటింగ్‌కు అందించడం మొదలుపెట్టింది. సెలబ్రిటీ వధువులు, చిన్నారుల కథల్లో వచ్చే కార్టూన్ పాత్రలకు కుకీస్ రూపాన్ని అందించి విక్రయిస్తోంది. ఆసక్తి ఉన్నవారికి ఆన్‌లైన్‌లో శిక్షణనూ అందిస్తోంది. పలు పరిశోధనలు, ప్రయోగాలు చేస్తూ 'కేక్ డెకర్ ఇండియా' ప్రారంభించింది. ఆసక్తితో లండన్‌లో రాయల్ ఐసింగ్ ఆర్ట్‌లో శిక్షణ తీసుకుంది.

**గిన్నిస్ గుర్తింపు....** పురాతన, రాచరికపు కట్టడాల డిజైన్లపై ప్రాచీ అధ్యయనం చేపట్టి, వాటిలా కేకు చేయడానికి కావాల్సిన సాధన చేసి నైపుణ్యాలను పెంచుకుంది. ఇటీవల సృజనాత్మకతతో ప్రాచీ తయారుచేసిన రాయల్ కేకు ప్రపంచ గుర్తింపు పొంది, ఈ ఏడాది గిన్నీస్ రికార్డులో స్థానాన్ని దక్కించుకుంది. 'రకరకాల కట్టడాలను పరిశీలిస్తూ, వాటిని పోలినట్లే కేకు తయారుచేయడం మొదలుపెట్టా. కొత్తలో కాస్తంత కష్టమైనా, తిరిగి ప్రయత్నించి సాధించేదాన్ని. ఆ తర్వాత ఇప్పటివరకు ఎవరూ చేయని సాధన నేను చేయాలనుకున్నా. అలా రూపొందించిందే ఈ రాయల్ కేకు. ఈ కట్టడాన్ని కేకు రూపంలో సహజంగా తీసుకురావడానికి చాలా పద్ధతులు కనిపెట్టా. ప్రపంచరికార్డుకెక్కిన ఈ 100 కేజీల వెగాన్ ఎడిబుల్ రాయల్ ఐసింగ్ కేకు పొడవు 6.4 అడుగులు, ఎత్తు 4.6 అడుగులు. వెడల్పు 3.5 అడుగులు. ఇదొక్కటే రికార్డు కాకుండా, ఇప్పటివరకు 1500 వెగాన్ రాయల్ ఐసింగ్ స్ట్రక్చర్స్ కేకులను తయారుచేసిన తొలి వ్యక్తిగానూ గిన్నిస్‌కెక్కా.. చాలా పద్ధతులు కనిపెట్టా. ప్రపంచరికార్డుకెక్కిన ఈ 100 కేజీల వెగాన్ ఎడిబుల్ రాయల్ ఐసింగ్ కేకు పొడవు 6.4 అడుగులు, ఎత్తు 4.6 అడుగులు వెడల్పు 3.5 అడుగులు. ఇదొక్కటే రికార్డు కాకుండా, ఇప్పటివరకు 1500 వెగాన్ రాయల్ ఐసింగ్ స్ట్రక్చర్స్ కేకులను తయారు చేసిన తొలి వ్యక్తిగానూ గిన్నిస్‌కెక్కా. చాలా గర్వంగా ఉంది' అని చెప్పుకొస్తున్న ప్రాచీని 'వుమెన్ అఛీవర్స్ ఆఫ్ పుణె', 'సూపర్ షెఫ్ ఆఫ్ ద ఇయర్', 'కేకు మాస్టర్స్' వంటి పలు అవార్డులు వరించాయి. ఈ తరహా కేకుల తయారీ కోసం అయిదేళ్లపాటు సాధన చేసి విజయం సాధించిన ఈ ఐసింగ్ క్వీన్ ఫోర్బ్స్ జాబితాలోనూ స్థానాన్ని దక్కించు కుంది. ఆన్‌లైన్‌లో ప్రపంచవ్యాప్తంగా కేకు తయారీలో శిక్షణను అందిస్తున్న ప్రాచీ అమరవీరుల భార్యలకు ఉచితంగా నేర్పుతోంది. భవిష్యత్తులో మరిన్ని ప్రయోగాలు చేస్తానంటోంది ప్రాచీ. ❑



# ఈ నూనెలతో మంచి నిద్ర

రోజుకి కనీసం ఏడుగంటల నిద్ర ఆరోగ్యాన్నిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అలా కంటినిండా నిద్రపోవాలా.. ఈ ఎసెన్షియల్ ఆయిల్స్ సాయపడతాయి.

**సంపెంగ నూనె :** నిద్రపుచ్చే గుణాలు ఇందులో

బెంజోన్ ఎస్సెన్షియల్.. సాంబ్రాణి నుంచి తయారయ్యే ఈ నూనె శ్వాసను తేలికగా తీసుకునేలా చేసి నిద్రపట్టడానికి సహాయపడుతుంది. ఇందులో ముంచిన దూది ఉండను పడుకునే ముందరు వాసన చూస్తే సరి. ఒత్తిడి, శ్వాసనాళాల



పుష్కలం. నిద్రపోయే ముందు రెండు చుక్కల నూనె వేసిన గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే చాలు. ఈ సువాసన ఒత్తిడి, ఆందోళనను దూరం చేస్తుంది.

**ఫ్రాంకిన్‌సెన్స్..** ఈ ఎసెన్షియల్ ఆయిల్ మెదడుకు విశ్రాంతినిచ్చి ఒత్తిడి, ఆందోళన దూరమయ్యేలా చేస్తుంది. చిన్న గిన్నెలో నాలుగైదు చుక్కల నూనె వేసి పడకగదిలో ఓ మూల ఉంచితే చాలు లావెండర్ నూనెలో ముంచిన దూది ఉండలను నిద్రపోయే ముందు వాసన చూసినా, మంచం పక్కగా నాలుగైదు చుక్కల ఈ నూనె వేసిన గిన్నెనుంచినా మెదడును ప్రశాంతంగా మారుస్తుంది. నిద్రలేమిని దూరం చేస్తుంది.

వాపువల్ల కలిగే నిద్రలేమికి దూరంగా ఉండొచ్చు.

**ఇంకా.. గంధం నూనె..** రక్తపోటుతో నిద్రకు దూరమయ్యేవారికి ఔషధంలా పనిచేస్తుంది. రాత్రుళ్లు పదే పదే మెలకువ వచ్చేవారు వలేరియన్ వేరు నూనెను మూడునాలుగు చుక్కలు ఒక గిన్నెలోవేసి పడకగదిలో ఉంచితే చాలు.

**బెంజోన్ ఎస్సెన్షియల్..** సాంబ్రాణి నుంచి తయారయ్యే ఈ నూనె శ్వాసను తేలికగా తీసుకునేలా చేసి నిద్రపట్టడానికి సహాయపడుతుంది. ఇందులో ముంచిన దూది ఉండను పడుకునే ముందు వాసన చూస్తే నిద్ర త్వరగా పడుతుంది. ❑

# అమ్మవారి ఆభరణాలు

జుంకీలు, హారాలు, ఇలా నగలన్నింటిపై అమ్మవారి రూపం.. చూడటానికి బాగున్నాయి కదూ! ఇవన్నీ వస్త్రాలు, తోలు, ఊలు, క్లేతో చేసినవే. అందానికి అందమూ.. వస్త్రానికి కొత్త కళ. నవరాత్రి వేళ ఈ నయా ఫ్యాషన్‌ను మీరూ అనుసరించేయండి. పైగా ఇవన్నీ పర్యావరణ హితం కూడా. కావాలనుకుంటే ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. లేదూ సృజనాత్మకతకు పనిచెప్పేయండి.




















## చెలి చిట్కా

కర్పూరం బిళ్లలను పొడిచేసి నీళ్లలో కలిపి సీసాలో పోసి దోమలు ఎక్కువగా ఉన్నచోట చల్లితే.. వాటి బెడద తగ్గుతుంది.



## ఆరోగ్య భాగ్యం

# విరోచనాలు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

విరేచనాల్ని **అతిసారవ్యాధి** లేదా డయేరియా లేదా జాబ్ మోషన్స్ అని అంటారు. ఇది జీర్ణ వ్యవస్థ యొక్క రుగ్మత అని చెప్పాలి. 5 సంవత్సరాల లోపు పిల్లల్లో ఎక్కువగా కన్పించే వ్యాధుల్లో ఇది రెండవది. ప్రతి సంవత్సరం 1.7 మిలియన్స్ పిల్లలు విరేచనాలతో బాధపడుతుంటారు. దీంతో 300,000 మంది చనిపోవడం జరుగుతుంది. ఇండియాలో ఏటా 10 లక్షల మంది బాధపడుతుంటారు.

**కారణాలు :** కారణాల్ని బట్టి విరేచనాల్ని 1. ఇన్ఫెక్టిన్‌డయేరియా 2. నాన్ ఇన్ఫెక్టివ్ డయేరియా అని అంటారు. 1. ఇన్ఫెక్టివ్ డయేరియా: దీన్నే గ్యాస్ట్రో ఇంటస్టయినల్ ఇన్ఫెక్షన్ అని అంటారు. వైరస్ ఇన్ఫెక్షన్ - ఎడినోవైరస్, కోరో వైరస్, రోటా వెరస్ ఆస్ట్రో వైరస్‌ల వల్ల ఇన్ఫెక్షన్ వస్తుంది. దీన్నే వైరల్ డయేరియా అంటారు.

**బాక్టీరియా:** ఈ కొలై, సాల్మోనెల్లా, కాంపెలో బాక్టీరియా ఇన్ఫెక్షన్స్ వల్ల బాక్టీరియల్ డయారియా వస్తుంది.

**పారసెట్ :** గియార్డియా, సీలియోటెడ్‌పారసైట్స్, అమీరియాసిస్ ముఖ్యమైనవి కొన్ని రకాల ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా వస్తుంది.

**నాన్ ఇన్ఫెక్టివ్ డయేరియా :** ఫుడ్ పాయిజనింగ్, కలుషిత ఆహారం, నీరు, ఫుడ్ ఎలర్జీ, పోషకాహార లోపం, ఎక్కువగా పండ్ల రసాలు, స్వీట్స్ తినడం, ఇరిటబుల్ బవల్ సింద్రోమ్ క్రోన్స్ డిసీజ్, సీలియాక్ డిసీజ్, అల్సరేటివ్ కొలైటిస్ లాక్టోజ్ ఇంటాలరెన్స్, మలబద్దకం వంటి ఇంటెస్టయినల్ వ్యాధులు, టైఫాయిడ్, కలరా, క్వినైన్, క్వినిడీన్, ఆంటిబయాటిక్స్, డ్రగ్స్, థైరాయిడ్, డయాబెటిస్, పాక్రియాజ్ వ్యాధులు, కణతులు వంటి మెడికల్ కారణాల వల్ల ప్రేగుల్లో ద్రవాలు బైటికి రావడం జరుగుతుంది. నిల్వబెట్టిన ఆహారం, తొందరగా పాడైపోయిన ఆహారం పుట్టగొడుగుల వల్లకూడా విరేచనాలు అవుతాయి.

**రకాలు : 1. మైల్డ్ డయేరియా :** ఇది కొన్ని రోజుల నుండి కొన్ని వారాల వరకు ఉంటుంది. దీన్నే అక్యూట్ డయేరియా అంటారు. ఇది ఉన్నట్టుండి తీవ్రంగా వస్తుంది. కొన్ని సార్లు వీళ్ల విరేచనాలా అయితే కొన్నిసార్లు విరేచనాల్లో రక్తం, బంక కన్పడుతుంది. 3.4 రోజుల నుంచి రెండు వారాలా దాకా ఉంటుంది. పోతపాలు పిల్లల్లో ఫుడ్ ఎలర్జీ, పాలు అరగించుకోవడానికి అవసరమైన ఎంజైమ్ లోపం వల్ల, జీర్ణకోశంలోని నరాలపై ఒత్తిడి, డిప్రెషన్, కుటుంబ నేపథ్యం, కొన్ని రకాల ఆహార పదార్థాల వల్ల సరైన కారణం తెలియకుండా విరేచనాలు అవుతాయి. ఉదాహరణకు ప్రయాణీకుల్లో వచ్చే విరేచనాల్ని ట్రివెలర్స్ డయేరియా అంటారు. అపరిశుభ్ర అలవాట్లు కలుషిత ఆహారం. నీరు కూడా మరొక కారణం.

**క్రానిక్ డయేరియా:** 2 వారాలకు మించి విరేచనాలు అవుతే దాన్ని క్రానిక్ లేదా పర్సిస్టెంట్ లేదా టాడలర్స్ డయేరియా అంటారు. నాన్ ఇన్ఫెక్టిన్ డయేరియా కారణాలు దీనికి కారణం.

వ్యాధి తీవ్రత, విరేచనాల సంఖ్యని బట్టి 1. పార్ట్ టర్మ్ డయేరియా 2. లాంగ్ టర్మ్ డయేరియా అని అంటారు. విరేనాలు ఒక వ్యాధి కాదు. వ్యాధి లక్షణం

**లక్షణాలు :** విరేచనాలతో పాటు వాంతులు, నీరసం, గుండె దడ, కాళ్ళు చేతులు లాగడం, ఒళ్ళు చల్లబడడం, నోరెండి పోవడం, చర్మం పొడి బారడం, దాహం విపరీతంగా ఉండడం జ్వరం, కడుపునొప్పి, వికారం, మాటిమాటికి మలవిసర్జన వెళ్ళలనిపించడం, డిజ్జీనెస్, ఆకలి లేకపోవడం, పాలుత్రాగలేక పోవడం, పుణికె భాగం గుంతలాగా ఏర్పడడం, బరువు తగ్గడం చిరాకు, మూత్ర విసర్జన సరిగా చేయపోవడం, ఏడ్చినా కంటి నుండి నీరు రాకపోవడం, కళ్ళు గుంతలు పడడం, డీహైడ్రేషన్ వంటి ఇతర లక్షణాలుంటాయి. ❑

# మనస్సు అదుపులో ఉండాలి..

మనసు విప్పి

ఆడపిల్లలు చిన్న విషయాలకే కళ్ల నీళ్లు పెట్టుకుంటారనే అపవాదు ఉంది. అలాగని బాధలన్నీ మనసులో పెట్టేసుకోమని కాదు. ఉద్వేగాలను ప్రదర్శించే తీరుపై మనస్సు అదుపు ఉండా లనేది నిపుణుల భావన. అదెలాగంటే..

**వాస్తవాన్ని అంగీకరించండి :** అన్నీ మనం అనుకున్నట్లే జరగకపోవచ్చు. అంతమాత్రాన ప్రపంచమంతా మనకి వ్యతిరేకమని అనుకోవద్దు. చుట్టూ ఉన్న పరిస్థితులను అర్థం చేసుకోవడంలో విఫలం అయినప్పుడే భావోద్వేగాలు అదుపు తప్పుతాయి. మాటతూలడం, ఏడవడం వంటివి చేస్తారు. వాటి వల్ల లాభమేమీ ఉండదు. దానికి బదులు ఆ ఇబ్బంది నుంచి బయటపడటానికి దారులు వెతకండి. సన్నిహితుల సాయం తీసుకోండి. బలాలు బలహీనతల్ని గమనించుకుని కొత్త ఆలోచనలు చేయగలగితేనే.. భావోద్వేగాలపై పట్టు తెచ్చుకోగలరు.



**మాట్లాడండి :** ఏం మాట్లాడితే ఎవరేం అనుకుంటారో? నేను చేసేది సరైందో కాదో.. అంటూ మీకు మీరే అన్నీ ఊహించుకోవద్దు. మీ ఇబ్బందులు, అనుమానాలు వంటివి సీనియర్లనో, కుటుంబంలో పెద్దవారిలోన అడిగి తెలుసుకోండి. ఒకవేళ పొరబాటు జరుగుతుంటే.. వారి హెచ్చ రింకల ఆధారంగా మీరు మార్చుకోవచ్చు. దీన్నివల్ల ఎప్పుడు ఏం జరుగుతుందోననే ఆందోలన, వాటి తాలూకు ఉద్వేగాలు అదుపులో ఉంటాయి.

**ఆధారపడొద్దు :** కొందరు ప్రతి చిన్నదానికీ ఎవరో ఒకరి మీద ఆధారపడుతుంటారు. తీరా ఎప్పుడైనా అవతలవారి సహాయ సహకారాలు అందకపోయినా.. ఇతరత్రా ఏ ఇబ్బందులు వచ్చినా కుంగిపోతుంటారు. అలా చేయొద్దు. ప్రతి పనీ స్వతంత్రంగా చేయగల నేర్పుని అలవర్చుకోండి. మీ జీవనశైలిలో మార్పులు చేసుకోండి. పోషకాహారం తీసుకోండి. ధ్యానం, యోగా వంటివాటిని మీ దినచర్యలో భాగం చేసుకోండి. ఇవన్నీ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. అప్పుడు ఉద్వేగాల మీద మీకు అదుపూ వస్తుంది. ❑

# అందరికి ఆదర్శం..



**ఒకేమాట, ఒకే బాణం,** ఒకే పత్ని శ్రీరాముని ఆభరణాలు మాట తప్పని గురి తప్పని వారు అందుకే ఆయన అందరికి ఆదర్శం. ఒకే పత్ని విషయంలో సీతారామలక్ష్మణులు దండ కారణ్యంలో ఉన్నప్పుడు రావణుని సోదరి శూర్పణఖ త్రిలోక మోహనుడైన శ్రీరాముని సౌందర్యం చేత ఆకర్షించబడి తన కోరికను వ్యక్తం చేసింది కానీ శ్రీరాముడు ఆమె సౌందర్యానికిలో బడలేదు. అందుకే ఏక పత్ని వ్రతుడు అయ్యాడు. శ్రీ రాముని సత్యహక్కు ముల్లోకాలలో ప్రఖ్యాతమైంది శ్రీరాములు వారికి పట్టాభిషేకం చేయాలనే తలంపుతో దశరథ మహారాజ సంకల్పించాడు. అయితే అందుకు సవతి తల్లి కైకేయి మోకాలొడ్డి శ్రీరామునికి మారుగా తన పుత్రరత్నం భరతునికి పట్టాభిషేకం చేయాలని, శ్రీరామునికి 14 సంవత్సరాలు వనవాసం పంపవలసినది. మీరు కానకిచ్చిన వరములు నెరవేర్చాలని పట్టు పట్టింది. ఈ విషం తెలిసి దశరథ మహారాజు శోక సంద్రంలో ఉండగా శ్రీరాముడు గ్రహించి చిరునవ్వుతో అరణ్యానికి పోవడానికి సిద్ధమైనాడు సత్యశీలుడైన శ్రీరాముడు నార చీరెలు ధరించి అరణ్యానికి బయలు దేరాడు. ఆయనతో పాటు సహధర్మ దారిణి పతివ్రత సీతాదేవి కూడా బయలు దేరుతుంది శ్రీరామునికి అనురాగ సోదరుడు లక్ష్మణుడు కూడా వారితో బయలు దేరుతాడు. ఈ విధంగా సీతారామలక్ష్మణులు మనవాసం చేయడానికి వెళ్లడంతో దశరథుడు కృంగిపోయి శ్రీరాముణ్ణి తలుస్తూ తనువు దాలిస్తాడు తండ్రి మరణవార్త చెప్పడానికి భరతుడు పరివారంతో చిత్రకూటమి పర్వతం దగ్గర నివాసం చేసుకుని ఉన్న శ్రీరామునికి ప్రణమిల్లి, దుఃఖ వార్త చెప్పి తిరిగి అయోధ్య రావలసినదిగా, అయోధ్యాధి పతిగా రాజ్య పరిపాలన చేయాలని ప్రార్థిస్తాడు. కానీ పితృవాక్య పరిపాలకుడైన శ్రీరాముడు చిరునవ్వుతో భరతుని కోరికను తిరస్కరిస్తాడు. కానీ తన సత్యసంధత వదలడు తన యొక్క మాట, తండ్రికిచ్చిన సంబోధిస్తారు.

అటువంటి శ్రీరాముని సత్యసంధత నాటికి నేటికి అజారామరం.

ఆధ్యాత్మికం

# పిల్లలతో కలసి..

చిన్నారుల ఎదుగుదలకు పోషకాహారం మాత్రమే కాదు.. వ్యాయామం కూడా ముఖ్యం మరి ఆ వ్యాయామాలను చేయించాలంటే పెద్దవాళ్లు.. పిల్లలతో కలిసి అడుగేసి ఉత్సాహాన్ని నింపాల్సిందేనని సూచిస్తున్నారు నిపుణులు. శారీరక సామర్థ్యంపై పిల్లలకు అవగాహన కలిగించడం సులువు కాదు. అందుకే.. డ్యాన్స్‌లా చేయిస్తే ఆసక్తిగా ముందు కొస్తారు. అది వ్యాయామంగా మారి వారి కండరాలు బలోపేతమవుతాయి. ఆన్‌లైన్‌లో డ్యాన్స్ తరహాలో పలు వ్యాయామ తరగతులు నిర్వహిస్తున్నారు. పెద్దలు కూడా వారితో అడుగు కదిపితే, పిల్లల్లోనూ ఉత్సాహం పెరుగుతుంది. దాంతో ఇద్దరికీ శారీరక, మానసికారోగ్యం. ఆరద్శంగా పిల్లలను వ్యాయామం చేయమని.. పెద్దవాళ్లు టివి ఎదుటో, ఫోన్లతోనో కూర్చోకూడదు. ఆరోగ్యకరమైన అలవాట్లను చిన్నారులు పెద్దవాళ్ల నుంచే నేర్చుకుంటారు. కుటుంబసభ్యులంతా కలిస్తే ఆ ఉత్సాహమే వేరు. ప్రతి ఆటా, డ్యాన్స్‌లోనూ పిల్లలనే



నాయకత్వం వహించమంటే చాలు. ఇక వెనుకడుగు వేయరు.

**కొత్తగా ..** ఆటపాటలతో మొదలైన వ్యాయామాలు నెమ్మదిగా కొత్త విషయాలవైపు మరలేలా పిల్లలను ఉత్సాహపరచాలి. సైకిల్ తొక్కడం లేదా ఈత, టెన్నిస్, ఫుట్‌బాల్ వంటివి నేర్చుకునేలా ప్రోత్సహించాలి. ఇవి వారిలో శ్రద్ధను పెంచుతాయి. ఆటల్లో చిన్నచిన్న పోటీలు పెట్టి బహుమతులను అందించాలి. వీటిల్లో పెద్దవాళ్లు కూడా పాల్గొంటే అందరికీ ఆరోగ్యం, సంతోషం. బంధాలూ బలపడతాయి. ❑

# సంజూశాంసన్‌ను వెంటాడుతున్న కష్టాలు



**లక్నో, అక్టోబరు 7:** టీమిండియా టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సంజూశాంసన్ ప్రస్తుతం చాలా వరస్ట్ సిచువేషన్‌లలో ఉన్నాడు. ఈ స్టార్ ప్లేయర్ లక్నోలో జరిగిన వన్డే మ్యాచ్‌ను సరిగ్గా ఫినిష్ చేయలేక టీమిండియా ఓటమికి కారణమయ్యాడని ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు. ఇండియన్ క్రికెట్ టీమ్‌లో బాగా ఆడగల ఏకైక వికెట్ కీపర్ అయినా కూడా ప్లేయర్ అటు సెలక్టర్ల, ఇటు అభిమానుల ఫేవరెట్లలో ఉండలేకపోవడం అతని దురదృష్టం. ఏ ఆటగాడు కోరుకోని ఈ పరిస్థితిని ఒక్క శాంసన్ మాత్రమే కాదు ఇతరులు కూడా ఎదుర్కొంటున్నారు.

అయితే అతను ఖచ్చితంగా టీమిండియా ఫస్ట్ స్క్వాడ్‌లో రెగ్యులర్‌గా ఉండే అవకాశాన్ని ఎప్పటికీ కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఎందుకంటే అతనికి బదులుగా వేరే ప్లేయర్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. రిషబ్ పంత్, దినేష్‌కార్తిక్ టీ 20 వరల్డ్‌కప్‌లో ప్రధాన జట్టులో సుస్థిరమైన ప్లేస్ సాధించారు. కేరళ బ్యాటర్ శాంసన్, ఇషాన్ కిషన్ మాత్రం వన్డే ఇంటర్నేషనల్‌లో తప్ప ప్రతిష్టాత్మకమైన వరల్డ్ కప్ వంటి టోర్నీలలో ప్లేస్ సంపాదించడం ఎప్పుడూ ఒక ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఆస్ట్రేలియాలో నిర్వహించే 2022 ఐసిసి మెన్స్ టి20 ప్రపంచకప్‌లో కూడా శాంసన్, ఇషాన్ కిషన్ వికెట్ కీపర్‌గా సెలెక్ట్ కాలేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్, విభిన్న దేశీయ టోర్నమెంట్‌లలో మెరుగైన క్రికెటర్లు బయట పడుతున్నారు కానీ వారిలో ఎంపికయ్యేది చాలా తక్కువ. టీమిండియా తరచుగా రెండు, కొన్నిసార్లు మూడు జట్లను రంగంలోకి దించుతుంది. అయితే ఎప్పుడు చూసినా శాంసన్ రెండవ జట్టులోనే ఉంటున్నాడు. మెయిన్ టీమ్‌లో అతని పొజిషన్ అలా మారిపోయింది. ధోనీ వారసుడు ఎవరు? కార్తిక్ సైడ్‌లైన్‌లో ఉన్న సమయంలో, మహేంద్ర సింగ్ ధోనీ తర్వాత వృద్ధిమాన్ సాహా వికెట్ కీపర్‌గా ఉన్నాడు. నిజానికి కార్తీక్ వికెట్ కీపర్‌గా ధోనీ లాగా లేదా సాహాలాగా రాణించలేదు.

కానీ ఫిట్‌నెస్ విషయంలో అతనికి మించిన మరో ప్లేయర్ లేడు. అందుకే కాస్త వయసు పైబడినా అతడు వరల్డ్ కప్‌లో సెలెక్ట్ అయ్యాడు. కార్తీక్ టీమిండియా నుంచి బయటకు వెళ్లే వరకు శాంసన్ వేచి చూడక తప్పదు. అయితే ఇతడు అప్పటికి టీమ్‌లో ఉంటాడనే గ్యారెంటీ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్లేయర్ బాగా అసంతృప్తితో ఉండి విరక్తికి గురవుతున్నాడని తెలుస్తోంది. ఇలాంటి నిరాశతోనే దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి ఒడిఐ ముగిసే సమయానికి బౌలరైన అవేష్ ఖాన్‌కు అతను ఎక్కువ బంతులను వదిలేశాడని తెలుస్తోంది. ఆ బంతులను ఈ ప్లేయర్ ఆడినట్లయితే ఇండియా గెలిచి ఉండేది. కానీఅతడు కావాలనే అత్యంత ముఖ్యమైన బాల్స్‌ను స్ట్రైక్ చేయకుండా విడిచిపెట్టాడనే విమర్శలు ఉన్నాయి. సౌతాఫ్రికా మ్యాచ్‌లో సంజూ శాంసన్ చాలా అద్భుతంగా ఆడాడు. ఈ పర్ఫామెన్స్‌ను బట్టిచూస్తే ఖచ్చితంగా బిగ్ లీగ్‌కు ప్లస్ పాయింట్ అవుతాడు కానీ అతనికిప్పట్లో ప్లేస్‌దొరికే అవకాశమే కనిపించట్లేదు.

ఆట



### మహిళల ఆసియాకప్

## పాక్ చేతిలో భారత్ ఓటమి

### హ్యాట్రిక్ విజయాలకు బ్రేక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ఆసియా కప్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లను గెలిచిన భారత మహిళల జట్టు తొలి ఓటమిని మూటగట్టుకొంది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా పరాభవం ఎదుర్కొంది. తొలుత టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకొన్న పాక్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో టీమిండియా 19.4 ఓవర్లలో 124 పరుగులకే ఆలౌటయింది. దీంతో పాక్ 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత లోయర్ ఆర్డర్ బ్యాటర్ రిచా ఘోష్ 26 టాప్ స్కోరర్. మిగతా బ్యాటర్లలో సబ్బినేని మేఘన 15, స్మృతి మంధాన 17, రోడ్రిగ్స్ 2, దయాలన్ హేమలత 20, పూజా వస్త్రాకర్ 5, దీప్తి శర్మ 16, హర్మన్ ప్రీత్‌కౌర్ 12, రాధాయాదవ్ 3, రేణుకాసింగ్ 2 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో నస్రా సంధు 3, సాదియా ఇక్బాల్ 2, నిదా దార్ 2, ఐమన్ అన్వర్, తుబా హసన్ చెరో వికెట్ తీశారు. భారత్ అక్టోబర్ 8న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ విజయంతో పాక్ నాలుగు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఆరు పాయింట్లను సొంతం చేసుకొంది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో పరుగులు సాధించేందుకు పాకిస్థాన్ టాప్ ఆర్డర్ ఇబ్బంది పడింది. పవర్ ప్లే ముగిసేసరికి 33 పరుగులకే మూడు వికెట్లను కోల్పోయింది. అయితే కెప్టెన్ మరూఫ్ 32తో కలిపి నిదాదార్ కీలక భాగస్వామ్యం 76 పరుగులు నిర్మించింది. మరోసారి టీమిండియా బౌలర్లు చెలరేగడంతో స్వల్ప వ్యవధిలో పాక్ వికెట్లను చేజార్చుకొంది. అయితే నిదాదార్ చివరి వరకు క్రీజ్‌లో ఉండి పాక్‌కు పోరాడే స్కోరును అందించింది. మునీబా అలీ 17, అమీన్ 11, అలియా రియాజ్ 7, అయేషా నసీమ్ 9 పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3, పూజా వస్త్రాకర్ 2, రేణుకాసింగ్ ఒక వికెట్ పడగొట్టారు.

## గౌతమ్ గంభీర్‌కు ప్రమోషన్

### గ్లోబల్ మెంటార్‌గా నియామకం

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** టీమిండియా మాజీ ఆటగాడు గౌతమ్ గంభీర్‌కు కొత్త బాధ్యతలను అప్పగిస్తూ భారత టీ20 లీగ్ ఫ్రాంచైజీ ఆర్‌పిఎస్‌జి గ్రూప్ నిర్ణయం తీసుకుంది. తమ ఫ్రాంచైజీ క్రికెటింగ్ ఆపరేషన్స్‌కు గ్లోబల్ మెంటార్‌గా నియమించింది. ప్రస్తుతం గంభీర్ లక్నో జట్టుకు మెంటార్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు గ్లోబల్ మెంటార్‌గా నియమించడంతో దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోనూ డర్బన్ సూపర్ జెయింట్స్‌కు మార్గనిర్దేశకుడిగా వ్యవహరిస్తాడు. గతసీజన్‌లో కొత్తగాచేరిన లక్నో ప్లేఆఫ్స్‌కు చేరుకోవడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో గంభీర్ స్పందిస్తూ నా అభిప్రాయం ప్రకారం హోదాలు జట్టుకు సంబంధించి పెద్దగా పాత్ర పోషించవు. టీమ్ సభ్యులకు మార్గనిర్దేశకం చేస్తూ విజయంవైపు నడిపించడంపైనే దృష్టిపెడతా. గ్లోబల్ మెంటార్‌గా అదనపు బాధ్యతలు తీసుకోవడం గర్వంగా ఫీలవుతున్నా. సూపర్ జెయింట్ కుటుంబం నా పట్ల విశ్వాసం ఉంచడం ఆనందంగా ఉంది అని అధికారిక ప్రకటన విడుదల చేశాడు.

## చెలరేగిన డేవిడ్ వార్నర్

### వెస్టిండీస్‌కు తప్పని పరాజయం



**బ్రిస్బేన్, అక్టోబరు 7:** వెస్టిండీస్‌తో సొంతగడ్డపై జరిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా 2,0తో క్లీన్ స్వీప్ చేసింది. శుక్రవారం ఏకపక్షంగా సాగిన రెండో టీ20లో సమష్టిగా చెలరేగిన ఆసీస్ 31 పరుగుల తేడాతో పర్యాటక వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. కీలక టీ20 ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియా సాధించిన ఈ విజయం జట్టు ఆత్మవిశ్వాసాన్ని రెండింతలు చేసింది. ముఖ్యంగా స్టార్ ఓపెనర్, విధ్వంసకర బ్యాటర్ డేవిడ్ వార్నర్ ఫామ్‌లోకి రావడం ఆ జట్టుకు కొండంత బలాన్నిచ్చింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 178 పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ 41 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 75 పరుగులతో రాణించగా టీమ్ డేవిడ్ 20 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌లతో ధాటిగా ఆడాడు. విండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్ మూడు వికెట్లు తీయగా ఓబెడ్ మెక్‌కాయ్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఓడియన్ స్మిత్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 147 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. జాన్సన్ చార్లెస్, అకీల్ హోస్సెన్ టాప్ స్కోరర్లుగా నిలిచారు. కెప్టెన్ నికోలస్ పూరన్ తన పేలవ ఫామ్ కొనసాగించగా ఇతర బ్యాటర్లు కూడా పెద్దగా రాణించలేదు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 4 వికెట్లు తీయగా ప్యాట్ కమిన్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. కామెరూన్ గ్రీన్, ఆడమ్ జంపా తలో వికెట్ తీసారు.

### అండర్-19 అంతరాష్ట్ర క్రికెట్ పోటీల్లో

## కర్ణాటకపై ఆంధ్ర విజయం

### మచ్చా దత్తారెడ్డి మెరుపు బ్యాటింగ్



**అనంతపురం, అక్టోబరు 7 ప్రభాతవార్త బ్యూరో :** భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బిసిసిఐ ఆధ్వర్యంలో శుక్రవారం కలకత్తాలో జరుగుతున్న అండర్ 19 విను మంకడ్ అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ఆంధ్ర జట్టుబోణి చేసింది. కలకత్తాలో ఆంధ్ర-కర్ణాటక మధ్య పోటీ జరిగింది. ఓపెనింగ్ బ్యాట్స్‌మెచ్ మచ్చా దత్త రెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రతిభతో ఆంధ్ర జట్టు కర్ణాటక్‌పై ఘన విజయం సాధించింది. మచ్చా దత్తరెడ్డి అద్భుతమైన బ్యాటింగ్ 73 బంతుల్లో 76 పరుగులు సాధించారు. అందులో 8 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టారు. మచ్చ దత్తారెడ్డి బ్యాటింగ్ ఆకట్టుకుంది. మొదటి వికెట్ రేవంత్‌రెడ్డి దత్తారెడ్డి 135 పరుగులు సాధించి విజయానికి పునాదులు వేశారు. ప్రముఖ ఉద్యమనాయకుడు మచ్చా రామ లింగా రెడ్డి కుమారుడే మచ్చ దత్తరెడ్డి. కోల్‌కత్తాలో జరుగుతున్న అంతర్ రాష్ట్ర అండర్ 19 క్రికెట్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటక 222 పరుగులకు ఆల్‌ఔట్ అయ్యారు. అందులో రోషన్ 43, విశాల్ 39, ప్రభాకర్ 29, మిజయరాజ్ 27, రాజ్వీర్ 27 పరుగుల చొప్పున చేశారు. ఆంధ్ర బౌలర్‌లు హేమంత్‌కుమార్ నాలుగు వికెట్లు, రాహుల్3 వికెట్లు, మల్లికార్జున ఒక వికెట్ తీశారు. అనంతరం 223 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన ఆంధ్రజట్టు కేవలం మూడు వికెట్లు కోల్పోయి విజయానికి కావాల్సిన పరుగులు సాధించింది. తర్వాత బ్యాటింగ్ దిగిన ఆంధ్ర జట్టు 226 పరుగులు సాధించి విజయ ఢంక మ్రోగించింది.

## ఆభరణాల అమ్మకాల్లో వృద్ధి



**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దేశవ్యాప్తంగా దసరా పండుగ సందర్భంగా బంగారు ఆభరణాల అమ్మకాలు గతేడాది కంటే 30శాతం పెరిగాయని వ్యాపారులు తెలిపారు. రాబోయే దీపావళి, ధన్‌తేరాస్ సమయంలో మరింత మెరుగైన విక్రయాలకు అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ఆర్థికవ్యవస్థ సాధారణ స్థాయికి చేరుకుంటూ ఉండడం, దేశంలో కరోనా ప్రభావం దాదాపుగా లేకపోవడంతో పాటు వినియోగదారుల కొనుగోలు ధోరణి సానుకూలంగా ఉండడం, ఇదే సమయంలో పసిడి ధరలు తగ్గడంతో అమ్మకాలు పెరిగాయని ఆభరణాల వ్యాపారులు చెప్పారు. ప్రస్తుతం ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.50వేల దిగువనే ఉంది. దసరా సమయంలో ఇది రూ.48వేల వద్ద ఉంది. మార్కెట్లో విపరీతమైన డిమాండ్, వినియోగదారులు కూడా బంగారం కోసం ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అందుకే ఈ దసరా పండుగకు తమ స్టోర్లలో 30శాతం ఎక్కువ అమ్మకాలు జరిగాయి. ఇదే సమయంలో ప్రజలు పెట్టుబడుల కోసం నాణెలను కొనడం కూడా గుర్తించామని జోయాలుక్కాస్ మధ్య పండుగ సెంటిమెంట్ ఈ యేడాది బలంగా ఉంది. మరోవైపు మార్కెటింగ్, కమర్షియల్ ప్రమోషన్‌ల కారణంగా అమ్మకాలు గణనీయంగా నమోదయ్యాయని వ్యాపారులు పేర్కొన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్ శుక్రవారం నష్టాల్లో ముగిసింది. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ ఇంట్రాడేలో దాదాపు 370 పాయింట్లు క్షీణించింది. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో మళ్లీ పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరోవైపు శుక్రవారం అమెరికాలో సెప్టెంబరు నెల ఉద్యోగ నియామక గణాంకాలు వెలువడనున్నాయి. ఈ డేటా నిరాశరిస్తే ఫెడరల్ రిజర్వ్ రేట్ల పెంపును మరింత వేగవంతం చేసే అవకాశం ఉందన్న అంచనాలు ఇన్వెస్టర్లను అప్రమత్తం చేశాయి. గత రెండు రోజుల లాభాల నేపథ్యంలో




ఇన్వెస్టర్లు కీలక కౌంటర్లలో లాభాల స్వీకరణ కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. సెన్సెక్స్ ఉదయం 58,092.56 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 30.81 పాయింట్ల నష్టంతో 58,191.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,287.20 పాయింట్ల ప్రారంభమై, చివరికి 17.15 పాయింట్లు క్షీణించి 17,314.65 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, టిసిఎస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఐటిసి, విప్రో వంటి షేర్లు నష్టపోయాయి. డాలరుతో పోలిస్తే మారకంలో రూపాయి విలువ రూ.82.32 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 82.42 వద్ద జీవితకాల కనిష్టాన్ని నమోదు చేసింది. గురువారం ముగింపుతో పోలిస్తే శుక్రవారం దాదాపు 39 పైసలు క్షీణించింది. వారోక్ ఇంజినీరింగ్ షేరు ఇంట్రాడేలో 9శాతం నష్టాన్ని నమోదు చేసింది. ఐరోపా, అమెరికా ఫోర్ వీలర్ లైటింగ్ వ్యాపారం నుంచి పూర్తిగా నిష్క్రమించినట్లు కంపెనీ తెలపడమే ఇందుకు కారణం. చివరకు షేరు ధర 7.85 శాతం తగ్గి రూ.314.65 వద్ద నిలిచింది. రెండో త్రైమాసికంలో మెరుగైన ఆదాయ వృద్ధి, రానున్న రోజుల్లో భారీ డిమాండ్ అంచనాల నేపథ్యంలో ఆభరణాల విక్రయ సంస్థల షేర్లు శుక్రవారం పుంజుకున్నాయి. కల్యాణ్ జ్యుయెల్లర్స్ ఇంట్రాడేలో నాలుగు శాతం పెరిగి రూ.101.65వద్ద, పిసి జ్యుయెల్లర్స్ 4శాతం పెరిగి రూ.97.50వద్ద యేడాది గరిష్టానికి చేరింది.

## 'ఆ వార్తల్లో వాస్తవం లేదు' : షావోమీ స్పందన

**చైనా, అక్టోబరు 7:** ప్రముఖ చైనా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం షావోమి ఇండియా విభాగం భారత్‌లో ఇడి విచారణ ఎదుర్కొంటుడడం తెలిసిందే. ఇడి ఇప్పటికే షావోమీ నిధులను రూ.5,551 కోట్ల మేర స్తంభింపచేసింది. దాంతోషావోమీ భారత్ నుంచి తమ వ్యాపారాన్ని పాకిస్థాన్‌కు తరలిస్తోందంటూ వార్తలు వస్తున్నాయి. ఈ ప్రచారంపై షావోమి స్పందించింది. ఈ కథనాలు పూర్తిగా నిరాధారమని, వాటిలో నిజం లేదని స్పష్టం చేసింది. బహుశా సంచలనం కోసం ఇలాంటి కథనాలు పుట్టించి ఉండొచ్చని షావోమీ అభిప్రాయపడింది. భారత్‌లో 2014 జులైలో ప్రవేశించామని, ఆ మరుసటి యేడాదే కార్యకలాపాలు ప్రారంభించామని షావోమీ వెల్లడించింది. మేక్ ఇన్ ఇండియా కార్యాచరణలో భాగంగా నేడు 99 శాతం స్మార్ట్‌ఫోన్లు, టెలివిజన్లను భారత్‌లోనే తయారుచేస్తున్నామని స్పష్టం చేసింది. ఇప్పుడు జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొంది. విదేశీ మారదద్రవ్య చెల్లింపుల్లో భాగంగా అక్రమాలు చోటు చేసుకున్నాయని, షావోమీ ఫెమా ఉల్లంఘనలకు పాల్పడిందని ఇడి భావిస్తోంది. భారత్‌లో వ్యాపారం నిర్వహిస్తూ, విదేశాల్లో ఉన్న సంస్థలకు రాయల్టీ చెల్లిస్తున్నట్లు ఇడి గుర్తించింది.


## స్మాల్ సేవింగ్స్‌పై వడ్డీరేట్ల పెంపు

**ముంబై, అక్టోబరు 7:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రజలకు గుడ్ న్యూస్ అందించింది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడులపై వడ్డీరేట్లను పెంచింది. నిర్ణీత కాల వ్యవధి కలిగిన పెట్టుబడులపై 30 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. కొత్త వడ్డీరేట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబరు-డిసెంబర్‌కు వర్తిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇటీవల విపరీతంగా పెరిగిన ద్రవ్యోల్బణం కట్టడికి ఆర్‌బిఐ వరుసగా రెపోరేట్లను పెంచిన విషయం విదితమే. దీంతో బ్యాంకులు కూడా వరుసగా వడ్డీరేట్లను పెంచుతున్నాయి. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని చిన్న మొత్తాలపై వడ్డీరేట్లను పెంచారు. పోస్టాఫీసులో మూడేళ్ల కాల వ్యవధి కలిగిన టైమ్ డిపాజిట్ పథకంపై వడ్డీరేటు 30 బేసిస్ పాయింట్లు పెంచారు. దీంతో ప్రస్తుతం వడ్డీ రేటు 5.8 శాతానికి చేరింది. సీనియర్ సిటిజన్ స్కీమ్‌పై వడ్డీరేటు 7.6శాతంగా ఉంది. ఇంతకు ముందు ఇది 7.4 శాతంగా ఉంది. ఇంకా కిసాన్ వికాస్ పత్ర స్కీమ్‌పై కూడా వడ్డీరేటు 6.9శాతం నుంచి 7శాతానికి చేరింది. సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ మొదలగు ఇతర పథకాలకు మాత్రం వడ్డీరేటు యధావిధిగా ఉంది.



## సింగపూర్‌లో 'అంబానీ' ఫ్యామిలీ ఆఫీస్ !

**ముంబై, అక్టోబరు 7:** ఆసియాలోనే రెండో అత్యంత సంపన్నుడిగా ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ అంతర్జాతీయ విస్తరణపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. తాజాగా సింగపూర్‌లో ఫ్యామిలీ ఆఫీస్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఇప్పటికే స్థలాన్ని కూడా ఎంపిక చేశారని, సింగపూర్‌లో ఆఫీస్ నిర్వహణ, సిబ్బంది నియామకానికి మేనేజర్‌ను కూడా నియమించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ యేడాది చివరిలోగా సింగపూర్‌లో కార్యకలాపాలను



మొదలుపెట్టే అవకాశాలున్నాయని సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించి అన్ని విషయాలను ముఖేష్ సతీమణి నీతా అంబానీ పర్యవేక్షిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపారు. సాధారణంగా అత్యంత సంపన్నులు తమ కుటుంబ సంపద, పెట్టుబడులను నిర్వహించేందుకు విడిగా ఫ్యామిలీ ఆఫీస్‌లను ఏర్పాటు చేస్తారు. ఇది వరకే పలువురు ఇతర దేశాల బిలియనీర్లు ఇలాంటి ఫ్యామిలీ ఆఫీలను ప్రారంభించారు. తక్కువ పన్నులతో పాటు భద్రతాపరమైన కారణాల వల్ల చాలా మంది సింగపూర్‌ను మొదటి ఎంపికగా చూస్తున్నారు. ఇలా గతేడాది నాటికి సింగపూర్‌లో ఫ్యామిలీ ఆఫీసులను 700 మంది వరకు సంపన్నులు ప్రారంభించారని అక్కడి అధికారిక గణాంకాలు తెలిపాయి. అంతకు ముందు 2020 వరకు ఈ సంఖ్య 400 మాత్రమే ఉండేది. ఈ నేపథ్యంలో భారత సంపన్న కుటుంబానికి చెందిన ముఖేష్ అంబానీ సింగపూర్‌లో ఫ్యామిలీ ఆఫీసు తెరవడం అంతర్జాతీయ విస్తరణ ప్రణాళికలో భాగం అవ్వొచ్చని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అందుకే గత కొంతకాలంగా ముఖేష్ అంబానీ భారత్‌కు బయట ఆస్తులను కొనుగోలు చేస్తున్నార న్నారు. గతేడాది ఏప్రిల్‌లో యుకేలో స్టోక్ పార్క్‌ను రూ.650 కోట్ల కంటే ఎక్కువ ధరకు కొన్నారు. ఈ యేడాదిలోనూ మాండరిన్ ఓరియంటల్ న్యూయార్క్‌లో 73.4 శాతం వాటాను, దుబాయ్‌లో విల్లాను కొన్నారు.

# వాణిజ్యం

## మొబైల్ విక్రయాలు భేష్

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దసరా పండుగకు ఇ-కామర్స్ సేల్స్ అదిరిపోయాయి. ముఖ్యంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లో భారీగా అమ్మకాలు జరిగాయి. సెప్టెంబరు 22 నుంచి 30 వరకు దాదాపు రూ.40వేల కోట్ల విలువైన వస్తువులు, బట్టలు విక్రయాలు నమోదు చేశాయని రెడ్‌సీర్ స్ట్రాటెజీ కన్సల్టింగ్ నివేదిక అంచనా వేసింది. ఇ-కామర్స్ సంస్థలు పండుగ సీజర్ సేల్-1 గతేడాది కంటే ఎక్కువని పేర్కొంది. ఈ మొత్తం సుమారు 27శాతం అధికమని వివరించింది. ముఖ్యంగీ ఈ సేల్‌లో ఫోన్ల అమ్మకాలు ఎక్కువగా జరిగిందని తెలిపింది. స్థూల మర్కెండైజ్ విలువలో మొబైల్‌ఫోన్ల విభాగం వాటా 41శాతం ఉందని చెప్పింది. అంటే గంటకు 56వేల మొబైల్స్ అమ్మకాలు జరిగాయని అంచనా



వేసింది. సెల్‌ఫోన్ల అమ్మకాలు 7 రెట్లు పెరిగాయని వివరించింది. ఎలక్ట్రానిక్ గృహోపకరణాల విక్రయాలు 5రెట్లు, ఇతర విభాగాల అమ్మకాలు 2 రెట్లు పెరిగినట్లు తెలిపింది. ఫ్యాషన్ ఉత్పత్తుల విభాగం వాటా మొత్తం జిఎంవిలో 20 శాతంగా ఉందని పేర్కొంది. యేడాది క్రితంతో పోలిస్తే ఈ విభాగం అమ్మకాలు 48శాతం పెరిగినట్లు రెడ్‌సీర్ స్ట్రాటెజీ కన్సల్టెంట్స్ అసోసియేట్ పార్ట్‌నర్ సంజయ్ కొఠారి చెప్పారు. విక్రయాలు ఎక్కువగా జరగడా నికి పండుగతో పాటు డిస్కౌంట్లు కారణమని రెడ్‌సీర్ స్ట్రాటెజీ కన్సల్టింగ్ నివేదిక పేర్కొంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 122 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 144 |
| విత్ స్కిన్ | (with skin) | 209 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 238 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.